Postel No. MBN/08/2016-2018




పురాతనమైన సమస్తరోగాలకు
ఆయుర్వేద చికిత్స
మూల వ్యాధి, తెల్లమచ్చలు,పక్షవాతములతోపాటు అన్ని రకాల రోగాలకు పసమూలికలతో వైద్యచేయబడును.
శ్రీ దత్తత్రిలింగేశ్వరామాలయము
నారాయణపేట రోడు,ఊట్కూర్‌మండలం
మహబూబ్‌నగర్ జిల్లా సెల్ 9640418895



# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar సంపుటి :23 సంచిక :97 సంపాదకులు: కోటకొండ ఎడ్ల విజయరాజు గురువారం 24 జులై 2025 పేజీలు :12 వేల రూ5 /-


## రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ పండగ
# కార్యక్రమాలు ఏర్పాటు

### 200 కోట్ల మహిళా ఉచిత ప్రయాణాలు :ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క

**హైదరాబాద్:**ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే డిసెంబర్ 9 2023 న ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామని ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు.200 కోట్ల ఉచిత మహిళా ప్రయాణికులు 6680 కోట్లు ఆదా చేసుకున్నారు వారికి శు భాకాంక్షలు.మునిగి పోతున్న పడవ ఎందుకు ఎక్కుతారు అని ఆరోజు అన్నారు.ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టిన తరువాత ఇప్పుడు ఆర్టీసీ లాభాల్లోకి వచ్చింది.మునిగిపోతున్న పడవ కాదు లాభాల్లోకి వస్తున్న ప్రభుత్వ సంస్థ..200 కోట్ల మహిళా ప్రయాణికుల చార్జీలను 6680 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ కి చెల్లించింది భవిషత్ లో కూడా మీ చార్జీలను ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం చెల్లిస్తుంది.వచ్చిన ఆదాయం ద్వారా కొత్త బస్సులు కొనుగోలు చేసే స్థాయికి ఎదిగింది.ఇప్పటి వరకు ప్రభుత్వం ఏర్పడిన తరువాత 2400 కొత్త బస్సులు కొనుగోలు చేసింది.ఆర్టీసీ పై రవాణా శాఖ మంత్రి కొత్త విధానాలు ప్రవేశపెట్టారు.ఒకప్పుడు ఆర్టీసీ ఆక్యుపెన్సి రేషియో 62 శాతం ఉంటే ఇప్పుడు 97 శాతం కి పెరిగింది మహా లక్ష్మి కి ముందు 45 లక్షల మంది ప్రయాణం



చేస్తే ఇప్పుడు 65 లక్షల మంది ప్రయాణం చేస్తున్నారు.హైదరాబాద్ నగరంలో కాలుష్యం పెరుగుతుందని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆలోచన చేసిడు.హైదరాబాద్ ను కాలుష్య రహిత నగరంగా మార్చడానికి నగరంలో ఉన్న 2800 బస్సుల స్థానంలో ఎలక్ట్రిక్ బస్సులు తీసుకురావాలని ఆర్టీసీ కసరత్తు చేస్తుంది. ఇప్పుడు ఆర్టీసీ లో ఎలక్ట్రిక్ ఇప్పటికే 3000 ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులకు ఆర్డర్ ఇచ్చారని అన్నారు.. ఇప్పటికే 11 శాతం ఆర్టీసీ ఎలక్ట్రిక్ బస్సులు వచ్చాయి. దానిని పెంచుకుంటూ పోతున్నారు.మహా లక్ష్మి పథకం విరివిగా ఉపయోగించి 200 కోట్ల ప్రయాణాలు పూర్తి చేసుకొని మీరు అనేక ప్రాంతాల్లో ఉద్యోగాలు చేసుకున్నారు. నగరాల్లో పనికి ఉపయోగించుకున్నారు అవసరాల నిమిత్తం వివిధ ప్రాంతాలకు వెళ్ళారు.మీరు 6680 కోట్ల రూపాయలు మీ కుటుంబాలు అదా చేసుకున్నారు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది.ఆర్టీసీ లో కేవలం ప్రయాణమే కాదు.. ఆర్టీసీ బస్సులకు యాజమానులను చేశాం వడ్డీలేని రుణాలు ద్వారా బస్సులు కొనుగోలు చేయించారు.150 మహిళా సంఘాల ఆర్టీసీ బస్సు యజమానులకు కోటి రూపాయల చెక్కులు ఇటీవలే అందించాం.ఇప్పటికే 25 వేల కోట్ల వడ్డీలేని రుణాలు మహిళలకు అందించాం ఈ 5 ఏళ్లలో లక్ష కోట్లు మహిళలకు వడ్డీలేని రుణాలు అందిస్తామని అన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా 20 వేల కోట్ల రూపాయలతో రోడ్ల మరమత్తులు, అభివృద్ధి చేయడానికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రత్యేక ప్రణాళిక ద్వారా ముందుకు పోతున్నారు దీని ద్వారా రవాణా మరింత అభివృద్ధి చెందుతుందని అన్నారు..

## రాష్ట్రంలో హద్దులు దాటిపోతున్న
# ఫోన్ ట్యాపింగ్

**కాంగ్రెస్ దూత ఫోన్ ట్యాపింగ్..! గాంధీ భవన్‌లో గుసగుసలు..!**

**కాంగ్రెస్ శ్రేణుల్లో సర్వత్రా చర్చ ..**



**హ్యైదర్కబద్ జూలై 23:**రాష్ట్రంలో ఫోన్ ట్యాపింగ్ హద్దులు దాటిపోతున్నదన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఏకంగా కాంగ్రెస్ దూత ఫోన్ ట్యాపింగ్..! గాంధీ భవన్‌లో గుసగుసలు..వినిపిస్తున్నాయి.దీనితో కాంగ్రెస్ శ్రేణుల్లో బయాలు..ఆందోళనలతో సర్వత్రా చర్చ జరుగుతుంది.అరడజను మంది మంత్రులు, పదుల సంఖ్యలో ఎమ్మెల్యేలు నిఘా నీడలో ఉన్నారా? ఏకంగా పార్టీ దూత ఫోన్ ట్యాప్ అయ్యిందా? ఢిల్లీ పెద్దలతో మాట్లాడిన విషయాలను చాటుగా విన్నారా? ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్రంగా జరుగుతున్న చర్చ ఇది. హద్దులు దాటిపోయిందా? అరడజను మంది మంత్రులు, పదుల సంఖ్యలో ఎమ్మెల్యేలు నిఘా నీడలో ఉన్నారా? ఏకంగా పార్టీ దూత ఫోన్ ట్యాప్ అయ్యిందా? ఢిల్లీ పెద్దలతో మాట్లాడిన విషయాలను చాటుగా విన్నారా? ప్రస్తుతం రాష్ట్ర కాంగ్రెస్‌లో తీవ్రంగా జరుగుతున్న చర్చ ఇది. ముఖ్యనేత ఆదేశాల మేరకు జరుగుతున్న ఈ విచ్చలవిడి ఫోన్‌ట్యాపింగ్‌తో అధిష్ఠానం కూడా ఆందోళనలో ఉన్నట్టు గాంధీభవన్‌లో గుసగుసలు వినిపిస్తున్నాయి. దీంతో ఎవరి ఫోన్లు ఎత్తాలన్నా నేతలంతా భయపడుతున్నారట, చివరికి కుటుంబ సభ్యులతోనూ రహస్యంగా మాట్లాడుకుంటున్నారని వినికిడి. మొత్తంగా ఫోన్‌ట్యాపింగ్ అంశం కాంగ్రెస్ పార్టీలో కలకలం సృష్టిస్తున్నట్టు సమాచారం. ముఖ్యంగా ఢిల్లీ దూత ఫోన్ ట్యాప్ అయ్యిందన్న అనుమానాలు పార్టీని కుదిపేస్తున్నాయి. కేంద్ర మంత్రి ఒకరు ఇటీవల జరిగిన బహిరంగ సమావేశంలో ఫోన్ ట్యా పింగ్ అనుమానాన్ని వ్యక్తంచేయడం ఈ వాదనలకు మరింత బలాన్ని చేకూర్చుతున్నది

## కంచ గచ్చిబౌలి భూముల
# వ్యవహారంలో కీలక పరిణామం




**ఢిల్లీ:** కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై సుప్రీంకోర్టులో ఇవాళ(బుధవారం జులై 23) విచారణ జరిగింది. వాదనలు విన్న అనంతరం ఈ విచారణని ఆగస్టు 13వ తేదీకి సుప్రీంకోర్టు వాయిదా వేసింది. కంచ గచ్చిబౌలి భూముల్లో చేపట్టిన పర్యావరణ పరిరక్షణకు చేపట్టిన చర్యలపై తెలంగాణ ప్రభుత్వం అఫిడవిట్ దాఖలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌పై రిప్లై దాఖలుకు ప్రతివాదులు సమయం కోరారు. ప్రతివాదుల విజ్ఞప్తి మేరకు తదుపరి విచారణను ఆగస్టు 13వ తేదీకి వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ ధర్మాసనం. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం అన్ని చర్యలు తీసుకున్నట్లు తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్‌లో పేర్కొంది ప్రభుత్వం. కంచ గచ్చిబౌలి భూముల్లో అనుమతులు లేకుండా చెట్లు కొట్టేసిన వ్యవహారంపై సుమోటోగా కేసు నమోదు చేసి విచారణ చేపట్టింది సుప్రీంకోర్టు. గత విచారణ సందర్భంగా... స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేయాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని ధర్మాసనం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో తీసుకున్న చర్యలను అఫిడవిట్ రూపంలో తెలంగాణ ప్రభుత్వం స్టేటస్ రిపోర్ట్ దాఖలు చేసింది.

## బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదించకుండా
# అడ్డుకొంటున్న కేంద్రం

**న్యూఢిల్లీ, జులై 23:** రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలు సెప్టెంబర్ 30లోగా నిర్వహించాలని నిర్ణయించామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్లను కేంద్రం ఆమోదిస్తేనే.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బలహీన వర్గాలకు న్యాయం జరుగుతోందని ఆయన పేర్కొన్నారు. దేశ రాజధాని న్యూఢిల్లీ పర్యటనలో భాగంగా బుధవారం సీఎం రేవంత్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. బీసీ కుల గణన విజయవంతంగా నిర్వహించామన్నారు. బీసీ కుల గణనతో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని చెప్పారు. ఈ సర్వే ద్వారా 3.55 కోట్ల మంది వివరాలు సేకరించామని తెలిపారు. గత వందేళ్లుగా వాయిదా పడిన కుల గణనను నెల రోజుల్లోనే పూర్తి చేశామని వివరించారు. తెలంగాణ అసెంబ్లీలో రెండు తీర్మానాలు చేసి పార్లమెంట్‌కు సైతం పంపామని ఆయన గుర్తు చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ బిల్లు రూపొందించామన్నారు. స్థానిక సంస్థల్లో రాజకీయ రిజర్వేషన్ల కోసం తీర్మానం చేసి పంపామని తెలిపారు. కానీ ఈ బిల్లులను ఆమోదించకుండా



జాప్యం చేస్తోందంటూ కేంద్రంపై సీఎం రేవంత్ రెడ్డి ఈ సందర్భంగా నిప్పులు చెరిగారు. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతోపాటు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో సమావేశమై.. కుల గణన, రిజర్వేషన్లపై చర్చిస్తామని స్పష్టం చేశారు. బీసీ రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం రాహుల్ గాంధీ ద్వారా కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామన్నారు. అలాగే మిగతా పక్షాలను కలుపుకొని కేంద్రంపై ఒత్తిడి తీసుకొస్తామని చెప్పారు. కేంద్రం మెడలు వంచి అయినా సరే బీసీ రిజర్వేషన్లు సాధిస్తామని ప్రకటించారు. అలాగే పార్లమెంట్ ఉభయ సభల్లోని కాంగ్రెస్ ఎంపీలను కలిసి.. వారికి సైతం ఈ రిజర్వేషన్లపై వివరిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే బీసీ రిజర్వేషన్లపై తెలంగాణలోని బీజేపీ నేతలు వితండవాదం చేస్తున్నారని మండిపడ్డారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు వాదన వింతగా ఉందన్నారు. మీరు ఇచ్చిన హామీలను మీరే అమలు చేసుకోవాలంటున్నారని.. అంటే కాంగ్రెస్, బీజేపీకి వేర్వేరు రాజ్యాంగాలు ఉంటాయా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారంటూ బీజేపీ నేతలపై సీఎం రేవంత్ రెడ్డి నిప్పులు చెరిగారు. గుజరాత్, ఉత్తరప్రదేశ్, మహారాష్ట్రలో ముస్లిం రిజర్వేషన్లు కొనసాగుతున్నాయని గుర్తు చేశారు. బీసీ రిజర్వేషన్లను అడ్డుకునేందుకు సాకులు వెతుకుతున్నారంటూ ఆ పార్టీ నేతల తీరును ఎండగట్టారు.

## మక్తల్ శాసనసభ నియోజకవర్గం నుంచి
# బిజెపిలో పెద్దఎత్తున చేరికలు

**కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోంది**

**రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి పాటుపడాలి**

**బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పిలుపు**

**హైదరాబాద్ జూలై 23:**బీమహబూబ్ నగర్ జిల్లా మక్తల్ శాసనసభ నియోజకవర్గం నుంచి వివిధ పార్టీలకు చెందినా నాయకులు బిజెపిలో పెద్దఎత్తున చేరారు.పార్టీలో చేరిన నాయకులు, కార్యకర్తలకు బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు పార్టీ కండువా కప్పి ఆహ్వానం తెలిపారు.ఈ సందర్భంగా రాంచందర్ రావు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మరింత ఉత్సాహంతో పార్టీ బలోపేతానికి పాటుపడాలి.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్ధాలతో ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నిస్తోంది.యూపీఏ హయాంలో యూరియా కోసం రైతులు బారులు తీరిన క్యూలైన్లలో గొడవలు జరిగి, లాఠీచార్జీలు జరిగిన అనేక ఘటనలు చూశాం.దేశంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత యూరియా కొరత లేకుండా, ఆయా రాష్ట్రాల అవసరాలకు అనుగుణంగా యూరియా పంపిణీ జరుగుతోంది.అయినా ఇటీవల బిజెపిని బద్నాం చేయడానికి కొన్ని శక్తులు తప్పుడు ప్రచారానికి పాల్పడుతున్నాయి.రబీ సీజన్ కోసం తెలంగాణకు అవసరమైన యూరియా 9.5 లక్షల మెట్రిక్ టన్నులు. కేంద్రం సరఫరా చేసిన యూరియా: 12.02 లక్షల మెట్రిక్ టన్నులు. ఇది అవసరానికి మించి 2.5 లక్షల టన్నుల అదనపు సరఫరా.అయినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో కొన్ని ఫెర్టిలైజర్ షాపుల ముందు రైతులు బారులు తీరిన దృశ్యాలు కనిపిస్తున్నాయి. దీనికి కారణం రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే.కేంద్రం పంపిన ఎరువులను రాష్ట్రంలోని కొంతమంది బ్లాక్ మార్కెట్‌కి మళ్లిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇది రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యమే. కృత్రిమ కొరత, బ్లాక్ మార్కెట్, ఎరువుల డీలర్లపై సరైన మానిటరింగ్ లేకపోవడం, సరఫరా వ్యవస్థపై రాష్ట్ర వ్యవసాయ శాఖ నిర్లక్ష్యం.. ఇవన్నీ రాష్ట్ర ప్రభుత్వ పాలనాపరమైన వైఫల్యానికి నిదర్శనం.యూరియా బ్లాక్ మార్కెట్‌ను అడ్డుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైంది. తెలంగాణ రాష్ట్రానికి ఎంత మేర అవసరమో అంత మేర యూరియా ఇవ్వడానికి కేంద్రం సిద్ధంగా ఉంది. అయినా రాష్ట్ర ప్రభుత్వం అబద్ధాల ప్రచారంతో రైతుల్లో అపోహలు సృష్టిస్తోంది.మహబూబ్ నగర్




జిల్లాలోని మక్తల్ వంటి ప్రాంతం కాటన్ సీడ్ బౌల్‌గా పేరుగాంచింది. అలాంటి ప్రాంతాల్లో కూడా కొంతమంది కాంగ్రెస్ నాయకులు ఫెర్టిలైజర్ షాపులతో కుమ్మక్కై బ్లాక్ మార్కెట్‌కు పాల్పడుతున్నారు.పంచాయతీరాజ్ ఎన్నికల్లో బిజెపి నాయకులు, కార్యకర్తలు.. వార్డు మెంబర్ స్థాయి నుంచి జడ్పీటీసీ స్థాయివరకు సిద్ధంగా ఉండాలి.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు బిజెపి డిమాండ్ చేస్తోంది. అయినా దానికి వ్యతిరేకంగా మాట్లాడుతున్నారని బిజెపిపై కాంగ్రెస్ నాయకులు విమర్శలు చేయడం సిగ్గుచేటు.బిజెపిపై తప్పుడు ప్రచారం చేయడమే కాంగ్రెస్ నాయకుల ప్రధాన లక్ష్యంగా పెట్టుకున్నారు.

## కోటి మంది మహిళలను
# కోటీశ్వరులను చేయడమే లక్ష్యం

**మంత్రి కోమటిరెడ్డి**



**హైదరాబాద్:**తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680 కోట్ల రూపాయలు ప్రయాణ చార్జీలు ఆదా చేసుకున్న సందర్భంగా ఎంజీబీఎస్ లో మహా లక్ష్మి సంబరాలకు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి,పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిధులుగా హజరయ్యారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్,ఆర్టీసీ ఎండీ సజ్జనార్, హైదరాబాద్ కలెక్టర్ దాసరి హరిచందన,ఇతర అధికారులు పాల్గొన్నారు.రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ మా ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ పుట్టిన రోజున అసెంబ్లీ ఆవరణలో ఆర్టీసీ లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించామన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల ఉచిత ప్రయాణాలు పూర్తి అయ్యాయి..దాని విలువ 6680 కోట్ల రూపాయలు ఆదా చేసుకున్నారు. మహిళలు ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా మా ప్రభుత్వం ముందుకు పోతుంది. ఆర్టీసీ లో మహిళలకు బస్సులు కొనుగోలు చేసి యజమానులను చేసింది. వారి చేత పెట్రోల్ బంకులు పెట్టించడం జరిగింది. ఆర్టీసీలో ఎవరు ఎక్కడికి వెళ్లాలన్న ఉచితంగా ప్రయాణం చేస్తున్నారు. గతంలో ఆర్టీసీ నిర్వీర్యం అయి ప్రైవేట్ పరం అవుతుందని అన్నారు..కానీ లాభాల్లోకి వచ్చేలా చేశాం. హ్యామ్ విధానంలో ప్రతి గ్రామం నుండి మండలానికి మండల నుండి జిల్లా కేంద్రానికి కొత్త డబుల్ రోడ్లు వచ్చే నెలలోనే ప్రారంభిస్తున్నామని అన్నారు.ఆర్థిక ఇబ్బందులు ఉన్న మా ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు ముందుకు తీసుకుపోతున్నామని అన్నారు.

వార్తాతరంగాలు



## సంపాదకీయం

# యథేచ్ఛగా ఉల్లంఘనలు

ప్రపంచ తత్వవేత్త కారల్ మార్క్స్ 1867 క్యాపిటల్ గ్రంథంలో ఒక అంశాన్ని నొక్కి చెప్పారు. 'పెట్టుబడిదారుల, కార్మికుల మధ్య వర్గ పోరాటమంటే పని గంటల పోరాటమే' అన్నారు. ఎప్పుడో పద్దెనిమిదవ శతాబ్దకాలంలో చెప్పిన ఆయన మాటలు రెండు వందల సంవత్సరాలు దాటినా మననం చేసుకుంటున్నామంటే నేటికీ కార్మికవర్గాన్ని పెట్టుబడిదారి సమాజం ఎంతగా దోచుకుంటుందో అర్థం చేసుకోవచ్చు. దేశంలో మిత్రపక్షాల సహకారంతో మూడోసారి అధికారంలోకి వచ్చిన బీజేపీ కార్పొరేట్లకు మరింత ఊడిగం చేసేందుకు పావులు కదుపుతున్నది. కార్మిక చట్టాల స్థానంలో లేబర్‌కోడ్స్ తెచ్చి అమలు చేయజూస్తోంది. ఓవైపు దాన్ని నిరసిస్తూ దేశవ్యాప్తంగా ఉద్యమిస్తున్న కార్మికులపై రాష్ట్ర ప్రభుత్వం పుండుమీద కారం చల్లింది. జూలై 5న పని గంటలు 8 నుండి 10కి పెంచుతూ జీఓ నెం.282ను విడుదల చేసింది. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-1988 పరిధిలోకి వచ్చే సంస్థల్లో పని దినానికి అనుమతించింది. బీజేపీ విధానాలకు తాము వ్యతిరేకమని నిత్యం మాట్లాడే కాంగ్రెస్ సర్కార్ రాష్ట్రంలో యాజమాన్యల లాభాల కోసం "ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్" పేరిట ఈ జీఓ తెచ్చింది. కార్మికుల శ్రమను దోచిపెట్టడంలో బీజేపీ, తమకు విధానపరంగా తేడా లేదని కాంగ్రెస్ నిరూపించింది. కేంద్రంలో 'బడా భారు' లేబర్ కోడ్‌లు తెస్తే రాష్ట్రంలో 'చోటా భారు' షాప్స్ యాక్ట్‌కు సవరణలు చేశారు. తెలంగాణ షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్-1988 పరిధిలోకి వచ్చే సంస్థల్లో రోజుకు పది గంటల పని దినం పెంచుతూ షాప్స్‌కు మినహాయింపు ఉంటుందని జీఓలో పేర్కొన్నారు. ఈ చట్టంలోని సెక్షన్ 16, 17లకు సవరణలు చేస్తూ వ్యాపార సంస్థల్లో, కార్యాలయాల్లోని ఉద్యోగులంతా ఇక నుండి రోజుకు పది గంటలు పనిచేయాలి, వారానికి 48 గంటలు మించరాదని నిబంధన పెట్టారు. అలాంటప్పుడు ఆరు రోజులు రోజు పది గంటలకు ఎందుకు పెంచారు? సమాధానం లేదు. వారానికి అరవై గంటలు పని చేయిస్తారు. మూడు నెలల్లో 144 గంటలకు మించరాదని పేర్కొన్నారు. రోజులో ఆరు గంటలు పని చేస్తే అరగంట మాత్రమే విశ్రాంతి ఉంటుందట. కార్మికులు యంత్రాల మాదిరి పనిచేయాలి. ఓవర్ టైమ్ వేతనాలతో రోజుకు పన్నెండు గంటలు పెంచుకోడానికి వారానికి 72 గంటలకు అవకాశం కల్పించారు. కేంద్రం లేబర్ కోడ్‌లో కూడా ఇదే చెప్పింది. ఇన్ఫోసిస్, ఐటి అధిపతులు ఇదే కోరారు. పక్క రాష్ట్రంలోని ప్రపంచ బ్యాంకు ప్రియమైన ముఖ్యమంత్రి అన్ని కంపెనీల్లో, ఫ్యాక్టరీల్లో పది గంటలు పనిదినానికై నిర్ణయం తీసుకున్నారు. గతంలో యుపి, మధ్యప్రదేశ్, గుజరాత్, హిమాచల్‌ప్రదేశ్ బీజేపీ పాలిత రాష్ట్రాల్లో పన్నెండు గంటల పనిదినం ప్రవేశపెట్టారు. ఇటీవల కర్నాటక, తమిళనాడులో ఇదే ప్రయత్నం చేశారు. ఇదే కోవలో రాష్ట్రంలో పనిదినం పెంచింది. తర్వాత అన్ని కంపెనీలకు వర్తించే విధంగా తీసుకువస్తారు. రాష్ట్రంలో కార్మిక శాఖ లెక్కల ప్రకారం 7,79,223 ఎస్టాబ్లిష్‌మెంట్స్ ఈ జీఓ పరిధిలో ఉన్నాయి. ఇందులో సుమారు 24,66,360 మంది ఉపాధి పొందుతున్నారు. వీరికి షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ జీఓ నెం.116 (2007) ప్రకారం వేతనాలు నిర్ణయించారు. నేటికి కనీస వేతనం రూ.12,420లు మాత్రమే. 18 ఏండ్లు గడిచినా కనీస వేతనాలు సవరించలేదు. ప్రతి ఐదేండ్లకోసారి సవరించాలి. అందుకు ప్రభుత్వాలు సిద్ధపడలేదు. కానీ 365 రోజులు 24 గంటలు తెరిచి వ్యాపారం చేసుకోడానికి పది గంటల పాటు పని చేయించుకోడానికి ఆగమేఘాల మీద జీఓ ఇచ్చారు. ప్రభుత్వాల కార్మిక వ్యతిరేక విధానాలకు ఇంత కన్నా నిదర్శనం ఏముంటుంది? అధిక పనిగంటల వల్ల కార్మికులు, ఉద్యోగులు ఎంత నష్టపోతారు? వ్యాపారులు ఎంత లాభ పడతారో పరిశీలిద్దాం! ఉదా: కార్మిక శాఖ షాప్ ఎంప్లాయీస్‌కు ఇచ్చిన జీఓ 116 ప్రకారం సగటున రూ.13వేలు కనీస వేతనం ఉంది. రోజుకు పదిగంటల చొప్పున నెలకు 26 రోజులకు గాను 260 గంటలు పని చేస్తారు. 8 గంటల చొప్పున 208 గంటలే పని చేయాలి. 52 గంటలు ఓవర్‌టైమ్‌కు డబుల్ వేతనం లెక్కిస్తే చట్టం ప్రకారం మరో రూ.6,500లు ఇవ్వాలి. మొత్తం 25 లక్షల మందికి ఓవర్‌టైమ్ వేతనాలను లెక్కిస్తే నెలకు రూ.1,625 కోట్లు, ఏడాదికి రూ.19,500 కోట్లు రెండు గంటలు పని పెంచడం వల్ల కార్మికులు శ్రమదోపిడీకి గురవుతారు, యజమానులు లాభపడతారు. పెరిగిన ధరల ప్రకారం కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని కార్మిక సంఘాలు ఎప్పటినుంచో డిమాండ్ చేస్తున్నాయి. ప్రభుత్వం కనీస వేతనాలు పెంచకపోవడం వల్ల ఒక్క ఉద్యోగి నెలకు రూ.13వేలు ఇప్పటికే నష్టపోతున్నాడు. అవి లెక్కిస్తే 25 లక్షల మందికి ఏడాదికి మరో రూ.32,500 కోట్లు నష్టపోతున్నారు. ఇదంతా ఏడాది లెక్కనే. రాష్ట్రంలోని మొత్తం 73 షెడ్యూల్డ్ ఎంప్లారుమెంట్స్‌లో కోటి మందికి పైగా ఉన్నారు. వారందరికీ లెక్కిస్తే ఏడాదికి లక్షా 30 వేల కోట్ల రూపాయలు కార్మికులు దోపిడీకి గురవుతున్నారు. పెట్టుబడిదారి వర్గం ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చి వేతనాలు పెంచనివ్వడం లేదు. ఏండ్ల తరబడి వేతన సవరణ కూడా లేదు. కార్మిక శాఖ ప్రతి పాదనలపై ముఖ్యమంత్రి మంత్రులతో కమిటీ వేసి వేతనాలు ఎలా తగ్గించాలా అని ఆలో చిస్తున్నారు. పని గంటలు పెంచడానికి మాత్రం కమిటీ వేయలేదు. చర్చ కూడా జరగలేదు. గుట్టుచప్పుడు కాకుండా జీవో జారీచేశారు. కార్మికుల శ్రమను దోచుకోవడం వల్ల పోగుపడిన పెట్టుబడి క్రమంగా గుత్త పెట్టుబడిగా మారింది. ప్రపంచీకరణ వల్ల విశ్వవ్యాప్తంగా ఫైనాన్స్ పెట్టుబడిగా విస్తరించింది. అది ఇప్పుడు దేశాల ఆర్థిక వ్యవస్థలనే అతలాకుతలం చేస్తున్నది. తన ఆటంకాలను తొలగించాలని ఒత్తిడి చేస్తున్నది. వాటిలో కీలకమైంది కార్మిక సంక్షేమ చట్టాల మార్పు లేదా రద్దు చేయడం. చారిత్రకంగా ఎన్నో పోరాటాలు, త్యాగాల వల్ల ఎనిమిది గంటల పనిదినం సాధ్యమైంది. ప్రపంచ చరిత్రలో మొదటిసారిగా 1810 రాబర్ట్ ఓవెన్‌లో 8 గంటల పనిదినం ఆలోచన రేకెత్తింది. 1817లోనే 8 గంటల పని, 8 గంటలు విశ్రాంతి, 8 గంటల వినోదం ఫార్ములా ముందుకు తెచ్చింది. ఇంగ్లాండ్‌లో కార్మికవర్గం పోరాడి 1847లో ఫ్యాక్టరీల చట్టం ద్వారా పది గంటలు చట్టబద్ధమైంది. 1866లో అంతర్జాతీయ వర్కింగ్ మెన్ అసోసియేషన్‌లో మార్క్స్ చొరవతో తీర్మానం చేసింది. 1886 అమెరికా చికాగో వీరుల త్యాగం తెలిసిందే. రష్యా విప్లవం తర్వాత ఎనిమిది గంటల పని అనేక దేశాలు సాధించుకున్నాయి. భారతదేశంలోనే 1862 హౌరా రైల్వే కార్మికుల సమ్మె 8 గంటల పని కోసం జరిగింది. 1919 ఐఎల్‌ఓ ఏర్పడ్డ తర్వాత అన్ని దేశాల్లో అమలు ప్రయత్నాలు ఊపందుకున్నాయి. ఐఎల్‌ఓ మొదటి కన్వెన్షన్‌లోనే 8 గంటల పనిదినం నిర్ణయమైంది. కానీ దీన్ని మోడీ ప్రభుత్వం ఉల్లంఘిస్తున్నది. రాష్ట్రంలోని కాంగ్రెస్ కూడా ఐఎల్‌ఓ కన్వెన్షన్ తీర్మానాన్ని ధిక్కరించి పెట్టుబడిదారులకు కార్మిక వర్గాన్ని తాకట్టు పెట్టి బానిసత్వంలోకి నెట్టివేస్తున్నది. ప్రధాని, ముఖ్యమంత్రి ఇద్దరు పెట్టుబడిదారుల కోసం ప్రపంచ పర్యటనలు చేస్తున్నారు. అక్కడి దేశాల పనిగంటలు పరిశీలించారా? అమెరికా, ఫ్రాన్స్, జర్మనీ, జపాన్, స్వీడన్, ఆస్ట్రేలియా, నెదర్లాండ్స్ లాంటి దేశాల్లో ఐదు రోజుల పని, రెండు రోజుల పాటు సెలవులిస్తున్నారు. వారానికి 30 గంటల నుండి నలభై గంటలలోపే అమలు చేస్తున్నారు అవసరాలకు సరిపడే వేతనాలు నిర్ణయిస్తున్నారు.కానీ మన దేశంలో పనిగంటలు పెంచుతూ చట్టాలు చేస్తున్నారు. బహుళజాతి కంపెనీలు మన దేశంలో చవకగా లభించే శ్రమశక్తి దోచుకోడానికి వస్తున్నాయి. సంపద మూటగట్టుకొని పోతున్నాయి. అందుకు పాలకవర్గాలు విధానాలను మార్పు చేసి ఏకపక్షంగా సహకరిస్తున్నాయి. కేంద్ర, రాష్ట్ర కార్మికవ్యతిరేక నిర్ణయాల్ని దేశంలో వామపక్ష, ప్రజాతంత్ర శక్తులు మాత్రమే ప్రతిఘటిస్తున్నాయి. పది కార్మిక సం ఘాలు ఒక్కటై జూలై 9న 25 కోట్ల మందితో సమ్మె చేశాయి. అయినప్పటికీ పాలక వర్గాల్లో మార్పురావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో కార్మికవర్గమంతా ఒక్కతాటిపైకి రావాలి. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పనిదినం కోసం మరో చారిత్రక పోరాటానికి సిద్ధమవ్వాలి.

# నేడు గుఱ్ఱం జాషువా వర్ధంతి

## నవయుగ కవి చక్రవర్తి పద్మభూషణ్ గుఱ్ఱం జాషువా

ఒక అంటరాని వాడు,పవిత్రమైన హిందూ గ్రంథాలు ,కావ్యాలు చదువుతున్నాడని ఇటు హిందూ ఛాందసులు కన్నెర్రజేస్తే, క్రైస్తవుడైవుండి హిందూ నాటకాలు రాసి హిందూమతప్రచారానికి తోడ్పడుతున్నాడని క్రైస్తవ మతాధిపతుల ఆగ్రహానికి గురైన జాషువా 1895 సెప్టెంబరు 28 న, గుంటూరు జిల్లా వినుకొండలో జన్మించారు.తండ్రి వీరయ్యది యాదవ కులం,తల్లి లింగమ్మ క్రైస్తవ మతస్థురాలు. ఒక వంక దారిద్ర్యం, మరోవంక కుల మత పోటు. బాల్యంనుంచే జాషువా ఎన్నో అవమానాల్ని,అవహేళనల్ని,ఛీత్కారాలను ఎదుర్కొన్నారు. చిన్నతనం నుంచే తిరగబడే తత్త్వంతో వీటన్నింటినీ అధిగమించిన జాషువా, విద్యార్థి దశనుంచే వ్యంగచిత్రాలు గీయడం, గొల్లసుద్దులు పాడుకోవడం,ఇలా లలిత కళల పట్ల ఆసక్తి పెంచుకోవడం ప్రారంభించారు. దీపాల పిచ్చయ్యశాస్త్రి, జూపూడి హనుమచ్ఛాస్త్రి వంటి కొందరు జాషువా ఉన్నతికి తోడ్పడితే, మరికొందరు జాషువాను కులంపేరుతో తీవ్రంగా అవమానించారు. జీవితంలో ఎన్నోసార్లు, ఎన్నోచోట్ల జాషువా కవిత్వం విని ఆనందించిన వారు, కరతాళ ధ్వనులతో తమ హర్షాన్నిప్రకటించిన వారు, అతని కులం తెలుసుకొని అవమానించారని, జాషువా ఆవేదన పడినా,నిరుత్సాహంతో



క్రుంగిపోక "కళకు కులమతాలున్నాయా?" అని ప్రశ్నిస్తూ, వాటిని ఆత్మస్థైర్యంతో ఎదుర్కొని గొప్పకవిగా ఖ్యాతిని పొందారు."విశ్వనరుడ నేను" అని సామాజిక వాస్తవికతను నిర్భయంగా చాటారు.

'భారతవీరుడు'అనేపద్యకావ్యాన్ని,'రుక్మిణీకళ్యాణం'అనేనాటకాన్ని,ఇక...ఫిరదౌసి,గబ్బిలం, నేతాజీ, బాపూజీ,,క్రీస్తు చరిత్ర,ముంతాజ్ మహల్(ఈ కావ్యాన్ని తాను అమితంగా ప్రేమించిన తన తల్లికి అంకితం ఇచ్చారు),శ్మశానవాటిక వంటి ఖండకావ్యాలు ఎన్నో రాసారు. మరెన్నో కవితా ఖండికలు అలనాటి ప్రముఖ సాహిత్య మాసపత్రిక 'భారతి 'లో

వెలువరించారు.కవితావిశారద,కవికోకిల,కవిదిగ్గజ,నవయుగ కవిచక్రవర్తి,మధుర శ్రీనాథ లాంటి బిరుదులను సాహితీ ప్రియులు ప్రదానం చేస్తే,ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ, కేంద్ర సాహిత్య అకాడమీ, అవార్డులతో సత్కరించాయి.వీటన్నిటికీ మకుటాయమానంగా భారత ప్రభుత్వం 'పద్మభూషణ్ 'అవార్డుతో విశిష్ట పురస్కారాన్ని అందజేసింది."రాజు మరణించె, నొక తార రాలిపోయె కవియు మరణించె ,నొక తార గగనమెక్కె రాజు జీవించే ఱాతి విగ్రహములందు సుకవి జీవించె ప్రజల నాలుకల యందు" అన్న జాషువా, ఆణిముత్యాల్లాంటి రచనలను తెలుగుజాతికి అందించిన జాషువా , 1971 జులై 24 న గుంటూరులో కీర్తిశేషులయ్యారు.

# లిక్కర్ కథ చాలా ఉంది...

**విజయవాడ, జూలై 23:** ఏపీలో మద్యం కుంభకోణం ప్రకంపనలు సృష్టిస్తోంది. దేశంలోనే అతిపెద్ద కుంభకోణం అని కూటమి ప్రభుత్వం చెబుతోంది. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రం కొట్టి పారేస్తోంది. ఇది రాజకీయ ప్రేరేపిత కుట్ర కేసుగా అభివర్ణిస్తోంది. అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు చూస్తే మాత్రం తప్పనిసరిగా మద్యం కుంభకోణం జరిగి ఉంటుందని ఎక్కువమంది అభిప్రాయపడుతున్నారు. ఒకప్పటి వైసిపి కీలక నేత విజయసాయిరెడ్డి సైతం మద్యం కుంభకోణం జరిగిందని ఆరోపించారు. హైదరాబాద్ కేంద్రంగా సిట్టింగులు కూడా జరిగాయని.. అందులో తాను సైతం పాల్గొన్నానని.. తనకు మాత్రం సంబంధం లేదని ఆయన చెప్పుకొచ్చిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఎంపీ మిథున్ రెడ్డి అరెస్ట్ అయ్యారు. అదే సమయంలో ఈ కేసుకు సంబంధించి తొలి చార్జీ షీట్ ను కోర్టుకు సమర్పించింది ప్రత్యేక దర్యాప్తు బృందం. ఒకటి కాదు రెండు కాదు మూడు 3,500 కోట్ల రూపాయల కుంభకోణం ఇది అని తేల్చేసింది. త్వరలో అంతిమ లబ్ధిదారుడు ఎవరు అనేది తెలుస్తామని కూడా స్పష్టం చేసింది. 20 రోజుల్లో మరో చార్జిషీట్ దాఖలు చేస్తామని చెప్పింది.వాస్తవానికి 2019 ఎన్నికల్లో మద్య నిషేధం హామీ ఇచ్చారు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి. నవరత్నాల్లో భాగంగా సంపూర్ణ మద్యపాన నిషేధానికి హామీ ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చాక మాట మార్చారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా దశలవారీగా దుకాణాలను మూసివేస్తామని చెప్పి.. స్వయంగా ప్రభుత్వమే నడిపే విధంగా మద్యం పాలసీని అమాంతం మార్చారు. అక్కడే మద్యం కుంభకోణానికి బీజం పడింది. ఎక్కడో కేంద్రం సర్వీసులో ఉన్న అధికారిని తెచ్చి మద్యం పాలసీని తయారు చేసే బాధ్యతలు అప్పగించారు. 2019 ఎన్నికల్లో జనసేన అభ్యర్థిగా పోటీ చేసిన రాజ్ కసిరెడ్డిని తెచ్చి సూత్రధారిగా మార్చారు. ఎంపీ మిథున్ రెడ్డి తెర వెనుక ఉండి నడిపించారు. మద్యం తయారీదారులతో పాటు డిస్టలరీలను తమ అదుపులోకి తెచ్చుకున్నారు. నాసిరకం మద్యం తయారీని ప్రోత్సహించారు. తద్వారా ప్రతీ సీసాకు కమీషన్ ఇంతా అని నిర్దేశించారు. అప్పటివరకు ఉన్న ప్రీమియం మద్యం బ్రాండ్లు కనిపించకుండా పోయాయి. చాలా రకాల కొత్త బ్రాండ్లు కనిపించాయి. దేశవ్యాప్తంగా వినిపించని బ్రాండ్లు సైతం ఏపీలో దర్శనం ఇవ్వడం విశేషం. షాపులు నడిపేది ప్రభుత్వం.. మద్యం కంపెనీలు వైసీపీ నేతలువి.. డిస్టలరీలు వారి కంట్రోల్ లోనే ఉండేవి.. కేవలం మద్యం పాలసీ మారింది. కానీ నడిపేది వైసిపి నేతలు. లబ్ధి పొందింది వారే. కానీ నాసిరకం మద్యంతో ప్రజారోగ్యానికి తీరని భంగం వాటిల్లింది. దాదాపు 30 వేల మందికి పైగా నాసిరకం మద్యానికి బలయ్యారని ఆరోపణలు కూడా బలంగా వినిపించాయి.అయితే మద్యం కుంభకోణంలో ప్రధాన సూత్రధారి రాజ్ కసిరెడ్డి కానీ ఆయన వెనుక ఉండి నడిపించింది అంతా పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి అని ప్రత్యేక దర్యాప్తు బృందం గుర్తించింది. కల్తీ మద్యం ద్వారా సంపాదించిన సొమ్ముతో బంగారం వ్యాపారం, రియల్ ఎస్టేట్ లావాదేవీలు జరపడం, విదేశాల్లో మైనింగ్ వంటివి చేశారని గుర్తించింది సిట్. మద్యం పాలసీలో కీలక పాత్ర పోషించారు అప్పటి బేవరేజస్ చైర్మన్ వాసుదేవ రెడ్డి. వాస్తవానికి ఆయన ఈ రాష్ట్రానికి చెందిన అధికారి కాదు. ఐఆర్ఎస్ అధికారిగా ఉండేవారు. ఆయనను డిప్యూటేషన్ పై తీసుకొచ్చి అస్మదీయ అధికారిగా మార్చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారిగా ఉన్న సత్య ప్రసాద్ ని కన్వర్టెడ్ ఐఏఎస్ గా పదోన్నతి కల్పిస్తామని ప్రలోభ పెట్టారు. వారిద్దరిని పావుగా మార్చుకొని దోపిడీకి పాల్పడింది మాత్రం మిథున్ రెడ్డి అని ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణలో తేలినట్లు తెలుస్తోంది. మద్యం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారు ఎవరు అన్నది బహిరంగ రహస్యమే. కానీ ఈ బృందంలో ఎక్కువ లాభ పడింది మాత్రం పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి ప్రతి నెలా 5 కోట్ల రూపాయల వరకు మిథున్ రెడ్డికి వాటాల రూపంలో వెళ్లేవని తెలుస్తోంది. ఆయన కుటుంబీకులు డైరెక్టర్లు గా ఉన్న పి ఎల్ ఆర్ ప్రాజెక్టు ప్రైవేట్ లిమిటెడ్ ఖాతాల్లో ఆ నగదును జమ చేసుకున్నట్లు తేలింది. అయితే ఒక పద్ధతి ప్రకారం మద్యం కుంభకోణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. కేవలం నగదు అమ్మకాలకు మాత్రమే ప్రోత్సహించారు. గూగుల్ పే, ఫోన్ పే వంటి డిజిటల్ లావాదేవీలు పైకి చూపి.. నగదు అమ్మకాల ద్వారా కుంభకోణానికి తెరలేపినట్లు సిట్ విచారణలో స్పష్టమైంది.మరోవైపు మద్యం కుంభకోణంలో అంతిమ లబ్ధిదారుడు కీలక నేత అయితే.. అంతిమంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకిలబ్ధి చేకూర్చాలని భావించినట్లు సీట్ చెబుతోంది. మద్యం కుంభకోణం ద్వారా సంపాదించిన సొమ్మును 2024 ఎన్నికల్లో వైసిపి అభ్యర్థులకు పంచాలని ప్రయత్నించినట్లు విచారణలో తేలింది. ఈ కేసులో 40 మంది నిందితులు ఉండగా.. ఇప్పటివరకు అరెస్టయిన 12 మంది మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి అత్యంత సన్నిహితులు. వీరే ఈ మద్యం కుంభకోణంలో కీలక పాత్ర పోషించారు. మద్యం ద్వారా వచ్చిన ఆదాయంతో ఇతర వ్యాపారాలు చేశారు. అదే సొమ్మును హవాలా రూపంలో విదేశాలకు తరలించి మైనింగ్ వ్యాపారాన్ని చేపట్టారు. ఇలా దోచేసిన సొమ్మును 175 నియోజకవర్గాలకు పంపించి మరోసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలిచేందుకు వ్యూహరచన చేశారు. అయితే వీరు ఒకటి తలిస్తే దైవము ఒకటి తలచినట్టు.. ప్రజా తీర్పు తారుమారు కావడంతో.. ఏపీలో అధికారం మార్పిడి కావడంతో అడ్డంగా బుక్ అయినట్లు తెలుస్తోంది. మొత్తానికి అయితే అంతిమ లబ్ధిదారుడు ఎవరు? ఆ సొమ్ముతో ఏం చేయదలుచుకున్నారో ఏపీ ప్రజలకు స్పష్టంగా తెలిసింది. ఈ విషయంలో మాత్రం ప్రత్యేక దర్యాప్తు బృందం విచారణకు హాట్సాఫ్ చెప్పాల్సిందే.

# ఇక డాలర్ టైమ్ అయిపోయిందా

బ్రిక్స్ దేశాలపై సుంకాలు విధిస్తామని అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ మరోసారి హెచ్చరించారు. ఈ కూటమి కూడా తొందర్లోనే అంతమవుతుందని ట్రంప్ అన్నారు.బ్రిక్స్ దేశాలు అమెరికా డాలర్ ఆధిపత్యాన్ని తగ్గించేందుకు ప్రయత్నించాయని, అందుకే తాను ఈ చర్యలు తీసుకుంటున్నట్లు ట్రంప్ శుక్రవారం వైట్‌హౌస్‌లో తెలిపారు.అయితే, ఈ సందర్భంగా ట్రంప్ ఏ దేశం పేరును ప్రత్యేకంగా ప్రస్తావించలేదుబ్రిక్స్ కూటమిలో కీలక దేశాలైన భారత్, రష్యా, చైనా తమ మధ్య త్రైపాక్షిక సంబంధాలను మెరుగుపరుచుకునేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో ట్రంప్ ఈ హెచ్చరికలు జారీ చేశారు.అంతకుముందు కూడా బ్రిక్స్ దేశాలపై సుంకాలు విధిస్తామంటూ ట్రంప్ హెచ్చరికలు చేశారు.భారత్, చైనా మధ్య సంబంధాలను తిరిగి గాడిలో పెట్టేందుకు రష్యా ప్రయత్నాలు చేస్తోంది. ప్రస్తుతం చైనా దీనికి సానుకూలంగా స్పందిస్తోంది.చైనా, రష్యా, భారత్ మధ్య త్రైపాక్షిక సంబంధాలు కేవలం మూడు దేశాలకు ప్రయోజనం చేకూర్చడమే కాకుండా.. ఈ ప్రాంతంలో, ప్రపంచంలో శాంతిని, భద్రతను, స్థిరత్వాన్ని, అభివృద్ధిని అందించేందుకు సాయం చేస్తుందని చైనా విదేశీ మంత్రిత్వ శాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ చెప్పారు.త్రైపాక్షిక సహకారాన్ని పెంపొందించుకోవడానికి రష్యా, భారత్‌లతో చర్చలు జరిపేందుకు చైనా సిద్ధంగా ఉందని లిన్ అన్నారు.రష్యా-భారత్-చైనా (ఆర్ఐసీ) ఫార్మాట్‌ను తిరిగి ప్రారంభించేందుకు భారత్, చైనాతో రష్యా చర్చలు జరుపుతోందని అంతకుముందు ఆ దేశ డిప్యూటీ ఫారిన్ మినిస్టర్ ఆండ్రీ రుడెంకో చెప్పారు.బ్రిక్స్ విషయం ప్రస్తావించిన ట్రంప్.. " బ్రిక్స్ అని పిలిచే ఒక చిన్న గ్రూప్ త్వరలోనే అంతం కాబోతుంది. డాలర్‌ను, డాలర్ ఆధిపత్యాన్ని, ప్రమాణాలను ఇది చేజిక్కించుకునేందుకు చూసింది" అన్నారు."బ్రిక్స్ గ్రూప్‌లోని అన్ని దేశాలపై మేం 10 శాతం సుంకాలను విధించనున్నామని చెప్పాను. ఆ తర్వాత రోజే వారు సమావేశం నిర్వహించారు. కానీ, ఎవరూ హాజరుకాలేదు" అని ట్రంప్ వెటకారంగా అన్నారు.ఆ తర్వాత ట్రంప్ మరోసారి డాలర్‌ను బలోపేతం చేయాలని, ప్రపంచ కరెన్సీగా దాన్ని ఉంచాలని నొక్కి చెప్పారు."మేం డాలర్‌ను పడిపోనీయం. ప్రపంచ కరెన్సీగా డాలర్ తన హోదాను కోల్పోతే, అది ప్రపంచ యుద్ధంలో ఓడిపోయిన మాదిరే అవుతుంది" అని తెలిపారు.'బ్రిక్స్ దేశాల కూటమి గురించి విన్నప్పుడు, నేను వారిపై కఠిన వైఖరిని అనుసరించాను. ఒకవేళ ఈ దేశాలు ఏకమైతే, త్వరలోనే ఈ గ్రూప్ అంతమవుతుంది" అని అన్నారు.ఈ ఏడాది జులై 6, 7 తేదీల్లో బ్రెజిల్‌లోని రియో డి జనీరోలో బ్రిక్స్ 17వ సదస్సు జరిగింది. ఈ సదస్సు తర్వాత కూడా అదనంగా 10 శాతం సుంకాలను విధిస్తానని ట్రంప్ హెచ్చరించారు.'బ్రిక్స్‌కు చెందిన ఏ దేశమైనా అమెరికా వ్యతిరేక విధానాలతో ఉంటే అదనంగా 10 శాతం సుంకాలను ఎదుర్కోవాలి. ఈ సుంకాల విధింపులో ఎలాంటి మినహాయింపు ఇవ్వం" అని జులై 7న ఒక సోషల్ మీడియా పోస్టులో ట్రంప్ రాశారు.ప్రపంచ పాలనను మెరుగుపర్చడం', 'అంతర్జాతీయ సుస్థిరత'పై బ్రిక్స్ రియో డిక్లరేషన్‌లో చర్చించారు. దీంతో పాటు ఏకపక్ష సుంకాలు, సుంకాలు లేకపోవడంపైనా చర్చ జరిగింది.ఈ డిక్లరేషన్ మేనిఫెస్టోలో అమెరికా పేరును ప్రస్తావించలేదు.వాణిజ్య విధానాలను వక్రీకరించి, ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యూటీఓ) నిబంధనలను ఉల్లంఘించే ఏకపక్ష సుంకాలు, నాన్-టారిఫ్ చర్యల వినియోగంపై బ్రిక్స్ దేశాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశాయని రియో డిక్లరేషన్ పేర్కొంది.ఏకపక్ష బలవంతపు చర్యలు విధించడం అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించడం కిందకే వస్తుందని ఈ డిక్లరేషన్‌లో బ్రిక్స్ దేశాలు పేర్కొన్నాయి.ఏకపక్ష ఆర్థిక ఆంక్షలు వంటివి ప్రపంచంపై ప్రతికూల ప్రభావాలను చూపిస్తాయని తెలిపాయి.ఈ బ్రిక్స్ సదస్సులో డబ్ల్యూటీఓ నిబంధనలకు అనుగుణంగా వాణిజ్యాన్ని సమర్థిస్తూ, బహుళ పక్ష వాణిజ్య విధానం గురించి చర్చించినట్లు తెలిపింది.2020లో భారత్, చైనా దేశాలకు చెందిన సైనికుల మధ్య ఘర్షణ నెలకొనడంతో, ఈ రెండు దేశాల మధ్య సంబంధాలు క్షీణించాయి. ఆ తర్వాత ఆర్ఐసీ కోసం ఎలాంటి ప్రయత్నాలు జరగలేదు.ఆర్ఐసీ ఫార్మాట్‌ను తిరిగి ప్రారంభించడాన్ని విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ పరిశీలిస్తోందని జులై 17న భారత మీడియాలో కథనాలు వచ్చాయి. మూడు దేశాలకు అనువైన విధానంలోనే ఏదైనా నిర్ణయం తీసుకుంటారని ఆ కథనాలు పేర్కొన్నాయి.షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ (ఎస్‌సీఓ)లో పాల్గొనేందుకు ఐదేళ్లలో తొలిసారి భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ చైనాకు వెళ్లిన సందర్భంగా.. ఆర్ఐసీ ఫార్మాట్‌పై చర్చలు జరిగాయి.ఏకపక్షం, రక్షణవాదం, అధికార రాజకీయం, బెదిరింపులు ప్రపంచానికి తీవ్ర సవాళ్లను విసురుతున్నాయి" అని జులై 14న జైశంకర్‌తో భేటీ అయిన చైనా విదేశాంగ మంత్రి వాంగ్ లీ చెప్పారు.అందుకే, రెండు దేశాలు సామరస్యంగా జీవించేందుకు, ఒకదానికొకటి సాయపడుతూ విజయం సాధించే మార్గాలను అన్వేషించాలని అన్నారు.రష్యా నుంచి చమురు కొనుగోలు చేసే అతిపెద్ద దేశాలు భారత్, చైనాలు.ఈ రెండు దేశాలు అమెరికా అధ్యక్షుడు డోనల్డ్ ట్రంప్ విధించే అదనపు సుంకాల ముప్పు ముంగిట ఉన్నాయి. సుంకాలు విధిస్తామని 50 రోజుల్లో యుక్రెయిన్‌తో యుద్ధం ముగించేలా ఒప్పందానికి రావడానికి రష్యాపై ఒత్తిడి తీసుకురానుంది అమెరికా.ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్షీణించాయని చైనా నిపుణులు అంటున్నారు.చైనీస్ న్యూస్ అవుట్‌లెట్ గ్వాంచాలో జులై 13న రాసిన కథనంలో.. అమెరికా, భారత్ మధ్య కొనసాగుతోన్న వాణిజ్య సంక్షోభాన్ని ఫుడాన్ యూనివర్సిటీకి చెందిన ఝ చావో ప్రస్తావించారు.భారత్‌ను కట్టడి చేసేందుకు పాకిస్తాన్‌ను వాడుకోవడం, రెండు దేశాల మధ్య బలవంతంగా సయోధ్యను కుదర్చడం వంటి వ్యూహాన్ని అమెరికా అవలంభించిందని ఆయన అన్నారు.చైనాకు చెందిన ఇంటర్నేషనల్ స్కాలర్ ప్రొఫెసర్ జిన్ కాన్‌రాంగ్ కూడా ఇదే రకమైన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.భారత్-అమెరికా మధ్య సంబంధాలు క్షీణిస్తుండటంతో.. అమెరికా, పాకిస్తాన్ మధ్య సంబంధాలు ఇటీవల మరింత మెరుగుపడ్డాయని తెలిపారు.జూన్‌లో కెనడాలో జరిగిన జీ-7 సదస్సుకు హాజరయ్యేందుకు వెళ్లిన ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ను కలవలేకపోయారని ప్రొఫెసర్ జిన్ అన్నారు.ఆ తర్వాత పాకిస్తానీ ఆర్మీ చీఫ్ ఫీల్డ్ మార్షల్ జనరల్ ఆసిమ్ మునీర్‌కు ట్రంప్ వైట్‌హౌస్‌లో ఆతిథ్యం ఇచ్చిన తర్వాత భారత్ మరింత అసంతృప్తి వ్యక్తం చేసింది.చైనా, రష్యాతో అమెరికా సంబంధాలు ఉద్రిక్తతంగా మారాయి. యుక్రెయిన్‌పై రష్యా దాడి చేసిన తర్వాత చైనా, రష్యాలు మరింత దగ్గరయ్యాయి.అమెరికా ఆధిపత్యంలోని ప్రపంచాన్ని తిరస్కరించి, బహుళ ధ్రువ ప్రపంచాన్ని అంటే పలు దేశాల మధ్య అధికారాన్ని పంపిణీ చేసే వ్యవస్థను సృష్టించాలని ఈ రెండు దేశాలు చర్చిస్తున్నాయి.

# కమలంలో కల్లోలమేనా...

**హైదరాబాద్, జూలై 23:** దాపరికమేమీ లేదు. దాచినంత మాత్రాన దాగదు. భారతీయ జనతా పార్టీలో వర్గాలు ఏర్పడ్డాయి అనేది నిజం. అందులో కిషన్ రెడ్డి, బండి సంజయ్ మినహా మిగతా వారంతా ఇతర పార్టీల నుంచి వచ్చినవారే.. ఇప్పుడు ఎంపీలుగా ఉన్న కొండ విశ్వేశ్వర్ రెడ్డి, డీకే అరుణ, గోడం నగేష్, రఘునందన్ రావు, ఈటెల రాజేందర్ వంటి వారంతా ఇతర పార్టీల లో గతంలో పనిచేసినవారే. రాజకీయ కార్యశాల కోసం వారు తప్పనిసరి పరిస్థితుల్లో భారతీయ జనతా పార్టీని ఎంచుకున్నారుఈటెల రాజేందర్, బండి సంజయ్ మధ్య ఇటీవల మాటల తూటాలు బయటికి వచ్చాయి. కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు ఏమన్నారో తెలియదు గాని.. ఈటల రాజేందర్ అన్న మాటలు మాత్రం మీడియాలో సంచలనంగా మారాయి. కొన్ని మీడియా సంస్థలు ఈటెల రాజేందర్ వ్యాఖ్యల పట్ల సమయమనం పాటించగా.. ముఖ్యంగా గులాబీ అనుకూల మీడియా సంస్థలు మాత్రం మొహమాటం లేకుండా ఆ మాటలు అన్నది బండి సంజయ్ ని ఉద్దేశించే అని చెప్పేశాయి. ఇద్దరి మధ్య ఏకంగా వార్ నడుస్తోందని.. 8 మంది పార్లమెంటు సభ్యులను తెలంగాణ నుంచి గెలిపించి పంపిస్తే.. చివరికి వారు చేస్తోంది ఇది అని రాసింది. ఇంత జరిగిన తర్వాత తెలంగాణ పార్టీ అధ్యక్షుడు ఒక సర్క్యులర్ జారీ చేశారు. పార్టీలో జరుగుతున్న పరిణామాలపై ఎవరూ మాట్లాడవద్దని.. అధిష్టానం చూసుకుంటుందని స్పష్టం చేశారు. దీంతో ఆ యుద్ధానికి తాత్కాలిక ముగింపు మాత్రమే ఆయన ఇచ్చారు..ఈటల రాజేందర్ వ్యాఖ్యలు చేసిన తర్వాత కరీంనగర్ పార్లమెంట్ సభ్యుడు ఒక్క మాట కూడా



మాట్లాడలేదు. అతని అనుచరులు కూడా సైలెంట్ అయిపోయారు.. ఆ తర్వాత బోనాల వేడుకలో కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి పాల్గొన్నారు. ఆయన వెంట ఎమ్మెల్యే మల్లారెడ్డి కోడలు ప్రీతి రెడ్డి కూడా ఉన్నారు. ఇద్దరు కలిసి భోజనం కూడా చేశారు. ఒకానొక దశలో ప్రీతి రెడ్డి బిజెపిలో చేరుతున్నారని వార్తలు కూడా వచ్చాయి. దానిపై అధికారికంగా క్లారిటీ రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం ఢిల్లీలో తెలంగాణ ప్రాంతానికి చెందిన పార్లమెంట్ సభ్యులు భేటీ అయ్యారు. వీరిలో డీకే అరుణ, రఘునందన్ రావు, ఈటెల రాజేందర్, గోడం నగేష్, ధర్మపురి అరవింద్, విశ్వేశ్వర్ రెడ్డి ఉన్నారు. కేంద్ర మంత్రులుగా ఉన్న సికింద్రాబాద్ ఎంపీ, కరీంనగర్ ఎంపీ ఇందులో కనిపించలేదు.. ప్రస్తుతం పార్లమెంట్ సమావేశాలు జరుగుతున్నాయి కాబట్టి వీరంతా కూడా ఢిల్లీలో ఉన్నారు.విశ్వేశ్వర్ రెడ్డి పార్లమెంట్ విప్ గా కొనసాగుతున్నారు. తెలంగాణ ప్రాంత పార్లమెంట్ సభ్యులకు ఢిల్లీలోని ఆయన తన అధికారిక గృహంలో విందు కూడా ఇచ్చారు. ఈ ఫోటోలు సోషల్ మీడియాలో హల్ చల్ చేస్తున్నాయి. కిషన్ రెడ్డి సౌమ్యుడు కాబట్టి.. ఆయన గురించి పెద్దగా ప్రస్తావన ఉండడం లేదు.. కానీ ఎటొచ్చీ బండి సంజయ్ గురించే చర్చ నడుస్తోంది. కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కి మిగతా ఎంపీలకు మధ్య గ్యాప్ ఉందని.. అందువల్లే ఆయనను విశ్వేశ్వర్ రెడ్డి పిలవలేదని కాంగ్రెస్, భారత రాష్ట్ర సమితి సోషల్ మీడియా హ్యాండిల్స్ ప్రచారం చేస్తున్నాయి. అంతేకాదు పార్టీలో ఎంపీలకు కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి కి అంతరం పెరిగిపోయిందని.. ఈటెల రాజేందర్ కు మిగతా ఎంపీల సపోర్టు ఉందని.. అందువల్లే ఈ ఫోటోలు బయటికి వచ్చాయని ప్రచారం నడుస్తోంది. అయితే దీనిపై భారతీయ జనతా పార్టీ సోషల్ మీడియా విభాగం స్పందించే లోగానే జరగాల్సిన ప్రచారం జరిగిపోయింది.. వివరణ ఇచ్చే లోగానే వ్యతిరేక ప్రచారం జోరందుకుంది. 8 మంది పార్లమెంట్ సభ్యులను గెలుచుకొని.. అసెంబ్లీ ఎన్నికల్లో పర్వాలేదు అనుకునే స్థాయిలో సీట్లు సాధించుకొని.. కొన్ని జిల్లాలలో పట్టు సాధిస్తున్న నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ ఇలా అంతర్గత లుకలుకలతో ఇబ్బంది పడడం.. సోషల్ మీడియాలో చర్చనీయాంశం కావడం పార్టీ కార్యకర్తలను ఇబ్బంది పెడుతోంది. మరి ఈ పరిణామాలకు రామచంద్రరావు ఎలా చెక్ పెడతారో చూడాల్సి ఉంది.

## నీట్‌లో స్థానిక కోటాపై తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు



**హైదరాబాద్:** తెలంగాణ స్థానికత వివాదానికి పరిష్కారం వెతకాలని.. విద్యార్థులను ఇబ్బందులకు గురిచేయొద్దని తెలంగాణ ప్రభుత్వానికి సుప్రీంకోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. తదుపరి విచారణని ఆగస్టు 5వ తేదీకి వాయిదా వేసింది. నీట్ పరీక్ష రాయడానికి ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివితేనే స్థానికత వర్తిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం నిబంధనలు విధించింది. ఈ నిబంధనలు చెల్లవంటూ తెలంగాణ హైకోర్టు గతేడాది తీర్పు వెల్లడించింది. హైకోర్టు తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేసింది తెలంగాణ ప్రభుత్వం. గతేడాది మాత్రం పిటీషనర్లకు మినహాయింపు ఇచ్చింది రేవంత్ రెడ్డి సర్కార్. ఈ ఏడాది తమకు కూడా స్థానికత నిబంధనల నుంచి మినహాయింపు ఇవ్వాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు విద్యార్థులు. తెలంగాణలో పుట్టి పదో తరగతి వరకు చదివినా స్థానిక కోటా దక్కడం లేదని పిటీషన్‌లో పేర్కొన్నారు విద్యార్థులు. 11, 12వ తరగతులు చదవని కారణంగా నీట్‌లో స్థానిక కోటా దక్కక నష్టపోతున్నామని తెలంగాణ విద్యార్థులు సుప్రీంకోర్టుకి వివరించారు. ఈ మేరకు సమస్యకు పరిష్కారం చూపాలని, విద్యార్థులను ఇబ్బందులు పెట్టొద్దంటూ తెలంగాణ ప్రభుత్వానికి ఉన్నత న్యాయస్థానం సూచిస్తూ విచారణ వాయిదా వేసింది.

## ఉప రాష్ట్ర పదవికి ధన్‌ఖడ్ రాజీనామా కారణాలు ఇవేనా..!

**న్యూ ఢిల్లీ జూలై 23:**బీనోట్ల కట్టల కేసులో జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసన కోరుతూ రాజ్యసభలోని 68 మంది విపక్ష ఎంపీలు సంతకాలు చేసిన నోటీసులను అంగీకరిస్తున్నట్టు సోమవారం ధన్‌ఖడ్ ప్రకటించారు. ఈ విషయంలో తదుపరి ప్రక్రియను మొదలుపెట్టమని సెక్రటరీ జనరల్‌ను ఆదేశించారు. నిజానికి జస్టిస్ యశ్వంత్ వర్మ అభిశంసనకు సంబంధించిన చర్యలకు తాము నేతృత్వం వహించాలని అధికార బీజేపీ అనుకొన్నది. ఈ క్రమంలోనే లోక్‌సభలో చర్యలకు ఉపక్రమించింది. అయితే, రాజ్యసభలో విపక్షాలు ఇదే విషయాన్ని తొలుత లేవనెత్తడం, తమతో చర్చించకుండానే ధన్‌ఖడ్ విపక్షాలకు అనుకూలంగా నిర్ణయం తీసుకోవడం బీజేపీ ప్రభుత్వానికి రుచించలేదని సంబంధిత వర్గాల ద్వారా తెలిసింది. దీంతో ధన్‌ఖడ్‌పై అవిశ్వాస తీర్మానానికి అధికార పక్షం సిద్ధమైందని, ఈ క్రమంలోనే ఆయన అనూహ్యంగా రాజీనామా నిర్ణయం తీసుకొన్నారని సమాచారం.సోమవారం సాయంత్రం నిర్వహించిన రెండో దఫా బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశానికి బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు గైర్హాజరయ్యారు. ఈ చర్య ధన్‌ఖడ్‌కు ఆగ్రహం తెప్పించిందని, దీంతో మంగళవారం మధ్యాహ్నానికి భేటీని వాయిదా వేశారని రాజకీయవేత్తలు విశ్లేషిస్తున్నారు. పార్లమెంటరీ ప్రొసీడింగ్స్‌లో కీలకమైన బిజినెస్ అడ్వైజరీ కమిటీ భేటీని బీజేపీ అధ్యక్షుడు, మంత్రి పక్కనబెట్టడం అవమానకరంగా భావించిన ధన్‌ఖడ్.. తన పదవికి రాజీనామా చేసి ఉండొచ్చని మరికొందరు అంటున్నారు.పహల్గాం ఉగ్రదాడి ఘటనలో భద్రతా వైఫల్యంపై, అలాగే కాల్పుల విరమణకు తానే కారణమన్న అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటనపై రాజ్యసభలో విపక్ష నాయకుడు, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే సుదీర్ఘంగా ప్రసంగిస్తూ అధికార బీజేపీని సోమవారం ఎండగట్టారు. ధన్‌ఖడ్ అనుమతితోనే ఆయన సుదీర్ఘంగా మాట్లాడారని వార్తలు గుప్పుమన్నాయి. ఇది కూడా అధినాయకత్వానికి ఆగ్రహం తెప్పించిందని విశ్లేషిస్తున్నారు.ప్రతిపక్ష పార్టీల నాయకులను ధన్‌ఖడ్ తరచూ కలువడం కూడా బీజేపీ అధినాయకత్వంలో ఆయనపై అసంతృప్తికి కారణంగా మారిందని కొందరు అభిప్రాయపడుతున్నారు. వీపీ ఎన్‌క్లేవ్‌లో గతవారం కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గేతో, ఆదివారం ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్‌తో ఓ సమావేశంతో ధన్‌ఖడ్ పాల్గొనడాన్ని ఈ మేరకు ఉటంకిస్తున్నారు.రైతు సమస్యలపై కేంద్రమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను ధన్‌ఖడ్ బహిరంగంగా నిలదీయడం, న్యాయవ్యవస్థపై తరచూ విమర్శలు చేయడం తదితర కారణాలు కూడా బీజేపీకి, ధన్‌ఖడ్‌కు మధ్య దూరం పెరగడానికి కారణం అయ్యి ఉండొచ్చన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

## కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం...

- మంత్రి శ్రీధర్ బాబు

మహిళా సంఘాలకు 3.25 కోట్ల చెక్కుల పంపిణీ

అర్హత గల ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు అందజేస్తాం

షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

ప్రభుత్వం అందిస్తున్న పథకాలను వివరించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి

- మంత్రి చేతుల మీదుగా స్త్రీ నిధి పరపతి సహకార సమాఖ్య లిమిటెడ్ వారు ఎస్ హెచ్ జీ మహిళా సంఘాలకు లోన్ బీమా మరియు సభ్యులకు ప్రమాద భీమా చెక్కుల అందజేత

**షాద్ నగర్:**రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు ఏర్పాటు చేశారు. ఈ సంబరాలకు ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా ఇంచార్జ్ మంత్రి శ్రీధర్ బాబు, కలెక్టర్ నారాయణ రెడ్డి, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు.ముఖ్య అతిధిగా పాల్గొన్న మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..... గత 10 సంవత్సరాల కాలం ఉన్న ప్రభుత్వం మహిళల సంక్షేమం, విద్యా, వైద్యం మరచిపోయిందన్నారు. మహిళా సంఘాలకు వడ్డీ లేని



రుణాలను ఇస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దాని కొనియాడారు. ఆత్మస్థైర్యంతో ఎదుగుతున్న మహిళలందరికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే గొప్ప ఆలోచనతో సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారన్నారు. మహిళా సంఘాలు సమీష్టిగా ఉండి పరిశ్రమలను ఏర్పాటు చేసుకోవాలన్నారు. ప్రభుత్వం తరపున అన్ని సహాయ సహకారాలు అందిస్తామన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పుకు నెలకు కేవలం మిత్తిగా 7 వేల కోట్ల రూపాయలు మిత్తి కడుతున్నమ్మన్నారు. అయినా కూడా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ ని నెరవేరుస్తున్నమన్నారు. రాబోయే మూడున్నర సంవత్సరాలలో మిగిలిన హామీలన్నీ కచ్చితంగా నెరవేర్చి తిరుతామన్నారు. పదేళ్లుగా ఇవ్వని రేషన్ కార్డులను కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన సంవత్సరం తర్వాత ఇస్తున్నామన్నారు.కేవలం రంగారెడ్డి జిల్లాలోనే పది వేల నూతన రేషన్ కార్డులను ఇవ్వనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డుపై పేదలకు సన్న రకం బియ్యం అందజేస్తున్నామన్నారు.సన్నరకం వరి వేస్తున్న రైతులకు 500 రూపాయలు బోనస్ ఇస్తున్నామన్నారు. ప్రజల కోసం ఇంత చేస్తున్న ప్రభుత్వానికి ఎప్పుడు వెన్నంటే ఉండాలని మహిళలను కోరారు. అభివృద్ధిని చూసి అక్కా చెల్లెలు కాంగ్రెస్ ప్రభుత్వనికి రేపు వచ్చే లోకల్ బాడీ ఎలక్షన్లో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ సులోచన కృష్ణారెడ్డి, బాబర్ ఖాన్, మాజీ మున్సిపల్ చైర్మన్ విశ్వం, మాజీ జెడ్పిటిసి శ్యాంసుందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్, రఘు నాయక్, చెన్నయ్య, మాజీ జెడ్పిటిసి వెంకట్రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తం



**హైదరాబాద్:** రాష్ట్రంలో ముఖ్యంగా హైదరాబాద్‌లో భారీ వర్షాలు కురుస్తోండటంతో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ సందర్భంగా అధికారులతో హైదరాబాద్ ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. ఈ క్రమంలో అధికారులకి కీలక ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు మంత్రి పొన్నం ప్రభాకర్. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేయడంతో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలతో మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ దాసరి హరిచందన, జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, మెట్రో వాటర్ వర్క్స్, ట్రాఫిక్ తదితర అధికారులకి కీలక సూచనలు చేశారు.నగరంలో ఎక్కడ ఇబ్బంది లేకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని దిశానిర్దేశం చేశారు. హైదరాబాద్‌లో ఉండే 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలు కూడా అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. గత వారం రోజులుగా కురిసిన వర్షాలకు నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తాయని మరోసారి అలాంటి ఘటనలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదేశించారు.

## రియో కార్నివాల్ తరహాలో రాష్ట్రంలోనూ అంతర్జాతీయ వేడుక

ప్రతిపాదనలు, ప్రణాళికలు రూపొందించండి

అధికారులకు మంత్రి జూపల్లి కృష్ణారావు ఆదేశం



**హైదరాబాద్, జూలై :** ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన రియో కార్నివాల్ తరహాలో.. తెలంగాణలో అంతర్జాతీయ కార్నివాల్ నిర్వహణకు ప్రతిపాదనలు, ప్రణాళికలు రూపొందించాలని పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ కార్యాలయంలో మంగళవారం సంస్థ చైర్మన్ పటేల్ రమేశ్‌రెడ్డి, పర్యాటక శాఖ స్పెషల్ సీఎస్ జయేశ్ రంజన్, సంస్థ ఎండీ వల్లూరు క్రాంతి తదితర అధికారులతో సమావేశమై రాష్ట్రంలో పర్యాటక ప్రగతి కా ర్యాచరణపై మంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా జూపల్లి మాట్లాడుతూ.. ప్రపంచంలోనే అద్భుతమైన పర్యాటక ప్రదేశంగా తెలంగాణను తీర్చిదిద్దడానికి ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని అధికారులను ఆదేశించారు.

## ప్రశ్నిస్తే పగబట్టినట్టుగా అన్నీ వర్గాలపై ఆంక్షలు

మొన్న యూనివర్సిటీల్లో ఆందోళనలు నిషేధిస్తూ మెమో

నేడు లైబ్రరీల్లో విద్యార్థులపై ఆంక్షలు

ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెస్తున్నారని మండిపడ్డ హరీశ్‌రావు

**హైదరాబాద్ జూలై 23:**ప్రశ్నిస్తే పగబట్టినట్టుగా అన్నీ వర్గాలపై ఆంక్షలు విధించడం కాంగ్రెస్ ప్రభుత్వానికి నిత్యకృత్యంగా మారిందని మాజీ మంత్రి హరీశ్‌రావు అన్నారు. మొన్న యూనివర్సిటీల్లో ఆందోళనలు నిషేధిస్తూ మెమో ఇచ్చారు. నేడు లైబ్రరీల్లో విద్యార్థులపై ఆంక్షలు విధిస్తున్నారని విమర్శించారు. ప్రజాస్వామ్య పాలన అనే ఏడో గ్యారంటీని మరచి ఎమర్జెన్సీ రోజులను తిరిగి తెస్తున్నారని మండిపడ్డారు.గ్రంథాలయాలను రాజకీయ వేదికలుగా మార్చిన దుర్మార్గ చరిత్ర కాంగ్రెస్ పార్టీది అని హరీశ్‌రావు విమర్శించారు. ఇప్పుడు సుద్దపూస మాటలు, నీతులతో బోర్డులు పెట్టినంత మాత్రాన పాపపరిహారం కాదని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి అన్నారు. ఎన్నికల సమయంలో కాంగ్రెస్ రాజకీయం అంతా లైబ్రరీల చుట్టే జరిగిందని తెలిపారు. రాహుల్ గాంధీని సైతం లైబ్రరీకి తీసుకొచ్చి బూటకపు హామీలు ఇచ్చిన సంగతి మరిచిపోయారా అని ప్రశ్నించారు. అధికారంలోకి రాగానే అవి రాజకీయ వేదికలు కావు, గ్రంథాలయాలు అని గుర్తు వచ్చాయా అని నిలదీశారు.గ్రంథాలయాల్లో పోలీసు లాఠీ చార్జీలు జరిపించిన అరాచక చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది అని హరీశ్‌రావు మండిపడ్డారు. విద్యార్థులు, నిరుద్యోగుల వీపులు పగుల గొట్టిన అమానుష పాలన కాంగ్రెస్ ప్రభుత్వానిదని అన్నారు. జాబ్ క్యాలెండర్ ఏమైందని మీ నాయకుడిని విద్యార్థులు నిలదీసినందుకు, ఈరోజు గ్రంథాలయాల్లో నిషేధాజ్ఞలు ఏర్పాటు చేస్తారా అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధంగా, అధికారం పక్షంలోకి రాగానే మరొక విధంగా వ్యవహరిస్తారా అని ప్రశ్నించారు. ఒక్క విద్యార్థులే కాదు, యావత్ తెలంగాణ మీరు ఇచ్చిన మోసపూరిత హామీల గురించి నిలదీస్తున్నదని తెలిపారు. మొత్తం తెలంగాణ సమాజం మీద నిషేధాజ్ఞలు విధిస్తారా అని ప్రశ్నించారు.జాబ్ క్యాలెండర్ జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని.. మొదటి ఏడాదిలోనే రెండు లక్షల ఉద్యోగాలని మోసం చేశారని హరీశ్‌రావు మండిపడ్డారు. నిరుద్యోగ భృతి పేరిట నయవంచన



చేశారని.. 20నెలల్లో 12వేల ఉద్యోగాలు కూడా ఇవ్వకుండా 60వేల ఉద్యోగాలు ఇచ్చినట్లు తప్పుడు ప్రచారం చేస్తున్నావని ధ్వజమెత్తారు. నీ తప్పుడు ప్రచారంపై కడుపు మండిన విద్యార్థులు, నిరుద్యోగులు ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నవని ఆగ్రహం వ్యక్తం చేశారు. నెలల తరబడి విద్యార్థులు, నిరుద్యోగులు నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తుంటే నువ్వు ఢిల్లీకి చక్కర్లు కొడుతూ కాలం వెళ్లదీస్తున్నవని అన్నారు. ఆంక్షలతో, నిషేధాలతో నిరుద్యోగుల హృదయాల్లో రగులుతున్న నిరసన జ్వాలలను చల్లార్చలేరని స్పష్టం చేశారు. ఇప్పటికైనా మొద్దు నిద్ర వీడి విద్యార్థులకు, నిరుద్యోగులకు ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చాలని, రెండు లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి వెంటనే నోటిఫికేషన్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి..

గురువారం నాటికి అల్పపీడనంగా మారే అవకాశం

తెలంగాణలో మరోమూడురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు

ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ



**హైదరాబాద్ జూలై 23:**బంగాళాఖాతంలో ఉపరితల ద్రోణి ఏర్పడింది. ఇది గురువారం నాటికి అల్పపీడనంగా మారే అవకాశం ఉందని వాతావరణ కేంద్ తెలిపింది. ఈ క్రమంలో తెలంగాణలో మరోమూడురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలిపింది. బుధవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హెచ్చరించింది. ఆయా జిల్లాలకు వాతావరణశాఖ ఆరెంజ్ అలెర్ట్‌ను జారీ చేసింది.నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, వికారాబాద్, మహబూబ్‌నగర్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడుతాయన్న వాతావరణశాఖ.. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. గురువారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, వికారాబాద్ జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, బలమైన ఈదురుగాలులతో కూడిన భారీ వర్షాలు పడే సూచనలున్నాయని చెప్పింది. శుక్రవారం ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలున్నాయని వివరించింది.

## ములుగు జిల్లా వ్యాప్తంగా భారీ వర్షం.

**పొంగుతున్న వాగులు,వంకలు**

**జలపాతాలకు జలకళ. భారీగా వరద నీరు చేరడంతో బొగత సందర్శన నిలిపి వేసిన అధికారులు..**

**ములుగు:**గత రాత్రి నుండి కురుస్తున్న భారీ వర్షానికి ములుగు జిల్లా తడిసి ముద్దైంది.రాత్రి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షానికి జిల్లాలో వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయి.వెంకటాపురం మండలము కంకల వాగు పొంగి ప్రవహిస్తుండడంతో మల్లాపురం,కర్రి వాని గుంపు గ్రామాలకు రాక పోకలు నిలిచిపోయాయి.పేరూరు వద్ద క్రమేపి వరద నీరు పెరుగుతుండడంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు. వాజేడు మండలం చీకుపల్లి గ్రామంలో తెలంగాణ నయాగరగ పేరుగాంచిన బొగత జలపాతానికి భారీగా వరద నీరు చేరడంతో జలపాతం జలకళ ను సంతరించుకుంది.బొగత జలపాతం వద్ద భారీగా వరద నీరు చేరడంతో బొగత జలపాతం సందర్శనను అధికారులు నిలిపివేశారు.వాజేడు మండలం లోని గుండం జలపాతం,ఏనుగు సరి జలపాతం,ముత్యం ధార జలపాతాలు జలకళ ను సంతరించుకున్నాయి. అయితే ఈ జలపాతాలకు వెళ్లడానికి అటవీశాఖ అధికారులు అనుమతిని ఇవ్వలేదు.బొగత జలపాతానికి మాత్రమే అనుమతిని ఇచ్చారు.వెంకటాపురం మండలము యాకన్న గూడెం వద్ద తాత్కాలికంగా నిర్మించిన రోడ్డు తెగిపోవడం తో చర్ల,భద్రాచలం కు రాకపోకలు నిలిచిపోయాయి.మంగపేట మండలం లోని మల్లూరు గ్రామంలో అత్త చెరువు కాలువ నీరు గ్రామంలోకి చేరడంతో ఇండ్లల్లో నీరు చేరి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.రామనక్క పేట గ్రామంలో వర్షపు నీరు ఇండ్లల్లో చేరి గోదావరిని తలపిస్తుంది.వెంకటాపురం మండలము లోని బి.సి బాలుర వసతి గృహంలో వరద నీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు.

## ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో భాగంగా ఆర్టీసీ డిపోలో సంబరాల నిర్వహణ



మహిళలను ఉన్నత స్థాయిలో నిలబెట్టడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ అన్నారు . బుధవారం షాద్ నగర్ డిపో లో ఎమ్మెల్యే శంకర్ ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి సంబరాలు చేసుకున్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో ఆర్టీసీ ప్రత్యేక పాత్ర పోషించిందని,ఆర్టీసీ సేవలను కొనియాడుతూ గుర్తు చేసుకున్నారు.సృష్టికి మూలం మహిళా.. మహిళలకే అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎమ్మెల్యే తెలిపారు.. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రజాపాలన ప్రభుత్వంలో అమలు చేసిన మొట్టమొదటి మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం 9 డిసెంబర్ 2023 నుండి విజయవంతంగా అమ లవుతుందన్నారు. ఇప్పటి వరకు 200 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని.. రూ.6700 కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని తెలిపారు. ఆర్టీసికి మహిళా ప్రయాణికుల రియంబర్స్మెంట్ ను ప్రభుత్వం ఎప్పటికప్పుడు చెల్లిస్తుందన్నారు.సంస్థలో ఎలాంటి ఆటంకాలు లేకుండా నూతన బస్సుల కొనుగోలు చేస్తూ మహాలక్ష్మి పథకం విజయవంతం కోసం కృషి చేస్తున్న ఆర్టీసి డ్రైవర్లు,కండక్టర్లు,శ్రామిక్ లు,ఇతర సిబ్బంది, అధికారులను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్ అభి నందించారనీ ఎమ్మెల్యే శంకర్ గుర్తు చేశారు.సంస్థ పరిరక్షణ,ప్రయాణికుల భద్రత,ఉద్యోగుల సంక్షేమం ప్రథమ కర్తవ్యంగా ముందుకు పోతున్నామని ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు.ఉచిత ప్రయాణం ద్వారా మహిళా సాధికారత దిశగా అడుగులు వడుతున్నాయని.. దూర ప్రాంత ప్రజలు కూడా నిత్యం నగరానికి వచ్చి ఉద్యోగాలు చేస్తూ ఆర్టీసీ వృద్ధి సాధించడం అభినందనీయమన్నారు. ప్రతి మహిళా నెలకు రూ. 45 వేల వరకు ఉచిత ప్రయాణం ద్వారా ఆదా చేసుకుంటూన్నారని ఎమ్మెల్యే తెలిపారు. ప్రయాణం పురస్కరించుకొని రాష్ట్ర వ్యాప్తంగా 97 బస్సు డిపోలు,341 బస్ స్టేషన్లలో బుధవారం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం అదేవిధంగా ఆర్టీసీ శాఖ మంత్రి పొన్న ప్రభాకర్ పిలుపునిచ్చినట్టు తెలిపారు. అందులో భాగంగా బస్ స్టేషన్లు,డిపోలు మొదలైన వాటిలో బ్యానర్ల ప్రదర్శన చేయాలని.. అన్ని డిపోల్లో ముఖ్యమైన బస్ స్టేషన్లలో సమావేశాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సంబురాల కార్యక్రమాల్లో స్థానిక ఎంపీలు, మంత్రులు, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమావేశానికి ఆహ్వానించాలని.. మహిళా ప్రయాణీకులతోపాటు ప్రయాణికుల ప్రసంగాలను ఏర్పాటు చేయడం కూరగాయల విక్రేతలు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పాఠశాల, కళాశాల విద్యార్థులు, వ్యాపార మహిళలు, పట్టణ ఆసుపత్రులకు మెరుగైన చికిత్స కోసం వెళ్లే మహిళలు, యాత్రికులు వంటి వివిధ వర్గాలకు చెందిన వారు తమ ప్రసంగాలలో తమ ప్రయాణ అనుభవాలను పంచుకోవాలన్నారు. డిపోలు, ముఖ్యమైన బస్ స్టేషన్లలో మహిళా ప్రయాణికులను శాలువా, బహుమతితో సత్కరించనున్నట్టు తెలిపారు.మహాలక్ష్మి ఉచిత ప్రయాణ పథకం, మహిళా సాధికారత మొదలైన అంశాలపై పాఠశాల, కళాశాల విద్యార్థులకు వ్యాస రచన, రంగోలి, చిత్రలేఖనం పోటీలను నిర్వహించాలన్నారు. పుస్తకాలు, వాటర్ బాటిళ్లు, పెన్ సెట్లు మొదలైన బహుమతులతో 5 మంది బహుమతి గ్రహీతలను సత్కరించాలని సూచించారు. పథకం విజయవంతానికి దోహదపడిన ప్రతి డిపోలోని 5 మంది ఉత్తమ డ్రైవర్లు, 5 మంది ఉత్తమ కండక్టర్లతో పాటు ట్రాఫిక్ గైడ్లు, భద్రతా సిబ్బందిని సత్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఉష,మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, మున్సిపాలిటీ,టౌన్,ఫరూక్ నగర్ కాంగ్రెస్ అధ్యక్షులు, మహిళా సంఘాల అధ్యక్షులు,ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

## గుండ్లవాగు, జలగలంచ వాగుల వరద ఉధృతిని పరిశీలించిన మంత్రి సీతక్క

**- ములుగు జిల్లా కలెక్టర్,**


**ఎస్పీకు భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశాలు**

**- భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలి**



**ములుగు:**ములుగు జిల్లా లోని పసర తాడ్వాయి మధ్యలో ఉన్న జలగలంచ గుండ్ల వాగు వరద ఉధృతిని బుధవారం పరిశీలించిన రాష్ట్ర పంచాయితీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క రాష్ట్ర వ్యాప్తంగా అదే విధంగా ములుగు జిల్లాలో భారీ వర్షాలు నిన్నటి నుండి కురుస్తున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంతాల ప్రజలు జాగ్రత్తలు పాటించాలని మంత్రి సీతక్క ప్రజలకు సూచించారు.జిల్లా అధికార యంత్రాంగం భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలను అప్రమత్తం చేయాలని, జిల్లా ప్రజలకు అందుబాటులో ములుగు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు ఏమైనా సందేహాలుంటే కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కాల్ చేయాలని మంత్రి సీతక్క ప్రజలను కోరారు.రైతులు ముఖ్యంగా విద్యుత్తు షాక్ ప్రమాదాల గురి కాకుండా జాగ్రతగా ఉండాలని వాగులు వంకలు పొంగి పొర్లుతున్నాయని, జాలరులు చేపల వేటకు వెళ్తే ప్రమాదాలు జరిగే అవకాశం ఉన్నందున మత్స్యకారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదే విధంగా గ్రామాలలో శిథిలావస్థలో ఉన్న ఇండ్లను అధికారులు గుర్తించి వారిని సురక్షిత ప్రాంతానికి తరలించే విధంగా జిల్లా కలెక్టర్,ఎస్పీ, కింది స్థాయి అధికారులతో మానేటరింగ్ చేయాలని సూచించారు.మంత్రి సీతక్క వెంట జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్,మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణితో పాటు ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డి అదిరిపోయే స్కెచ్



**హైదరాబాద్, జూలై 23:**తెలంగాణ పాలిటిక్స్ లో మల్లారెడ్డి ప్రత్యేక స్టయిల్. విద్యాసంస్థల అధిపతిగా ఆయన కోట్లు సంపాదించినా లభించని తృప్తి రాజకీయాల్లో కేవలం పదేళ్లలోనే రుచి చూశారు. పాల వ్యాపారం నుంచి ప్రారంభమైన మల్లారెడ్డి జీవితం కోటీశ్వరుడిగా మారడానికి విద్యాసంస్థలే కారణం. ఒక్కొక్క మెట్టు పేర్చుకుంటూ మల్లారెడ్డి రాజకీయాల్లోనూ అడుగులు వేస్తున్నారు. 2014 ఎన్నికల్లో రాజకీయాల్లోకి వచ్చి తెలుగుదేశం పార్టీ పార్లమెంటు సభ్యుడిగా మల్కాజ్ గిరి నుంచి పోటీ చేసి విజయం సాధించిన మల్లారెడ్డి తర్వాత రూటు మార్చి బీఆర్ఎస్ లో చేరారు. తర్వాత 2018 ఎన్నికల్లో శాసనసభ్యుడిగా గెలిచిన కేసీఆర్ మంత్రివర్గంలో మంత్రి కూడా అయి ఆయన కలను నెరవేర్చుకున్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి ఆయనకు కష్టాలు మొదలయ్యాయి. విద్యాసంస్థలు ఆక్రమిత స్థలంలో నిర్మించారని కొన్ని కూల్చివేతలు జరిగాయి. దీంతో బీఆర్ఎస్ లో రెండోసారి ఎమ్మెల్యేగా గెలవడంతో ఆదాయపు పన్ను శాఖ దాడులు కూడా జరిగాయి. దీంతో మల్లారెడ్డి తొలినాళ్లలో మాస్ మల్లన్నగా ఉన్నా.. తర్వాత కొంత నెమ్మదించారు. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలతో మంచిగా ఉంటూ తన వ్యాపారాలను, విద్యాసంస్థలకు ఇబ్బంది కలగకుండా చూసుకుంటున్నారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు సవాళ్లు చేసిన మల్లన్న తర్వాత చల్లబడి ఇప్పుడు తన నియోజకవర్గానికే పరిమితమయ్యారు. అసలు రాజకీయాల్లోకి ఎందుకు వచ్చానంటూ మదనపడిన సందర్భాలు కూడా ఉన్నాయి. అలాంటి మల్లన్న రాజకీయాల్లో ఎదురవుతున్న ఇబ్బందులను ఎదుర్కొనడానికి పెద్ద స్కెచ్ వేసినట్లు తెలిసింది. తాను బీఆర్ఎస్ లో ఎమ్మెల్యేగా ఉన్నాడు. తన అల్లుడు మర్రి రాజశేఖర్ కూడా ఎమ్మెల్యేగా ఉన్నాడు. ఒకే కుటుంబం నుంచి ఇద్దరు ఎమ్మెల్యేలుగా ఉన్నారు. అయితే తన కోడలిని బీజేపీలోకి పంపేందుకు సిద్ధమయినట్లు కనపడుతుంది. మల్లారెడ్డి కోడలు ప్రీతిరెడ్డి ఇటీవల కేంద్ర మంత్రి బండి సంజయ్ తో కనిపించడం రాజకీయంగా చర్చనీయాంశంగా మారింది.కేంద్ర మంత్రి బండి సంజయ్ తో భేటీ వెనక మతలబు ఏంటన్న చర్చ జరుగుతుంది. బీజేపీలో ఉంటే కొంత సేఫ్ అని భావించి ప్రీతిరెడ్డిని బీజేపీలో చేర్పించే ప్రయత్నించేందుకు ప్రయత్నిస్తున్నారన్న టాక్ వినపడుతుంది. ఆదాయపు పన్ను దాడుల నుంచి కాకుండా తన విద్యా సంస్థలను కాపాడుకోవడానికే కోడలిని బీజేపీలోకి పంపే ప్రయత్నాన్ని మల్లన్న చేస్తున్నారన్న టాక్ వినపడుతుంది. కొన్ని ఫ్లెక్సీలు కూడా ఇందుకు కారణమవుతున్నాయి. మరొక వాదన కూడా వినపడుతుంది. బండి సంజయ్ కు, ఈటల రాజేందర్ కు పొసగకపోతుండటంతో మల్కాజ్ గిరి పార్లమెంటు నుంచి వచ్చే ఎన్నికల్లో బీజేపీ నుంచి పోటీ చేయడానికి మల్లారెడ్డి ఇలా ప్లాన్ చేశారా? అన్న చర్చ కూడా జరుగుతుంది. రాజకీయాల్లో ఏదైనా జరగొచ్చు. సొంత పార్టీలో ఉన్న తమ ప్రత్యర్థికి చెక్ పెట్టడానికి అన్ని రకాల వ్యూహాలు పన్నుతారు. బండి సంజయ్ కూడా అదే దారిలో స్నేహారెడ్డితో భేటీ అయ్యారని కూడా అంటున్నారు. అయితే బండి సంజయ్ తో భేటీ మార్యాదపూర్వకమేనని చెబుతున్నారు. మరి ఏం జరుగుతుందన్నది చూడాలి.

# తెలంగాణకు భారీగా రైల్వే ప్రాజెక్టులు



**వరంగల్, జూలై 23:**ఒక దేశ ఆర్థిక వ్యవస్థకు రవాణా రంగం కీలకం. అందులో రైల్వే కనెక్టివిటీ ఎంతో ప్రాముఖ్యమైన రవాణా సౌకర్యం. ఇటీవల కాలంలో తెలంగాణ రాష్ట్రం ఈ దిశగా ముందుగు సాగుతోందనే చెప్పాలి. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు ఈ దిశగా ప్రణాళికతో ముందుకు సాగుతున్నాయి. అయితే, నిధుల కేటాయింపు సరిగా జరగడం లేదని, నిర్మాణ పనులు నత్తనడక సాగుతున్నాయన్న విమర్శలు ఉన్నాయి. ప్రస్తుతం నిర్మాణ దశలో ఉన్న రైల్వే లైన్లు, త్వరలో పూర్తి కానున్నవి, ప్రతిపాదన దశలో ఉన్నవి, సామర్థ్యం పెంచుతూ తీసుకున్న నిర్ణయాల వల్ల తెలంగాణ రవాణా రంగ చిత్రపటాన్ని మార్చే అవకాశం ఉంది. వరంగల్ జిల్లాలో రూ. 500 కోట్లతో నిర్మిస్తున్న అత్యాధునిక రైల్వే కోచ్ ల తయారీ కర్మాగారం తెలంగాణలోని యువతకు ఉపాధి కల్పించే దిశగా ఉపయోగపడుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ కర్మాగారాన్ని ఇటీవల సందర్శించిన రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ మెగా అత్యాధునిక కర్మాగారంగా అభివర్ణించారు. దీనికి సంబంధించిన సివిల్ నిర్మాణ పనులు ఈ ఏడాది డిసెంబర్ 25 నాటికి పూర్తవుతాయని, ఉత్పత్తి 2026లో ప్రారంభమవుతుందని చెప్పారు. ఇందులో వందే భారత్ రైలు కోచ్‌లు, రైలు ఇంజన్లు, సరకు రవాణా వ్యాగన్లు ఉత్పత్తి చేస్తారు. భవిష్యత్తులో మెట్రో రైల్ కోచ్‌లు కూడా తయారు చేయవచ్చని రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పారు. రానున్న రోజుల్లో కాజీపేట రైల్వే కోచ్ కర్మాగారం స్థానిక యువతకు ఉపాధి కేంద్రంగా మారవచ్చు.భారతీయ రైల్వే వ్యవస్థలో వందే భారత్ రైళ్లను ప్రవేశపెట్టడం ఓ విప్లవాత్మక మార్పుగా అభివర్ణించవచ్చు. ప్రయాణికుల నుంచి కూడా మంచి స్పందన లభిస్తోంది. ఈ రైళ్లలో ప్రయాణించడానికి ప్యాసెంజర్స్ చాలా ఇష్టపడుతున్నారు. వారి డిమాండ్ మేరకు రైల్వే శాఖ వందే భారత్ రైళ్ల సామర్థ్యాన్ని పెంచడానికి నిర్ణయం తీసుకుంది. సికింద్రాబాద్ – విశాఖపట్నం వందే భారత్ రైలు 16 బోగీలతో నడిచేది. దీన్ని ఇప్పుడు 20 బోగీలకు పెంచారు. కాచిగూడ – యశ్వంత్ పూర్ (బెంగళూరు) వందే భారత్ రైలు 8 కోచ్‌లతో ప్రయాణించేది. దీన్ని ఇప్పుడు 16 కోచ్‌లకు పెంచారు. దీంతో పాటు, సికింద్రాబాద్ – విశాఖపట్నం మధ్య నడుస్తున్న వందే భారత్ రైలును ఏలూరు, సామర్లకోటలో స్టాపేజీలను మరో ఆరు నెలలపాటు పొడిగించే నిర్ణయం రైల్వే శాఖ తీసుకుంది. దీంతో ఈ ప్రాంత ప్రజల రాకపోకలకు ఇది ఎంతో ప్రయోజనకారి అవుతోంది. ప్రజల నుంచి వచ్చిన అనూహ్య స్పందన, స్థానిక ప్రజాప్రతినిధుల నుంచి వచ్చిన డిమాండ్లు, ఈ స్టేషన్లలో గణనీయంగా పెరిగిన టికెట్ల ఆదాయం కారణంగా రైల్వే శాఖ ఈ రెండు స్టేషన్లలో అదనపు స్టాపేజీలను ఆరు నెలలు పెంచాలని నిర్ణయం తీసుకుంది. దీని వల్ల ఏలూరు, సామర్లకోట నుంచి హైదరాబాద్ లేదా విశాఖపట్నం వెళ్లాలనుకునే ప్రయాణికులు నేరుగా వందే భారత్ రైలు ద్వారా తక్కువ సమయంలో గమ్య స్థానం చేరే అవకాశం ఉంది.తెలంగాణలో కొత్త రైల్వే సేవలను ప్రారంభించేందుకు రైల్వే శాఖ సిద్ధమవుతోంది. హైదరాబాద్ – జోధ్‌పూర్ మధ్య కొత్తగా రోజు వారీ రైలు సౌకర్యాన్ని జులై 19 వ తేదీన ప్రారంభించారు. ఈ రైలు సేవ కల్పించాలని చాలా కాలం నుంచి హైదరాబాద్‌లోని రాజస్థానీ కమ్యూనిటీ కోరుతోంది. దీంతో పాటు, ఘట్ కేసర్– యాదాద్రిగుట్ట ఎం.ఎం.టి.ఎస్. విస్తరణకు అడుగులు పడుతున్నాయి. 2016లో మంజూరయిన ఈ ప్రాజెక్టు నిర్మాణం కోసం వంద కోట్లు కేటాయించారు. ఇక కొత్త రైల్వే ప్రాజెక్టుల ప్రతిపాదనల విషయానికి వస్తే ఔటర్ రింగ్ రోడ్ రైల్ ముఖ్యమైన ప్రాజెక్టుగా చెప్పవచ్చు. తెలంగాణ రీజనల్ రింగ్ రోడ్‌కు సమాంతరంగా 392 కిలోమీటర్ల ప్రతిపాదించిన ఈ రైల్వే ప్రాజెక్టుకు రైల్వేశాఖ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీనికి సంబంధించి ఫైనల్ లొకేషన్ సర్వే కూడా మంజూరయింది. రూ. 12,408 కోట్ల వ్యయంతో నిర్మించే ఈ ప్రాజెక్టు హైదరాబాద్ నగరానికి, తెలంగాణ రాష్ట్రానికి ఓ గేమ్ ఛేంజర్ అవుతుందని సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ చెప్పడం విశేషం. ఇక హైదరాబాద్ – అమరావతి కొత్త రైలు మార్గంకు సంబంధించి భూసేకరణ పనులు జరుగుతున్నాయి. ఖమ్మం జిల్లాలోని ఎర్రుపాలెం నుంచి గుంటూరు జిల్లాలోని నంబూరు వరకు ఈ మార్గాన్ని నిర్మిస్తారు. రూ. 2245 కోట్ల అంచనా వ్యయంతో ఈ ప్రాజెక్టుకు రూపకల్పన జరిగింది. భూసేకరణ పనుల్లో కొంత జాప్యం ఉందన్న విమర్శలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ భూమిని రైల్వే శాఖకు అప్పజెప్పగానే నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయని రైల్వే శాఖ చెబుతోంది.రైల్వే శాఖను తెలంగాణ కోరుతున్న రైల్వే ప్రాజెక్టులు ఇవే అయితే, మరిన్ని రైల్వే ప్రాజెక్టులు కావాలని తెలంగాణ రాష్ట్రం కేంద్ర రైల్వే శాఖ ముందు కొన్ని ప్రతిపాదనలు ఉంచింది. ఇటీవలే రాష్ట్రంలో పర్యటించిన కేంద్ర రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి ఈ కొత్త ప్రాజెక్టు ప్రతిపాదనలు ఆయనకు అందజేశారు. తెలంగాణలో వెనుకబడిన ప్రాంతాలను కలిపే రైల్వే లైన్లను ప్రాధాన్యతగా భావించి మంజూరు చేయాలని కోరారు. ఆ ప్రతిపాదనలు ఇవే:

**వికారాబాద్–కృష్ణా (122 కి.మీ): అంచనా వ్యయం రూ. 2,677 కోట్లు.**

**కల్వకుర్తి–మాచర్ల (100 కి.మీ): అంచనా వ్యయం రూ. 2,000 కోట్లు.**

**డోర్నకల్–గద్వాల (296 కి.మీ): అంచనా వ్యయం రూ. 6,512 కోట్లు.**

**డోర్నకల్–మిర్యాలగూడ (97 కి.మీ): అంచనా వ్యయం రూ. 2,184 కోట్లు.**

రైల్వే కార్యకలాపాలను మెరుగుపరచడానికి కాజీపేట రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని ఎన్నో ఏళ్ల నుంచి తెలంగాణ రాష్ట్రం డిమాండ్ చేస్తోంది. దీని వల్ల తెలంగాణ ఎంతో అభివృద్ధి చెందుతుందన్న అభిప్రాయాన్ని ఇటీవలే కేంద్ర రైల్వేమంత్రి అశ్విని వైష్ణవ్‌తో సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం గమనార్హం. దీంతో పాటు, హైదరాబాద్ డ్రై పోర్ట్ – బందర్ పోర్ట్ రైల్ కనెక్టివిటీ ఏర్పాటు చేయాలని తెలంగాణ సర్కార్ కోరుతోంది. దీని వల్ల తెలంగాణ నుంచి ఎగుమతులు పెంచడంలో కీలకమని చెబుతోంది. ఇలా తెలంగాణలో నిర్మాణం పూర్తవనున్నవి, ప్రతిపాదన దశలో ఉన్నవి అన్నీ పూర్తయితే తెలంగాణ రైల్వే ముఖచిత్రం పూర్తిగా మారే అవకాశం ఉందని రవాణా రంగ, ఆర్థిక నిపుణుల భావన. రైల్వే కనెక్టివిటీ పెంచడం, రైల్వే కర్మాగారాల ఏర్పాటు, పోర్టు కనెక్టివిటీ, రైల్వే మౌలిక సదుపాయాల కల్పన కారణంగా తెలంగాణ రైల్వే నెట్ వర్క్ దేశంలో గుర్తించే స్థాయిలో ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఇంటినెంబర్లతో రిజిస్ట్రేషన్స్..




**కరీంనగర్, జూలై 23:**కరీంనగర్ జిల్లాలో గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి నంబరుతో ఆస్తుల రిజిస్ట్రేషన్లకు అనుమతి లభించింది. అక్రమ రిజిస్ట్రేషన్లను నిరోధించడానికి, పారదర్శకతను పెంచడానికి ఇంటి కొలతలు, విస్తీర్ణం, ఎన్వోసీ వంటి నిబంధనలు తప్పనిసరి చేశారు. ఈ నిర్ణయంతో గ్రామాల్లో క్రయవిక్రయదారులకు ఊరట లభించింది. అయితే, పురపాలికలు, నగరపాలికల్లో, ముఖ్యంగా కరీంనగర్, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండితో పాటు కొత్తపల్లి, రేకుర్తిలోని 200 సర్వే నంబర్లలో ఇంకా రిజిస్ట్రేషన్లపై స్పష్టత లేకపోవడంతో అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గ్రామాల్లోని ఇళ్ల క్రయవిక్రయాలకు ఇంటి నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకునే వెసులుబాటును అందుబాటులోకి తీసుకొచ్చారు. ఈ మేరకు కరీంనగర్ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆయా ఉత్తర్వులు ఎంపీడీవోలు, గ్రామ పంచాయతీల ప్రత్యేకాధికారులు, కార్యదర్శులతోపాటు తహసీల్దార్లు, సబ్‌రిజిస్ట్రార్లకు చేరాయి. ఇళ్ల క్రయవిక్రయాలు జరిపే క్రమంలో రిజిస్ట్రేషన్ల సమయంలో విధిగా నిబంధనలు పాటించాలని కలెక్టర్ సూచించారు. విక్రయించే ఇంటిని పరిశీలించి, ఇంటి విస్తీర్ణం కొలతలు, నాలుగు వైపులా ఉన్న వారి వివరాలు, స్లాబ్ ఏరియాతోపాటు సంబంధిత డాక్యుమెంట్లతో కూడిన ఎన్వోసీ ఇవ్వాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. ఈ చర్యలు అక్రమ రిజిస్ట్రేషన్లకు అడ్డుకట్ట వేసి, పారదర్శకతను పెంచేందుకు ఉద్దేశించినవి అన్నారు.కాగా, గ్రామ పంచాయతీల పరిధిలో ఇంటి నంబరుతో రిజిస్ట్రేషన్ చేసుకునే అవకాశం కల్పించిన అధికారులు, పురపాలికలు, నగరపాలికల్లో మాత్రం ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. కరీంనగర్ నగరపాలిక, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి పురపాలికల్లోని ఇళ్ల క్రయవిక్రయాలకు సంబంధించి ఎలాంటి స్పష్టత లేకపోవడంతో అక్కడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా కొత్తపల్లి, రేకుర్తిలోని దాదాపు 200 సర్వే నంబర్లలో భూముల క్రయవిక్రయాల రిజిస్ట్రేషన్లు ఇప్పటికీ నిషేధంలో ఉన్నాయి. ఈ ప్రాంతాల్లోని ప్రజలు తమ ఆస్తులను క్రయవిక్రయాలు చేసుకోలేక తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. గ్రామాల్లో తీసుకున్న సానుకూల నిర్ణయం పురపాలికలు, నగరపాలికలకు కూడా వర్తింపజేయాలని అక్కడి ప్రజలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.ఇక గ్రామాలను అనుసంధానించే రహదారుల నిర్మాణ పనులు అటవీ శాఖ అనుమతులు లభించకపోవడంతో ఏళ్ల తరబడి అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో కరీంనగర్ జిల్లాలోని పలు గ్రామాల ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా సారంగాపూర్, రాయికల్ మండలాల్లో అత్యధిక అటవీ ప్రాంతం విస్తరించి ఉంది. ఈ అడవుల మధ్య నుంచే పలు రహదారులు వెళ్తాయి. గతంలో ప్రభుత్వం ఈ గ్రామాలను కలుపుతూ రహదారుల నిర్మాణం చేపట్టినా, అటవీ ప్రాంతంలో అనుమతులు లేకపోవడంతో పనులు నిలిపివేశారు. కొంతకాలంగా రోడ్లు మరియు భవనాల శాఖ అధికారులు అటవీ శాఖకు ప్రతిపాదనలు పంపుతున్నప్పటికీ, ఈ సమస్యకు పరిష్కారం లభించడం లేదు. దీనివల్ల గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు అందడం లేదు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని అధికారులు త్వరగా అనుమతులు మంజూరు చేసి, నిలిచిపోయిన పనులను పూర్తి చేయాలని కోరుతున్నారు.

## ములుగు జిల్లాలో దంచి కొడుతున్న వానలు

**- మల్లూర్ లో ఇళ్లలోకి చేరిన వర్షపు నీరు**



**ములుగు:** ములుగు జిల్లా మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలోని అత్త చెరువు తూము లీకేజీతో చెరువులోకి వచ్చిన వరద నీరు సమీపంలోని బెస్తవాడ( మైసమ్మ సెంటర్) లోని ఇళ్లలోకి చేరాయి. సోమవారం రాత్రి నుండి మండలంల కురుస్తున్న భారీ వర్షానికి చెరువులోకి చేరిన వరద నీరంతా తూము లీకేజీ నుండి ఇళ్లలోకి చేరడంతో చెరువు సమీపంలోని బెస్తవాడ కుటుంబాలు ఆందోళన చెందుతున్నారు. చెరువు తూము లీకేజీ విషయం ఎండాకాలంలో సంబంధిత ఐబీ, రెవెన్యూ, పంచాయతీ అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని, దాని ఫలితంగానే చెరవులోకి చేరిన వరదనీరు తమ ఇళ్లను ముంచేసిందని బాదితులు ఆరోపిస్తున్నారు.వాడలోని ప్రతి ఇంటిలోకి నడుములోతు చేరిన వరద నీటితో ఇళ్లు మొత్తం మునిగిపోయిన పరిస్థితి నెలకొనడంతో ఆయా కుటుంబాలలోని వృద్ధులు, చంటి పిల్లలు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. వర్షం ఇలాగే కొనసాగితే చెరువు కట్ట తెగి తాము నిరాశ్రయులమవుతామని ఆయా కుటుంబాలు ఆందోళన చెందుతున్నారు. సంబంధిత రెవెన్యూ, పోలీస్, ఐబీ అధికారులు స్పందించి వెంటనే తూము లీకేజీకి మరమ్మత్తులు చేసి ముంపుకు గురైన కుటుంబాలను ఆదుకోవాలని కోరుతున్నారు.

# సినిమా





## సూర్య కూడా ఇలా చేస్తే ఎలా?




పర భాషా సినిమాలను తెలుగులోకి అనువాదం చేస్తూ ఒరిజినల్ టైటిళ్లను అలాగే పెట్టేయడం పట్ల తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. అసలు మనకు అర్థం కాని పదాలను అలాగే తెచ్చి తెలుగు వెర్షన్లకూ పెట్టేస్తుండడం విడ్డూరం. ఈ మధ్య మోహన్ లాల్ సినిమా 'తుడరుమ్'ను అదే పేరుతో తెలుగులోనూ రిలీజ్ చేశారు. ఇది మన ప్రేక్షకులకు ఆగ్రహం తెప్పించింది. సినిమాకు బ్లాక్ బస్టర్ టాక్ వచ్చినా.. తెలుగులో ఆదరణ దక్కించుకోలేకపోయింది. అంతకుముందు రజినీకాంత్ సినిమాకు 'వేట్టయాన్' అని పెట్టి వదిలేశారు. అది పెద్ద మైనస్ అయింది. ఇలాంటి టైటిళ్లు పెట్టడం వల్ల నష్టమేంటో స్పష్టంగా అర్థమవుతున్నా మేకర్స్ మారట్లేదు. ఐతే తెలుగు వారికి ఎంతో ఇష్టుడు.. ఇక్కడి వాళ్ల మీద ఎంతో ప్రేమ, గౌరవ భావం చూపించే తమిళ స్టార్ సూర్య సైతం ఇదే బాటలో నడుస్తుండడమే ఆశ్చర్యం కలిగించే విషయం. గత ఏడాది 'కంగువ' అనే సినిమాతో పలకరించాడు సూర్య. ఆ పేరేంటో మన వాళ్లకు అంతుబట్టలేదు. సినిమాలో విషయం లేకపోవడం సంగతి అటుంచితే.. అలాంటి టైటిల్ పెట్టి తెలుగులో రిలీజ్ చేయడం కరెక్ట్ కాదన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. ఇప్పుడు సూర్య తన కొత్త చిత్రానికి 'కరుప్పు' అని పేరు పెట్టుకున్నాడు. ఆర్జే బాలాజి డైరెక్ట్ చేస్తున్న చిత్రమిది. తమిళంలో 'కరుప్పు' అంటే 'నలుపు' అని అర్థం. కానీ సినిమాలో హీరో పేరు కరుప్పుస్వామి అట. అందుకని దాన్ని షార్ట్ చేసి 'కరుప్పు' అనే పేరు ఖరారు చేశారు. కానీ ఇది హీరో పేరు అయినా సరే.. తెలుగులోనూ అదే టైటిల్ పెట్టి రిలీజ్ చేయడం అన్నది సరైన నిర్ణయమేనా అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఈ టైటిల్, పోస్టర్ చూడగానే తమిళ వాసనలు గుప్పుమన్నాయి.

## శ్రీలీలకు మళ్ళీ చుక్కెదురు



అవకాశాలకు లోటు లేదు కానీ మోస్ట్ డిమాండింగ్ హీరోయిన్ శ్రీలీలకు బ్లాక్ బస్టర్ మాత్రం అందని ద్రాక్షగా మారిపోయింది. గత నాలుగేళ్లలో ధమాకా, భగవంత్ కేసరి మినహాయించి మిగిలినవన్నీ బాక్సాఫీస్ దగ్గర నష్టాలు తెచ్చినవే. స్కంద, ఆదికేశవ, ఎక్స్ ట్రాడినరి మ్యాన్, రాబిన్ హుడ్ ఒకదాన్ని మించి మరొకటి డిజాస్టర్ కొట్టినవి. గుంటూరు కారం ఏదో మహేష్ ఇమేజ్ వల్ల కమర్షియల్ గా ఓకే అనిపించుకుంది కానీ కంటెంట్ పరంగా అభిమానులు దాన్ని బెస్ట్ మూవీగా పరిగణించరు. శ్రీలీలకు దాని వల్ల కలిగిన ప్రధాన ప్రయోజనం కుర్చీ మడతపెట్టి పాటలో అదిరిపోయే స్టెప్పులతో మాస్ కు దగ్గర కావడం.తాజాగా జూనియర్ కూడా ఈ లిస్టులో చేరిపోయినట్టే. మొదటి మూడు రోజులు కొంచెం హడావిడి చేసినా తర్వాత నెమ్మదించింది. తెలుగు వెర్షన్ కోసం హీరో కిరిటీ చాలా ప్రమోషన్లు చేసుకున్నాడు. రివ్యూలలో కుర్రాడికి మంచి మార్కులు పడ్డాయి. డాన్సుల గురించి సోషల్ మీడియాలో మాట్లాడుకున్నారు. కానీ నటన, కంటెంట్ సెలక్షన్ మాత్రం ఇంకా చాలా ఇంప్రూవ్ కావాలి. కన్నడలో జూనియర్ కొంచెం పర్వాలేదనిపించుకున్నా మొన్న రిలీజైన యువరాజ్ కుమార్ ఎక్కా దెబ్బకి బాగా డౌన్ అయిపోయింది. ఇక 24 నుంచి హరిహర వీరమల్లు వీరంగం ఉంటుంది కాబట్టి జూనియర్ సెలవు తీసుకోవడం తప్ప వేరే ఆప్షన్ లేదు. శ్రీలీలకు పాత్ర పరంగా ప్రాధాన్యం దక్కకపోవడం మరో లోటని చెప్పాలి. ముఖ్యంగా వైరల్ వయ్యారి పాటలో డాన్స్ సంగతి పక్కనపెడితే కిరిటీతో కెమిస్ట్రీ కాస్త ఎక్కువయ్యిందంటూ ట్విట్టర్ లో విసుర్లు కనిపించాయి. ఇప్పుడు శ్రీలీల నుంచి వస్తున్న తర్వాతి సినిమా మాస్ జాతర. రవితేజ హిట్ సెంటిమెంట్ మరోసారి వర్కౌట్ అవుతుందేమో చూడాలి.

## విడాకుల బాటలో హన్సిక?



ఫిలిం సెలబ్రెటీల విడాకులు ఈ మధ్య మామూలు వార్తలైపోయాయి. పెళ్లయిన కొన్నేళ్లకే సెలబ్రెటీ జంటలు విడిపోతున్న విషయం తెలిసి ఫ్యాన్స్ ఫీలవుతున్నారు కానీ.. తర్వాత ఇది మామూలే కదా అని సర్దుకుపోతున్నారు. గత కొన్నేళ్లలో వివిధ ఇండస్ట్రీలకు చెందిన పదుల సంఖ్యలో జంటలు విడిపోయాయి. ఇప్పుడు ఒకప్పటి స్టార్ హీరోయిన్ హన్సిక విడాకుల గురించి వార్తలు మొదలయ్యాయి. ఆమె సోహైల్ కటూరియా అనే తన స్నేహితుడిని పెళ్లి చేసుకుని మూడేళ్లు కూడా కాలేదు. చాలా గ్రాండ్‌గా పెళ్లి చేసుకోవడమే కాదు.. ఆ తతంగాన్నంతా డాక్యుమెంటరీగా చిత్రీకరించి ఒక ఓటీటీ సంస్థకు ఇచ్చింది ఈ జంట. ఐతే రెండేళ్లకే వీళ్లిద్దరి మధ్య విభేదాలు వచ్చాయని.. కొన్ని నెలలుగా హన్సిక భర్తకు దూరంగా.. తల్లితో కలిసి విడిగా ఉంటోందని మీడియాలో ప్రచారం జరుగుతోంది. సోహైల్‌ది ఉమ్మడి కుటుంబం అని.. అక్కడ హన్సిక ఇమడలేకపోయిందని.. అందుకే భర్తకు దూరంగా తల్లితో కలిసి ఉంటోందని వార్తలు వస్తున్నాయి. హన్సిక, సోహైల్ విడాకులు కూడా తీసుకోబోతున్నారని రూమర్లు వినిపిస్తున్నాయి. ఐతే మీడియా వాళ్లు ఈ విషయమై హన్సికను వివరణ కోరే ప్రయత్నం చేయగా.. ఆమె అందుబాటులోకి రాలేదు. కానీ సోహైల్ మాత్రం ఈ ప్రచారాన్ని ఖండించాడు. తమ మధ్య అంతా బాగుందని తెలిపాడు. కానీ హన్సిక ఈ విషయాన్ని ధ్రువీకరించకపోవడంతో విడాకుల వార్తలు నిజమే అనుకుంటున్నారు జనం. హన్సిక పెళ్లి విషయంలో ఒక ట్విస్ట్ ఉంది. ఆమె పెళ్లాడింది తన ఫ్రెండ్ భర్తను కావడం గమనార్హం. సోహైల్ మొదటి భార్య.. హన్సికకు క్లోజ్ ఫ్రెండ్. సోహైల్ ఏమో హన్సిక సోదరుడికి స్నేహితుడు. మరి తన తొలి వివాహంలో ఏం సమస్యలు వచ్చాయో ఏమో.. భార్య నుంచి విడిపోయి హన్సికతో ప్రేమలో పడ్డాడు. ఇద్దరూ అంగరంగ వైభవంగా పెళ్లి చేసుకున్నారు. కానీ మూడేళ్లు తిరక్కుండానే వీళ్లిద్దరూ విడాకులు తీసుకుంటున్నట్లు ప్రచారం మొదలైంది. మరి ఇందులో ఎంత వరకు నిజముందో తెలియాలి.

## ల్యాగ్ ఉండాల్సిందే అంటున్న దృశ్యం దర్శకుడు



ఈ తరం ప్రేక్షకులకు ఓపిక చాలా తక్కువ. సినిమా రయ్యిన దూసుకెళ్లిపోవాలి. ఆరంభం నుంచే కథనం పరుగులు పెట్టాలి. ఏమాత్రం నెమ్మదించినా.. 'ల్యాగ్' అనేస్తారు. సినిమా నిడివి ఎక్కువ ఉన్నా.. 'ల్యాగ్' అనే కంప్లైంట్ వచ్చేస్తుంది. సోషల్ మీడియాలో బాగా పాపులర్ అయిపోయిన ఈ పదం విషయంలో మలయాళ స్టార్ డైరెక్టర్ జీతు జోసెఫ్ తనదైన శైలిలో సమాధానం ఇచ్చాడు. సినిమాకు 'ల్యాగ్' అనేది చాలా అవసరమని ఆయన వ్యాఖ్యానించడం విశేషం.మలయాళంలో 'దృశ్యం', 'దృశ్యం-2', 'నేరు'.. ఇలా అనేక బ్లాక్ బస్టర్ సినిమాలు అందించిన దర్శకుడు జీతు. ప్రస్తుతం ఆయన మోహన్ లాల్‌తో 'దృశ్యం-3' చేస్తున్నారు. తన సినిమాలు అని కాకుండా మొత్తంగా మలయాళ సినిమల్లో ల్యాగ్ గురించి కంప్లైంట్ చేసే వాళ్లకు ఆయన ఒక ఇంటర్వ్యూలో సమాధానం ఇచ్చాడు. ఏ కథా ఆరంభం నుంచే పరుగులు పెట్టదని.. ముందు కథకు ఒక పునాది పడడం.. క్యారెక్టర్లు ఎస్టాబ్లిష్ కావడం ఎంతో అవసరమైన విషయాలు అని జీతు అభిప్రాయపడ్డాడు. ప్రేక్షకులను ఒక మూడ్‌లోకి తీసుకెళ్లాలంటే కొంత సమయం పడుతుందని.. అలాంటపుడు ల్యాగ్ అనే ఫీలింగ్ తప్పకుండా వస్తుందని.. సినిమాకు ఈ 'ల్యాగ్' చాలా అవసరమని జీతు అన్నాడు. తన కొత్త సినిమా 'దృశ్యం-3'లో కూడా ఈ ల్యాగ్ ఉంటుందని.. దీనికి ప్రిపేరై ఉండాలని జీతు చెప్పడం విశేషం. దృశ్యం, దృశ్యం-2 సినిమాల్లో కూడా ప్రథమార్ధంలో ఒక దశ వరకు కథ నెమ్మదిగా సాగుతున్నట్లు అనిపిస్తుంది. కానీ తర్వాత కథలోని మలుపులు బయటికి వచ్చాక కథనం పరుగులు పెడుతుంది. ముందు మామూలుగా తోచిన సన్నివేశాలు కూడా తర్వాత భలేగా అనిపిస్తాయి. అదంతా జీతు స్క్రీన్ ప్లేలోని మ్యాజిక్. ఈ నేపథ్యంలోనే 'ల్యాగ్' అనే మాట ఓవర్ రేటెడ్ అంటూ తనదైన శైలిలో విశ్లేషించాడు జీతు.

## ఇద్దరు స్టార్ల 25ఏళ్ల ప్రస్థానాన్ని సెలబ్రేట్ చేస్తూ..



'వార్ 2' మూవీకి సంబంధించి 25వ నెం బర్‌కి ఓ ప్రత్యేకత ఉంది. భారతీయ సినీ ఇండస్ట్రీలో ఇద్దరు గొప్ప స్టార్స్ అయిన హృ తిక్ రోషన్, ఎన్టీఆర్‌లను ఒకే సినిమాలో నటింపజేసే అపూర్వ అవకాశాన్ని నిర్మాత ఆదిత్య చోప్రా సాధించారు. యశ్ రాజ్ ఫిలిమ్స్ రూపొందిస్తో న్న ప్రతిష్టాత్మక స్పై యూనివర్స్‌లో భాగంగా తెరకెక్కుతున్న 'వార్ 2'ను అయాన్ ముఖర్జీ దర్శక త్వం వహిస్తున్నారు. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ఇద్దరూ ఈ సంవత్సరం తమ సినీ ప్రయాణంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నారన్నది ఒక అద్భుతమైన విషయం. ఇది యాదృచ్ఛికంగా జరిగినప్పటికీ ఈ ప్రత్యేక సందర్భాన్ని సెలబ్రేట్ చేసుకోవటానికి యశ్ రాజ్ ఫిలిమ్స్ ఈ ఏడాది అత్యంత ప్రతిష్టాత్మకమైన సినిమా ఈ సినిమా ట్రైలర్‌ను జూలై 25న విడుదల చేస్తోంది. ఇండియన్ సినీ ఇండస్ట్రీకి హృతిక్ రోషన్, ఎన్టీఆర్ చేసి న గొప్ప సేవలను అభినందిస్తూ యశ్ రాజ్ ఫిలి మ్స్ వార్ 2 మూవీ ట్రైలర్ లాంచ్ ప్రకటన విడుదల చేసింది. 2025లో ఇం డియన్ సినీ ఇండస్ట్రీ కి చెందిన ఇద్దరు గొప్ప స్టార్స్, తమ సినీ ప్రయాణంలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నారు. ఇదొక లైఫ్ టైమ్ మూమెంట్స్. ఈ అరుదైన క్షణాలను గొప్పగా సెలబ్రేట్ చేసుకోవడానికి జూ లై 25న వార్2 ట్రైలర్ విడుదల చేస్తున్నట్లు యశ్‌రాజ్ ఫిలిమ్స్ తెలియజేస్తోంది. ఇద్దరు స్టార్స్ మ ధ్య జరిగే అద్భుత పోరాటం! జూలై 2ని మీ క్యాలెండర్‌లో ప్రత్యేకంగా మార్క్ చేసుకోండి" అని సంస్థ పేర్కొంది. వార్ 2 సినిమా హిందీ, తెలుగు, తమిళం భాషల్లో ఆగస్ట్ 14న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదలవుతుంది. ఇందులో కియారా అద్వానీ కథానాయికగా నటిస్తోంది.

## తిరుపతిలో ట్రైలర్ ఈవెంట్

యంగ్ స్టార్ విజయ్ దేవరకొండ నటిస్తున్న తాజా చిత్రం 'కింగ్‌డమ్' కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దర్శకుడు గౌతమ్ తిన్ననూరి తెరకెక్కిస్తున్న ఈ స్పై యాక్షన్ థ్రిల్లర్ చిత్రాన్ని జూలై 31న విడుదల చేస్తున్నారు. ఇక ఈ సినిమా ట్రైలర్‌ను మేకర్స్ ఎప్పుడెప్పుడు రిలీజ్ చేస్తారా అని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు. అయితే, ఈ ట్రైలర్‌ను జూలై 26న రిలీజ్ చేస్తున్నట్లు మేకర్స్ తాజాగా వెల్లడించారు. ఈ మేరకు ఓ పోస్టర్‌ను వారు రిలీజ్ చేశారు. ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌ను తిరుపతిలో నిర్వహించబోతున్నట్లు వారు అధికారికంగా ప్రకటించారు. తిరుపతి పట్టణంలోని నెహ్రూ స్టేడియంలో ఈ ఈవెంట్‌ను గ్రాండ్ స్కేల్‌లో నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నారు.దీంతో ఈ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ ఎలా జరగబోతుందా అనే ఆసక్తి నెలకొంది. కింగ్‌డమ్ ప్రమోషన్స్‌లో బ్లాక్‌బస్టర్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా భాగం కానున్నట్టుగా తెలిసింది. ఇక ఈ సినిమాలో విజయ్ దేవరకొండ పాత్ర ప్రేక్షకులను థ్రిల్ చేయడం ఖాయమని.. సత్యదేవ్ పాత్ర కూడా ప్రేక్షకులను ఆకట్టుకుంటుందని మేకర్స్ చెబుతున్నారు. భాగ్యశ్రీ బోర్సె హీరోయిన్‌గా నటిస్తున్న ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. 'కింగ్‌డమ్' చిత్రాన్ని శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్స్‌పై నాగవంశీ, సాయి సౌజన్య నిర్మిస్తున్నారు. కింగ్‌డమ్ ట్రైలర్ మీద మంచి అంచనాలు ఉన్నాయి. ట్రైలర్‌తో ఈ సినిమా మీద ఉన్న అంచనాలు మరింతగా పెరగనున్నాయి. కింగ్‌డమ్ ట్రైలర్ రిలీజ్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌లో వీరతిలకంతో ఉన్న విజయ్ దేవరకొండ స్టిల్ ఆసక్తి కలిగిస్తోంది.



# క్రీడలు



## 28బంతుల్లోనే సెంచరీ.. ఇంగ్లండ్ గడ్డపై చరిత్ర సృష్టించిన డీఎస్పీ..



భారత మహిళా క్రికెట్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ ఇంగ్లాండ్‌లో జరిగిన మూడో వన్డేలో కేవలం 28 బంతుల్లోనే సెంచరీ చేసి చరిత్ర సృష్టించింది. తన విమర్శకులకు బ్యాట్‌తో సమాధానం చెప్పిన ఆమె, ఇంగ్లాండ్ గడ్డపై మూడు వన్డే సెంచరీలు సాధించిన తొలి విదేశీ బ్యాటర్‌గా రికార్డు నెలకొల్పింది. ఇంగ్లాండ్ గడ్డపై భారత మహిళా క్రికెట్ జట్టు మరోసారి తమ సత్తాను నిరూపించుకుంది. ఈసారి ఈ అద్భుత ప్రదర్శన చేసింది ప్రజలు ముద్దుగా డీఎస్పీ అని పిలుచుకునే క్రీడాకారిణి. ఈమె పంజాబ్ పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్. ఆమె ఎవరో కాదు భారత మహిళా క్రికెట్ జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్. తన బ్యాట్‌తో ఆమె తుఫాన్‌ను సృష్టించి, మైదానంలో పరుగుల వర్షం కురిపించింది. ఇంగ్లాండ్ గడ్డపై భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ బ్యాట్ గర్జించడంతో స్టేడియం మొత్తం చప్పట్లతో మారుమోగిపోయింది. ఈ మెరుపు ఇన్నింగ్స్‌లో ఆమె కేవలం సెంచరీ సాధించడమే కాకుండా, తన విమర్శకులకు దీటైన సమాధానం ఇచ్చింది. సోషల్ మీడియాలో కొందరు ఆమెను రిటైర్ అవ్వమని మాట్లాడుకోవడం మొదలుపెట్టిన వారికి, ఈ ఒక్క అద్భుతమైన ఇన్నింగ్స్ అందరి నోళ్లు మూయించింది.హర్మన్‌ప్రీత్ సిరీస్‌లోని మూడో, కీలకమైన వన్డేలో కేవలం 82 బంతుల్లోనే 102 పరుగుల అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడింది. ఆమె 54 బంతుల్లోనే హాఫ్ సెంచరీని పూర్తి చేసుకున్న తర్వాత, కేవలం 28 బంతుల్లోనే దాన్ని సెంచరీగా మార్చడం అందరినీ ఆశ్చర్యపరిచింది. ఈ ఇన్నింగ్స్‌లో ఆమె బ్యాట్ నుంచి 14 ఫోర్లు వెల్లువెత్తాయి. వీటిలో 12 ఫోర్లు ఆఫ్ సైడ్ బంతులకే కొట్టింది. ఇది ఆమె బ్యాటింగ్ నైపుణ్యానికి నిదర్శనం. మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో మూడో వన్డే భారత జట్టుకు డూ ఆర్ డై లాంటి మ్యాచ్. మొదటి మ్యాచ్‌లో భారత్ గెలవగా, రెండో మ్యాచ్ ఇంగ్లాండ్ సొంతం చేసుకుంది. అలాంటి ఒత్తిడిలో హర్మన్‌ప్రీత్ తన కెప్టెన్ ఇన్నింగ్స్‌తో భారత్‌ను గెలిపించింది. ఆమె కెప్టెన్సీ ఇన్నింగ్స్ పుణ్యమా అని భారత్ 5 వికెట్ల నష్టానికి 318 పరుగులు చేసింది. ఈ భారీ లక్ష్యం ముందు ఇంగ్లాండ్ తలవంచక తప్పలేదు. ఈ విజయంతో పాటు, హర్మన్‌ప్రీత్ కౌర్ 266 రోజుల తర్వాత 50ం స్కోరు సాధించి, ఫామ్ లేమితో పోరాడుతున్న తన కెరీర్‌కు కొత్త ఊపునిచ్చింది. ఈ ఇన్నింగ్స్‌తో హర్మన్‌ప్రీత్ ఒక చారిత్రక రికార్డును కూడా సృష్టించింది. ఇంగ్లాండ్ గడ్డపై వన్డే క్రికెట్‌లో మూడు సెంచరీలు సాధించిన తొలి విదేశీ బ్యాట్స్‌మెన్ గా ఆమె నిలిచింది. ఆమె మొదటి సెంచరీ ఆస్ట్రేలియాపై 171 పరుగులు (నాటౌట్), రెండో సెంచరీ ఇంగ్లాండ్‌పై 143 పరుగులు (నాటౌట్), మూడో సెంచరీ 102 పరుగులతో ఇప్పుడు చేసింది. ఈ మూడు అద్భుతమైన సెంచరీలు ఆమెను విదేశీ గడ్డపై మ్యాచ్ విన్నర్ ప్లేయర్‌గా నిలిపాయి.

## గంభీర్ కొత్త రోల్..?



భారత్, ఇంగ్లాండ్‌ల మధ్య జరగనున్న నాలుగో టెస్ట్ ముందు టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సరదాగా గడుపుతూ కనిపించారు. సపోర్ట్ స్టాఫ్ నుంచి త్రోడౌన్ చేయడం నేర్చుకుంటూ గడిపారు. మంగళవారం వర్షం కారణంగా బయటి ప్రాక్టీస్ రద్దు కావడంతో ఇరు జట్లు ఇండోర్ నెట్స్‌లో సాధన చేశాయి. ఇండోర్ మ్యాటింగ్ పిచ్‌ను పూర్తిగా అనుకరించకపోయినా, కీలకమైన మ్యాచ్‌కు ముందు ఆటగాళ్లు తేలికపాటి ప్రాక్టీస్ సెషన్‌ను నిర్వహించారు. టీమిండియా ఆటగాళ్లు ఇండోర్ ప్రాక్టీస్ సెషన్‌కు హాజరు కాగా సాయి సుదర్శన్ మాత్రం పిచ్ మధ్యలో కప్పి ఉన్న కవర్ల పైన ప్రాక్టీస్ చేస్తూ కనిపించాడు. అతను ఒంటరిగా షాడో బ్యాటింగ్ చేస్తున్న వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది. ఇది అతని అంకితభావాన్ని చూపుతుంది. అక్యూవెదర్ ప్రకారం, ఉదయం పూట ఆకాశం మేఘావృతమై ఉంటుంది, కానీ వర్షం పడే అవకాశాలు కేవలం 19% మాత్రమే. మధ్యాహ్నం వర్షం పడే అవకాశాలు 65%కి పెరుగుతాయి, అప్పుడు కూడా ఆకాశం మేఘావృతమై ఉంటుంది. సాయంత్రానికి వర్షం పడే అవకాశం 48%కి తగ్గినా, భారీ మేఘాలు కమ్ముకుని ఉంటాయి. ఓల్డ్ ట్రాఫోర్డ్‌లో మేఘావృతమైన పరిస్థితులను సద్వినియోగం చేసుకోవడానికి టాస్ గెలిచిన జట్టు మొదట బౌలింగ్ ఎంచుకోవచ్చు.

## 41ఏళ్ల వయసులోనూ సూపర్ మ్యాన్ మాదిరి ఫీల్డింగ్..



వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025 లో సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ ఒక అద్భుతమైన రిలే క్యాచ్‌ను అందుకుని యూసుఫ్ పఠాన్‌ను అవుట్ చేశాడు. 41 ఏళ్ల వయసులోనూ అతని ఫీల్డింగ్ విన్యాసం, అలాగే 63 పరుగుల బ్యాటింగ్ హైలైట్‌గా నిలిచాయి. సౌతాఫ్రికా దిగ్గజం ఏబీ డివిలియర్స్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఆఫ్ లెజెండ్స్ 2025లో అద్భుతం చేశాడు. నార్తాంప్టన్‌లోని కౌంటీ గ్రౌండ్‌లో భారత్‌తో జరిగిన మ్యాచ్‌లో అతను సాధ్యం కాని రిలే క్యాచ్‌ను సాధ్యం చేసి చూపించాడు. మాజీ సౌతాఫ్రికా కెప్టెన్ బౌండరీ రోప్‌ను తాకకుండా నేర్పుగా స్లైడ్ చేసి, బంతిని దగ్గర్లో ఉన్న సారెల్ ఎర్వీ వైపు విసిరాడు. ఎర్వీ ఆ క్యాచ్‌ను సులభంగానే అందుకున్నాడు.ఈ సంఘటన ఇన్నింగ్స్ తొమ్మిదో ఓవర్‌లో జరిగింది. లెగ్ స్పిన్నర్ ఇమ్రాన్ తాహిర్ బౌలింగ్ వేస్తుండగా, యూసుఫ్ పఠాన్ వైడ్ లాంగ్-ఆన్ మీదుగా భారీ షాట్ కొట్టాడు. డివిలియర్స్ క్యాచ్ అందుకున్నప్పటికీ, తన వేగం బౌండరీ రోప్ దాటుతుందని గ్రహించాడు. అందుకే, అతను బంతిని దగ్గర్లో ఉన్న ఫీల్డర్ వైపు విసిరాడు. ఎర్వీ ఆ క్యాచ్‌ను అందుకోవడంతో తాహిర్‌కు వికెట్ లభించింది. ఈ అద్భుతమైన ఫీల్డింగ్ ప్రయత్నం వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. ఈ మ్యాచ్‌లో అంతకుముందు, 41 ఏళ్ల ఏబీ డివిలియర్స్ సౌతాఫ్రికా ఛాంపియన్స్ తరపున టాప్ స్కోరర్‌గా నిలిచాడు. అతను 30 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్సర్లతో 63 పరుగులు చేశాడు. ఓపెనర్లుగా వచ్చిన హాషిమ్ ఆమ్లా, జాక్వెస్ రూడోల్ఫ్ తమ జట్టుకు మంచి ఆరంభాన్ని ఇచ్చారు. 35 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఆమ్లా వేగంగా 24 పరుగులు చేయగా, రూడోల్ఫ్ 22 పరుగులు చేశాడు. అయితే, డివిలియర్స్ ఇన్నింగ్సే ప్రోటీస్‌కు అసలు ఊపునిచ్చింది. జేపీ డుమిని(16), వేన్ పార్నెల్(11), జేజే స్మట్స్(30) కూడా కీలకమైన చిన్న చిన్న భాగస్వామ్యాలు ఆడారు. దీంతో సౌతాఫ్రికా ఛాంపియన్స్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 208 పరుగులు సాధించింది. భారత్ తరపున యూసుఫ్ పఠాన్, పీయూష్ చావ్లా చెరో రెండు వికెట్లు తీశారు.

## ఐపీఎల్ సక్సెస్ సీక్రెట్ టెస్టుల్లో పని చేస్తుందా ?



శుభ్‌మన్ గిల్ అడిగినా నెట్స్‌లో ప్రాక్టీస్ చేయడానికి నిరాకరించిన సాయి సుదర్శన్, తన కొత్త ప్రాక్టీస్ పద్ధతిని అమలు చేస్తున్నాడు. ఐపీఎల్‌లో సక్సెస్ అయిన ఈ విధానం టెస్టుల్లోనూ పనిచేస్తుందా? కరుణ్ నాయర్ స్థానంలో సాయి నాలుగో టెస్టులో ఆడతాడా అనేది ఆసక్తికరంగా మారింది. మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ క్రికెట్ గ్రౌండ్‌లో మంగళవారం ప్రాక్టీస్ సెషన్‌లో ఒక ఆసక్తికర సంఘటన జరిగింది. శుభ్‌మన్ గిల్, సాయి సుదర్శన్ పక్కగా వెళ్తూ నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తావా? అని అడిగాడు. సిరీస్‌లో జట్టు 1-2తో వెనుకబడి ఉన్నప్పుడు తర్వాతి మ్యాచ్ గెలవడం అత్యవసరం అయినప్పుడు కెప్టెన్ వచ్చి నెట్స్‌లో బ్యాటింగ్ చేయమని అడిగితే సాధారణంగా ఏ ఆటగాడైనా అవుననే చెబుతాడు. కానీ, సాయి సుదర్శన్ మాత్రం అందుకు నిరాకరించాడు. అయితే, శుభ్‌మన్ గిల్ అస్సలు కోపగించుకోలేదు. ఎందుకంటే, మ్యాచ్‌కు ఒక రోజు ముందు సాయి సుదర్శన్ నెట్స్‌లో బ్యాటింగ్ చేయడనే విషయం గిల్‌కు తెలుసు. ఈ ఏడాది జరిగిన ఐపీఎల్ సందర్భంగా అతను మ్యాచ్‌కు ఒక రోజు ముందు నెట్స్‌లో బ్యాటింగ్ చేయడం మానేశాడు. ఐపీఎల్‌లో కూడా గిల్ అతనికి కెప్టెన్ కాబట్టి, ఈ విషయం గిల్‌కు బాగా తెలుసు. ఐపీఎల్ 2024 సమయంలో మైదానంలో ఎక్కువ సమయం బ్యాటింగ్ చేయడం వల్ల సాయి సుదర్శన్ అలసిపోయినట్లు భావించాడు. గుజరాత్ టైటాన్స్ కోచ్‌లు ఈ విషయాన్ని గమనించి, మ్యాచ్‌కు ఒక రోజు ముందు విశ్రాంతి తీసుకోవాలని అతనికి సలహా ఇచ్చారు. ఐపీఎల్ 2025లో సాయి సుదర్శన్ తన ప్రాక్టీస్ ప్లాన్‌ను మార్చుకున్నాడు. అతను మ్యాచ్‌కు రెండు రోజుల ముందు గంటల తరబడి నెట్స్‌లో బ్యాటింగ్ చేస్తూ, ప్రాక్టీస్ చేస్తూ, చెమట పట్టేలా కష్టపడేవాడు. కానీ మ్యాచ్‌కు ఒక రోజు ముందు విశ్రాంతి తీసుకునేవాడు. అతన్ని ఒక రోజు ముందు హోటల్‌లోనే ఉండమని చెప్పినప్పటికీ, అతను అలా చేయడానికి నిరాకరించి జట్టుతో పాటు మైదానానికి వెళ్ళేవాడు. అయితే, ఆ రోజు అతను కేవలం తేలికపాటి జాగింగ్, స్ట్రెచింగ్ మాత్రమే చేసేవాడు. దీని ఫలితం సానుకూలంగా వచ్చింది. ఐపీఎల్ 2025లో అతను అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. కేవలం మ్యాచ్‌కు ఒక రోజు ముందు ప్రాక్టీస్ చేయకపోవడం వల్లనే ప్లేయింగ్ ఎలెవన్‌లో అతని స్థానం ఖాయమైందని చెప్పలేం. అయితే, మంగళవారం అతను పిచ్‌ను పరిశీలించాడు. షాడో ప్రాక్టీస్ కూడా చేశాడు. ఒకసారి పిచ్ కవర్లతో ఉన్నప్పుడు మరోసారి మంచి ఎండ ఉన్నప్పుడు ఇలా అతను రెండుసార్లు పిచ్‌పైకి వెళ్లి షాడో నాకింగ్ చేశాడు.. దీని బట్టి చూస్తే, అతను ప్లేయింగ్ ఎలెవన్‌లోకి తిరిగి వచ్చే అవకాశం ఉందని భావిస్తున్నారు. సాయి హెడింగ్లీలో జరిగిన మొదటి టెస్టులో అరంగేట్రం చేశాడు. మొదటి ఇన్నింగ్స్‌లో పరుగులేమీ చేయకుండానే అవుటయ్యాడు. రెండో ఇన్నింగ్స్‌లో కేవలం 30 పరుగులు మాత్రమే చేశాడు. మూడో నంబర్‌లో ఆడుతూ అతను ఫెయిల్ అయ్యాడు. దీంతో జట్టులో స్థానం కోల్పోయాడు. అతని స్థానంలో కరుణ్ నాయర్ మూడో నంబర్‌లో బ్యాటింగ్ చేశాడు, కానీ అతను కూడా నిరాశపరిచాడు.

## నాలుగో టెస్ట్.. పిచ్ ఎలా ఉంటుందంటే ?




నేటి నుంచి మాంచెస్టర్‌లోని ఓల్డ్ ట్రాఫోర్డ్ క్రికెట్ గ్రౌండ్‌లో భారత్, ఇంగ్లాండ్‌ల మధ్య నాలుగో టెస్టు ప్రారంభం కానుంది. గాయాల బెడదతో సతమతమవుతున్న టీమిండియాకు వాతావరణం కూడా మరో సమస్యగా మారింది. ఈ మ్యాచ్‌ను భారత్ తప్పక గెలవాలి, ఎందుకంటే ఒకవేళ ఇంగ్లాండ్ గెలిస్తే సిరీస్ గెలుస్తుంది, ఒకవేళ మ్యాచ్ డ్రా అయితే, భారత్ ఐదవ టెస్టు గెలిచినా సిరీస్‌ను సమం మాత్రమే చేయగలదు. మరి మొదటి రోజు వాతావరణం ఎలా ఉంటుంది. అది పిచ్‌పై ఎలాంటి ప్రభావం చూపుతుంది. అక్యువెదర్ ప్రకారం.. ఈరోజు మాంచెస్టర్‌లో వర్షం పడే అవకాశం ఉంది. స్థానిక సమయం ప్రకారం మ్యాచ్ ఉదయం 11 గంటలకు (భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 3:30 గంటలకు) ప్రారంభమవుతుంది. ఈ సమయంలో వర్షం పడే అవకాశం తక్కువగా ఉన్నా, ఆకాశం మేఘావృతమై ఉంటుంది. రెండో సెషన్‌లో తేలికపాటి జల్లులు పడవచ్చు, అయితే మూడో సెషన్‌లో వర్షం పడే అవకాశం 15 శాతం వరకు ఉందని అంచనా. రోజంతా ఉష్ణోగ్రత 19 నుంచి 20 డిగ్రీల సెల్సియస్ వరకు ఉంటుంది. పిచ్‌లో తేమ, మేఘావృతమైన వాతావరణం కారణంగా ఓల్డ్ ట్రాఫోర్డ్ క్రికెట్ గ్రౌండ్‌లో మొదట్లో ఫాస్ట్ బౌలర్లకు సహాయం లభిస్తుంది. తేమ వల్ల బౌలర్లకు స్వింగ్ లభించవచ్చు, దీని వల్ల ప్రారంభంలో బ్యాట్స్‌మెన్‌లకు పరిస్థితులు సవాలుగా ఉంటాయి. అయితే, ఓల్డ్ ట్రాఫోర్డ్ పిచ్ సమయంతో పాటు ఆరిపోతుంది. ఇక్కడ పిచ్‌ను త్వరగా ఆరబెట్టడానికి మంచి టెక్నాలజీ ఉంది. ఈ నివేదికలో ఇంగ్లాండ్ మాజీ కెప్టెన్ మైక్ అథర్టన్?ను ఉటంకిస్తూ, భారత స్పిన్నర్ కులదీప్ యాదవ్ ఈ పరిస్థితుల్లో కీలక పాత్ర పోషించవచ్చని పేర్కొన్నారు. నితీష్ కుమార్ రెడ్డి స్థానంలో శార్దూల్ ఠాకూర్?ను ప్లేయింగ్ ఎలెవన్‌లో చేర్చుకోవచ్చని కూడా ప్రస్తావించారు. వాతావరణం, పిచ్ నివేదికను చూస్తే.. ఈరోజు బెన్ స్టోక్స్ లేదా శుభ్‌మన్ గిల్ లలో టాస్ గెలిచిన కెప్టెన్ మొదట బౌలింగ్ ఎంచుకునే అవకాశం ఉంది. సిరీస్‌లో భారత్ 1-2తో వెనుకబడి ఉంది. ఇంగ్లాండ్ మొదటి, మూడవ టెస్టుల్లో గెలిచింది. ఇప్పటివరకు జరిగిన మూడు టెస్టుల్లోనూ ఇంగ్లాండే టాస్ గెలిచింది. మాంచెస్టర్‌లో భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ టెస్ట్ రికార్డులను పరిశీలిస్తే.. రెండు జట్ల మధ్య 9 మ్యాచులు జరిగాయి. ఇందులో 4 ఇంగ్లండ్ జట్టు గెలిచింది. మిగిలిన 5 మ్యాచులు డ్రాగా ముగిశాయి. భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ నాలుగో టెస్టు ప్రత్యక్ష ప్రసారం సోనీ స్పోర్ట్స్ నెట్‌వర్క్ ఛానెల్‌లలో ఉంటుంది. లైవ్ స్ట్రీమింగ్ జియోహాట్‌స్టార్ యాప్, వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంటుంది.

### ఆ విషయంలో కామన్‌సెన్స్‌తో ఆలోచించాలి

మాంచెస్టర్ వేదికగా భారత్‌తో నాలుగో టెస్ట్ ఆడేందుకు ఇంగ్లండ్ సిద్ధమైంది. ఇప్పటికే 2-1 తేడాతో సిరీస్‌లో లీడ్‌లో ఉన్న ఇంగ్లండ్.. ఈ మ్యాచ్‌లోనూ గెలిచి సిరీస్‌ని కైవసం చేసుకోవాలని భావిస్తోంది. అయితే ఈ మ్యాచ్‌కి ముందు ఇంగ్లండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ పలు కీలక వ్యాఖ్యలు చేశాడు. ముఖ్యంగా లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో తమ జట్టుకు స్లో ఓవర్ రేటుపై జరిమానా విధించినందుకు అతడు ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఓవర్ రేటు విషయంలో తనకు ఆందోళన లేదని చెప్పిన స్టోక్స్.. అది తమ జట్టు కావాలని చేసింది అనడాన్ని తప్పుబట్టాడు. "ఇక్కడి పిచ్‌లపై బౌలింగ్ ఎంత కష్టంగా ఉంటుందో తెలుసుకోవాల్సిన అవసరం ఉంది. ఆసియాలో ఉన్నట్లుగా ఇక్కడి పిచ్‌లు ఉండవు. అక్కడ స్పిన్నర్లే ఎక్కువ బౌలింగ్ చేస్తారు. కానీ, ఇక్కడ, న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలో ఎక్కువగా సీమ్ బౌలింగ్‌కి ప్రాధాన్యత ఉంటుంది. స్పిన్నర్లు ఎక్కువ సమయం తీసుకుంటారు. కాబట్టి, ఆసియాలో ఉన్నట్లు ఇక్కడ రూల్స్ పెట్టడం కరెక్ట్ కాదు. స్లో ఓవర్ రేటు గురించి కాస్త కామన్‌సెన్స్‌తో ఆలోచించాలి. కాంటినెంటల్ నిబంధనలు బట్టి మార్పులు తీసుకురావాలి. బషీర్‌కి గాయం కావడంతో మేము లార్డ్స్‌తో త్వరగా ఓవర్లను పూర్తి చేయలేకపోయాము" అని బెన్ స్టోక్స్ వివరించాడు. ఇక స్లెడ్జింగ్ గురించి స్టోక్స్ మాట్లాడుతూ.. భారత్-ఇంగ్లండ్ రెండు పోటాపోటీగా ఆడుతున్నాయని.. ఇలాంటి పరిస్థితుల్లో తాము స్లెడ్జింగ్ చేయాలని అనుకోవడం లేదని అన్నాడు. కానీ, ప్రత్యర్థి జట్టు ఘర్షణకు దిగితే మాత్రం ఊరుకోమని హెచ్చరించాడు. నాలుగో టెస్ట్‌కి మంచి బ్రేక్ దొరికిందని.. హాయిగా విశ్రాంతి తీసుకున్నానని అన్నాడు. ఇప్పుడు ఈ బ్రేక్‌తో మ్యాచ్‌కు ఉత్సాహంగా సిద్ధమవుతామని వెల్లడించాడు.




# ఆరోగ్యం



## రాత్రిపూట నోరు ఎండిపోతుందా?



చాలా సార్లు, నిద్రలో నోటిలో పొడిబారడం, జిగటగా అనిపించడం జరుగుతుంది.. ఇది కేవలం డీహైడ్రేషన్ వల్ల మాత్రమే కాదు. ఈ నిరంతర సమస్య అనేక తీవ్రమైన వ్యాధులను కూడా సూచిస్తుంది. రాత్రిపూట నోరు ఎండిపోవడాన్ని వైద్య భాషలో జిరోస్టోమియా అంటారు.. లాలాజల ఉత్పత్తి తగ్గి నోటిలో జిగురు ఏర్పడినప్పుడు ఇది జరుగుతుంది. నిద్రలో, మన శరీరం సాధారణం కంటే తక్కువ లాలాజలాన్ని ఉత్పత్తి చేస్తుంది.. కానీ ఈ సమస్య కొనసాగితే, అది సమస్యను మరింత పెంచుతుంది. దీనికి శరీరంలో సరిగా నీరు లేకపోవడం, నోరు తెరిచి నిద్రపోవడం, కాఫీ లేదా ఆల్కహాల్ అధికంగా తీసుకోవడం.. కొన్ని మందుల దుష్ప్రభావాలు, హార్మోన్ల మార్పులు వంటి అనేక కారణాలు ఉండవచ్చు. ఎక్కువసేపు నోరు ఎండిపోవడం వల్ల దంతక్షయం, నోటి పూతలు, దుర్వాసన వంటి సమస్యలు వస్తాయి. అందువల్ల, దాని వెనుక ఉన్న కారణాన్ని అర్థం చేసుకోవడం.. సకాలంలో చికిత్స పొందడం చాలా ముఖ్యం. రాత్రిపూట తరచుగా నోరు ఎండిపోవడంతో పాటు ఇతర లక్షణాలు కూడా కనిపించవచ్చు. ఇందులో నాలుకపై మంట లేదా గరుకుగా అనిపించడం, మాట్లాడటం.. మింగడంలో ఇబ్బంది, పెదవులు పగిలిపోవడం, నోటి నుంచి దుర్వాసన వంటివి ఉంటాయి. కొన్నిసార్లు రుచిని అనుభవించే సామర్థ్యం కూడా తగ్గిపోతుంది. లాలాజలం బ్యాక్టీరియాను తొలగించడానికి పనిచేస్తుంది కాబట్టి, నోరు నిరంతరం పొడిబారడం దంతాలు, చిగుళ్ళలో ఇన్ఫెక్షన్ ప్రమాదాన్ని పెంచుతుంది. గొంతు నొప్పి, అధిక దాహం, నిద్రలో తరచుగా మేల్కొనడం కూడా దాని ఇతర లక్షణాలు.. ఈ లక్షణాలు ఎక్కువ కాలం కొనసాగితే, అది తీవ్రమైన సమస్యకు సంకేతం కావచ్చు. రాత్రిపూట నోరు పొడిబారడం ఏ వ్యాధులను సూచిస్తుంది? రాత్రిపూట నోరు ఎండిపోవడం అనేక వ్యాధులకు సంకేతం కావచ్చు.. డయాబెటిస్ దీనికి ఒక సాధారణ కారణం.. దీనిలో రక్తంలో చక్కెర స్థాయి పెరగడం వల్ల శరీరంలో నీటి లోపం ఏర్పడుతుంది. థైరాయిడ్ సమస్యలలో లాలాజలం ఉత్పత్తి కూడా తగ్గుతుంది. స్లీప్ అప్నియాతో బాధపడేవారు తరచుగా నోరు తెరిచి నిద్రపోతారు.. ఇది ఈ సమస్యను మరింత పెంచుతుంది. స్జోగ్రెన్స్ సిండ్రోమ్ వంటి ఆటో ఇమ్యూన్ వ్యాధులలో, లాలాజల గ్రంథులు ప్రభావితమవుతాయి. ఇది నోరు పొడిబారడానికి కారణమవుతుంది. వీటితో పాటు, డీహైడ్రేషన్, శ్వాసకోశ అలెర్జీలు లేదా ఇన్ఫెక్షన్లు, యాంటిహిస్టామైన్లు, యాంటిడిప్రెసెంట్స్, రక్తపోటు మందులు వంటి కొన్ని దీర్ఘకాలిక మందులు కూడా ఈ సమస్యకు కారణమవుతాయి.

## రోజుకొక్కటి తిన్నా రోగాలన్నీ పరార్!



ఆరోగ్యానికి మేలు చేసే మొక్కల్లో వాము ఆకు మొక్క ఒకటి. వాము ఆకుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. దీనిని సాంబార్ సోప్పు, సాంబార్ బల్లి, సాంబ్రాణి ఏలే, కర్పూరవల్లి వంటి వివిధ పేర్లతో పిలుస్తారు. దీని ఆకులు లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. ప్రకృతిలో ఆరోగ్యానికి మేలు చేసే అనేక ఔషధ మొక్కలు, మూలికలు ఉన్నాయి. అయితే మనం వాటిపై అంతగా శ్రద్ధ చూపకుండా నిర్లక్ష్యం చేస్తుంటాం. ఇటువంటి ఆరోగ్యానికి మేలు చేసే మొక్కల్లో వాము ఆకు మొక్క ఒకటి. వాము ఆకుల్లో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. దీనిని సాంబార్ సోప్పు, సాంబార్ బల్లి, సాంబ్రాణి ఏలే, కర్పూరవల్లి వంటి వివిధ పేర్లతో పిలుస్తారు. దీని ఆకులు లెక్కలేనన్ని ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటాయి. ఇందులో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ప్రోటీన్లు, శరీరానికి చాలా ప్రయోజనకరమైన పలు రకాల ఖనిజాలు కూడా ఉన్నాయి. ఈ ఆకులు జలుబు, దగ్గు వంటి కాలానుగుణ సమస్యల నుంచి ఉపశమనం కలిగించడంలో సహాయపడతాయి. అందుకే చాలా మంది దీన్ని ఇంటి పెరట్లో పెంచుకుంటూ ఉంటారు. ఈ ఆకులను ఆయుర్వేద మందులలోనూ ఉపయోగిస్తారు. వాకు ఆకు బరువు తగ్గడానికి సహాయపడుతుంది. దీని వినియోగం కొవ్వును కరిగించడంలో సహాయపడుతుంది. వాము ఆకులను క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల కళ్ళ ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఈ ఆకు తినడం వల్ల రోగనిరోధక శక్తి పెరగడమే కాకుండా కీళ్ల నొప్పులు, వాపులు తగ్గుతాయి. రోజూ రెండు పెద్ద ఆకులను నమిలి తినడం వల్ల శరీర జీవక్రియ రేటు పెరుగుతుంది. వాము ఆకులను తేనె, వెనిగర్ తో కలిపి క్రమం తప్పకుండా తీసుకోవడం వల్ల శరీరం నుంచి విషాన్ని బయటకు పంపడానికి సహాయపడుతుంది. ఈ ఆకులను తినడం వల్ల కిడ్నీలో రాళ్ల సమస్యలు కూడా తగ్గుతాయని చెబుతారు. వీటిలో యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరంలోని ఫ్రీ రాడికల్స్‌ను సమతుల్యం చేస్తాయి. ఐరన్ లోపం ఉన్నవారు వాము ఆకులను తినవచ్చు. ఇది రక్తహీనతను నయం చేయడంలో సహాయపడుతుంది.వాము ఆకులు స్త్రీల ఋతు సమస్యలను తగ్గించడంలో సహాయపడతాయి. కానీ అధికంగా తినకూడదు.వాము ఆకులు యాంటీ బాక్టీరియల్ లక్షణాలను కలిగి ఉంటాయి. ఇవి నోటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. ఈ ఆకులను నమలడం వల్ల నోటిలోని బ్యాక్టీరియా తగ్గుతుంది. ఇవి కావిటీస్, దుర్వాసన, ఇతర నోటి ఇన్ఫెక్షన్ల ప్రమాదాన్ని తగ్గిస్తాయని నిపుణులు అంటున్నారు. డాండెలైన్ ఆకులలో విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లు, ప్రోటీన్లు, ఇతర ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి చాలా ప్రయోజనకరంగా ఉంటాయి. జలుబు, దగ్గు వంటి కాలానుగుణ సమస్యల నుంచి ఉపశమనం పొందడంలో ఇవి సహాయపడతాయి.

## మునగాకు నీరు తాగడం వల్ల ఇన్ని లాభాలా..?

మునగాకు దాని సూక్ష్మపోషకాల కారణంగా ఆహారంగా, ఔషధంగా రెండు రకాలుగా పురాతన కాలం నుండి ఉపయోగించబడుతోంది. ఉదయాన్నే పరగడుపున మునగాకు టీ తీసుకుంటే శరీరంలోని వివిధ వ్యాధులు, పోషక లోపాలను తొలగించడానికి బెస్ట్ మెడిసిన్‌లా ఉపయోగపడుతుందని ఆయుర్వేద ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. మునగాకు నీరు జీవక్రియను మెరుగుపరుస్తుంది. తినాలన్న కోరికను తగ్గించడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. డయాబెటిక్ రోగులకు, ప్రీ డయాబెటిక్ లక్షణాలను ఎదుర్కొంటున్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. మునగాకులో పోషకాలు సమృద్ధిగా ఉంటాయి.మునగాకులో అవసరమైన విటమిన్లు (ఎ, సి, ఇ), ఖనిజాలు (కాల్షియం, పొటాషియం, ఇనుము) యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. దీనిలోని యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు నొప్పులను తగ్గిస్తాయి. ఇది ఎముక సాంద్రత, బోలు ఎముకల వ్యాధి నివారణకు ముఖ్యమైన పోషకాలను అందిస్తుంది. మునగాకులోని నేచురల్ డిటాక్సిఫైయింగ్ గుణాలు కాలేయం, మూత్రపిండాల పనితీరుకు సహాయపడతాయి. శరీరాన్ని నిర్విషీకరణ చేస్తాయి. శక్తి స్థాయిలను పెంచుతాయి. థైరాయిడ్‌ను రెగ్యులేట్ చేసే న్యాచురల్ మెడిసిన్ మునగాకు. మునగాకు నీరు జీవక్రియను మెరుగుపరుస్తుంది. తినాలన్న కోరికను తగ్గించడం ద్వారా బరువు తగ్గడానికి సహాయపడుతుంది. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రిస్తుంది. డయాబెటిక్ రోగులకు, ప్రీ డయాబెటిక్ లక్షణాలను ఎదుర్కొంటున్నవారికి ప్రయోజనకరంగా ఉంటుంది. విటమిన్ ఇ, ఇనుము సమృద్ధిగా ఉన్న మునగాకు ఆరోగ్యకరమైన చర్మాన్ని అందిస్తుంది. మొటిమలను తగ్గిస్తుంది,. జుట్టు పెరుగుదలను ప్రేరేపిస్తుంది. ఐరన్ స్థాయిలను మెరుగుపరచడం ద్వారా రక్తహీనత చికిత్సకు సహాయపడుతుంది. చెడు కొలెస్ట్రాల్ పెరిగినప్పుడు శరీరంలో వివిధ సమస్యలు తలెత్తడం ప్రారంభిస్తాయి. కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుకోవడం చాలా ముఖ్యం. పాల నుంచి లభించే క్యాల్షియం, పెరుగు నుంచి పొందే ప్రోటీన్లను మునగాకు నుంచి పొందవచ్చు


## హెల్త్ అలర్ట్..

## నాలుకపై తెల్లగా ఉందా..?



ఉదయం లేవగానే మీ నాలుకపై తెల్లటి పొర కనిపిస్తే.. దీన్ని మామూలుగా తీసుకోవద్దు. ఇది చిన్న సమస్యలా అనిపించినా.. కొన్నిసార్లు మీ శరీరంలో ఉన్న లోపాలకు ఇది ఓ సంకేతం కావచ్చు. ప్రతి ఉదయం మీ నాలుకపై తెల్లటి పొర కనిపిస్తే.. తేలిగ్గా తీసుకోవద్దు. ఇది శరీరంలో హానికర పదార్థాలు పేరుకుపోయిన సంకేతం కావచ్చు. కొన్నిసార్లు ఇతర ఆరోగ్య సమస్యలు కూడా దీనికి కారణం అవుతాయి. నిజమైన కారణం తెలుసుకుని వెంటనే డాక్టర్ సలహా తీసుకోవడం ముఖ్యం. నాలుకను రోజూ క్లీన్ చేసుకోవడం.. బాడీని హైడ్రేట్ గా ఉంచేలా తగినన్ని నీళ్ళు తాగడం చాలా అవసరం. ఉదయాన్నే నాలుకపై తెల్లటి పొర కనిపించడం ఓ హెల్త్ ఇష్యూకి సంకేతం. ముఖ్యంగా జీర్ణ సమస్యలు, డీహైడ్రేషన్, నోటి శుభ్రత లోపించడం, రోగనిరోధక శక్తి తగ్గడం లేదా ఫంగస్ ఇన్ఫెక్షన్ వల్ల ఇది రావచ్చు. బాడీలో మలినాలు బయటకు వెళ్లకపోతే.. నోరు పొడిబారితే బ్యాక్టీరియా, ఫంగస్ పెరుగుతాయి. దీని ప్రభావం నాలుకపై తెల్ల పొరలా కనిపిస్తుంది. ఇది నిరంతరం ఉంటే వైద్యుడిని సంప్రదించడం మంచిది. నాలుకపై తెల్లటి పొర రావడానికి గల ప్రధాన కారణాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. తిన్న ఫుడ్ సరిగా జీర్ణం కాకపోతే.. కడుపులో గ్యాస్, మలబద్ధకం వంటి ప్రాబ్లమ్స్ ఉంటే నాలుకపై తెల్లటి పొర వస్తుంది. ముఖ్యంగా లివర్ సరిగా పనిచేయకపోతే.. బాడీలో ఆహార అవశేషాలు పేరుకుపోతే ఈ లక్షణం బయటపడుతుంది. శరీరంలో సరిపడా నీరు లేకపోతే నోరు ఎండిపోతుంది. దాంతో బ్యాక్టీరియాలు పెరిగి నాలుకపై తెల్లటి పొరను క్రియేట్ చేస్తాయి. వేసవిలో ఎక్కువగా కాఫీ, టీ తీసుకునే వారిలో ఇది కామన్ ప్రాబ్లమ్. నాలుకపై ఏర్పడే తెల్లటి పొర ఓరల్ థ్రష్ అనే ఫంగల్ ఇన్ఫెక్షన్ వల్ల కూడా రావచ్చు. డయాబెటిస్ ఉన్నవారికి, పెద్ద వయస్సు కలిగిన వ్యక్తులు, ఎక్కువకాలం యాంటీబయాటిక్స్ వాడేవారికి ఇది తరచుగా కనిపిస్తుంది. నాలుకపై తెల్లటి లేదా కొద్దిగా పసుపు రంగు పొరతో పాటు మంట, నొప్పి కూడా ఉండవచ్చు. మీ బాడీలో ఇమ్యూన్ సిస్టమ్ వీక్‌గా ఉంటే వైరస్‌లు, బ్యాక్టీరియాలు, ఫంగస్‌లు ఈజీగా పెరుగుతాయి. దీని ప్రభావం నాలుకపై తెల్లటి పొర రూపంలో స్పష్టంగా కనిపిస్తుంది. ఇది బాడీ ఇన్ఫెక్షన్లను ఎదుర్కోవడంలో ఫెయిల్ అవుతుందన్న సంకేతం. చాలా మంది పళ్లను శుభ్రం చేసుకుంటారు కానీ నాలుకను క్లీన్ చేయడం మర్చిపోతారు. ప్రాపర్ హైజీన్ లేకపోతే నాలుకపై ఫుడ్ పార్టికల్స్, బ్యాక్టీరియా పేరుకుపోయి తెల్ల పొరను క్రియేట్ చేస్తాయి. దీని వల్ల దుర్వాసన కూడా రావచ్చు. నాలుకపై తెల్లటి పొర తరచుగా కనిపించడం మామూలు విషయం కాదు. ఇది బాడీ లోపల ఉన్న సమస్యలకు సంకేతం కావచ్చు. ఆలస్యం చేయకుండా డాక్టర్లను కలిసి ప్రాపర్ చెకప్ చేయించుకోవడం ద్వారా హెల్త్ ని మెరుగుపరచుకోవచ్చు. అలాగే సరిపడా నీరు తాగడం, నాలుకను రోజూ శుభ్రంగా ఉంచడం ఆరోగ్యానికి మంచిది.

## వేడి వేడిగా ఉన్న ఆహారం తింటున్నారా..!



చాలా వేడి వేడిగా ఉండే ఫుడ్ తినడం ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా వేడి వేడి రైస్ లేదా ఇతర ఆహారపదార్థాలు తింటుంటారు. మరీ ముఖ్యంగా వర్షాకాంలో ఎక్కువ మంది వేడి వేడి ఆహారం తినడానికే ఎక్కవ మక్కువ చూపిస్తారు. కానీ ఇలా వేడి ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి అస్సలే మంచిది కాదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. చాలా వేడి వేడిగా ఉండే ఫుడ్ తినడం ఎవరికి ఇష్టం ఉండదు చెప్పండి. చాలా మంది ఎంతో ఇష్టంగా వేడి వేడి రైస్ లేదా ఇతర ఆహారపదార్థాలు తింటుంటారు. మరీ ముఖ్యంగా వర్షాకాంలో ఎక్కువ మంది వేడి వేడి ఆహారం తినడానికే ఎక్కవ మక్కువ చూపిస్తారు. కానీ ఇలా వేడి ఆహారం తీసుకోవడం ఆరోగ్యానికి అస్సలే మంచిది కాదు అని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ఇప్పుడు మనం దాని గురించే తెలుసుకుందాం. 65 డిగ్రీల కంటె ఎక్కువ ఉష్ణోగ్రత ఉన్న ఆహార పదార్థాలు లేదా పానీయాలు తీసుకోవడం వలన అనేక సమస్యలు ఎదురు అవుతాయంట. మరీ ముఖ్యంగా అన్న వాహికలోని సన్నని పొర కాలిపోతుందంట. దీని వలన భవిష్యత్తులో అనేక సమస్యలు ఏర్పడే ప్రమాదం ఉంది. అందుకే ఎట్టి పరిస్థితుల్లో అతిగా వేడి ఉండే ఆహారాలు తీసుకోకూడదంటున్నారు ఆరోగ్య నిపుణులు. అదే విధంగా కొన్ని సార్లు వేడి వేడి ఆహారం లేదా టీ, కాఫీ వంటి డ్రింక్స్ తాగుతున్నప్పుడు నాలుక లేదా కడుపులో వేడిగా, కాలి నట్లుగా అనిపిస్తుంది. ఇలాంటి సమయంలో మరోసారి అస్సలే వేడి ఫుడ్ తీసుకోకూడదంట. దీని వలన కడుపులో మంట కణజాలంలో మార్పులు సంభవించి, క్యాన్సర్‌కు దారితీసే ప్రమాదం ఉన్నదంట. కొన్ని సార్లు వేడి వేడి అన్నం తినాలంటే ఇబ్బంది ఏర్పడుతుంది. ముఖ్యంగా నాలుక చాలా సున్నితంగా కాలినట్లు అనిపించడంతో ఆహారం తీసుకోవడం కష్టమవుతుంది. అయితే అలాంటి సందర్భాల్లో వేడి వేడి అన్నం అస్సలే తీసుకోకూడదంట. ఇది మీ శరీరానికి ఒక హెచ్చిరికగా భావించాలంట. లేకపోతే అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందంట. అలాగే చాలా మందికి ధూమపానం, మద్యపానం చేయడం అలవాటు ఉంటుంది. అయితే అలాంటి వారు అస్సలే వేడి వేడి ఆహారం తీసుకోకూడదంట. దీని వలన నోటిలోని శ్లేష్మ పొర పొగాకు వలన ప్రభావితం అవుతుంది. అటువంటి సమయంలో వేడి వేడి ఆహారం తీసుకోవడం వలన సమస్య మరింత ఎక్కువ అయ్యి నోటి క్యాన్సర్ వచ్చే ఛాన్స్ ఉంటుందంట.

## ఇలా నానపెట్టిన నీరు తాగితే..
## అద్భుత ఆరోగ్య ప్రయోజనాలు..!

గుమ్మడి.. ఒకప్పుడు కేవలం దిష్టి కోసం మాత్రమే వాడే గుమ్మడికాయ ఇప్పుడు మంచి పోషకాహారంగా ప్రసిద్ధికెక్కింది. గుమ్మడికాయ జ్యూస్‌లు, వడియాలు, కూరగా కూడా చేసుకుని తింటున్నారు చాలా మంది. అలాగే, గుమ్మడికాయ గింజలు కూడా ఎక్కువ మంది ఆహారంలో భాగంగా తీసుకుంటున్నారు. గుమ్మడికాయతో పాటుగానే గింజలు కూడా రెట్టింపు ఆరోగ్యాన్ని అందిస్తాయని నిపుణులు చెబుతున్నారు. రోజూ స్పూన్ గుమ్మడి గింజలు తినటం వల్ల బోలెడన్నీప్రయోజనాలు ఉన్నాయని చెబుతున్నారు. అయితే,ఈ గుమ్మడి గింజలను రాత్రి నీళ్లలో నానాబెట్టి ఉదయాన్నే ఆ నీటిని తాగటం వల్ల అంతే ప్రయోజనం ఉందంటున్నారు నిపుణులు. గుమ్మడి గింజల్లో అనేక పోషక విలువలు ఉంటాయి. వాటిని నానపెట్టిన నీరు తాగితే అనేక ప్రయోజనాలు పొందొచ్చునని పోషకాహార, వైద్య ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. గుమ్మడి గింజల నీరు కొలొస్ట్రాల్‌ని తగ్గిస్తుంది. బీపీని కంట్రోల్ చేస్తుంది. గుండె ఆరోగ్యానికి మంచిది. గుమ్మడి గింజలు ప్రోటీన్లు, ఆరోగ్యకరమైన కొవ్వులు, ఫైబర్, విటమిన్లు (ముఖ్యంగా విటమిన్ కె, ఈ) ఖనిజాలు (మెగ్నీషియం, జింక్ వంటివి)తో నిండి ఉంటాయి. గుమ్మడికాయ గింజల్లోని ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్లు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. రక్తపోటును తగ్గించి, చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించడంలో సహాయపడతాయి. గుమ్మడి గింజల నీటిలో యాంటీఆక్సిడెంట్స్ పుష్కలంగా ఉంటాయి. దీంతో బాడీలో ఇమ్యూనిటీ పెరుగుతుంది. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా రక్షిస్తుంది. గుమ్మడి గింజల నీటిలో ట్రైటోఫాన్? ఉంటుంది. ఇది మంచి నిద్రకు చాలా అవసరం.గుమ్మడి గింజల్లో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మీ జీర్ణక్రియ వ్యవస్థను మెరుగుపరుస్తుంది. గుమ్మడి గింజల నీటితో శరీరానికి అనేక విటమిన్లు లభిస్తాయి. గుమ్మడి గింజలను రాత్రంతా నానపెట్టండి. లేదా కనీసం ఆరు గంటలైన నానపెట్టి తీసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. గుమ్మడికాయ గింజల్లో జింక్ పుష్కలంగా ఉంటుంది. దీంతో జ్ఞాపకశక్తి మెరుగుపడుతుంది.మెదడు వ్యాధుల ప్రమాదం తగ్గుతుంది.



# వ్యాపారం



## కూరగాయల వ్యాపారికి రూ.29 లక్షల జీఎస్టీ నోటీసు..



ఒక చిన్న కూరగాయల విక్రేతకు రూ.29 లక్షల +నా నోటీసు వచ్చింది. దీనిని చూసిన సదరు కూరగాయల వ్యాపారి ఒక్కసారిగా షాక్‌కు గురయ్యాడు. నోటీసు చూసిన తర్వాత, విక్రేత ఆ మొత్తాన్ని ఎలా చెల్లించాలో అర్థం చేసుకోలేకపోతున్నాడు. ఈ సంఘటన కర్ణాటకలోని హవేరిలో జరిగింది. కూరగాయల వ్యాపారి శంకరగౌడ గత నాలుగు సంవత్సరాలుగా మున్సిపల్ హైస్కూల్ గ్రౌండ్స్ సమీపంలో ఒక చిన్న కూరగాయల దుకాణం నడుపుతున్నాడు. అతని కస్టమర్లలో ఎక్కువ మంది యూపీఐ లేదా ఇతర డిజిటల్ వాలెట్ల ద్వారా అతనికి డబ్బు చెల్లించడం ద్వారా అతని నుండి కూరగాయలు కొంటారు. కానీ, గత నాలుగు సంవత్సరాలలో రూ.1.63 కోట్ల లావాదేవీలకు జీఎస్టీ అధికారి నోటీసు పంపి రూ.29 లక్షలు చెల్లించమని కోరడంతో శంకరగౌడకు సమస్యలు తలెత్తాయి. కూరగాయల వ్యాపారి శంకర్‌గౌడ మాట్లాడుతూ, తాను రైతుల నుండి నేరుగా తాజా కూరగాయలను తెచ్చి, తన చిన్న దుకాణం నుండి అమ్ముతానని చెప్పాడు. తన కస్టమర్లలో ఎక్కువ మంది యూపీఐ ద్వారా చెల్లిస్తారని, నగదు రూపంలో చెల్లించే కస్టమర్లు అరుదుగా వస్తారని ఆయన చెప్పారు. కూరగాయల వ్యాపారి తాను ప్రతి సంవత్సరం ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేస్తానని, అన్ని రికార్డులను సరిగ్గా ఉంచుతానని కూడా చెబుతున్నాడు. కానీ ఈ అసాధ్యమైన మొత్తాన్ని జీఎస్టీగా చెల్లించమని అడిగినప్పుడు ఆశ్చర్యం కలిగిందన్నారు. క్లియర్ టాక్స్ ప్రకారం.. తాజా కూరగాయలు +నా పరిధిలోకి రావు. కూరగాయల విక్రేతలు రైతుల నుండి నేరుగా కూరగాయలను కొనుగోలు చేసి, ఎటువంటి ప్రాసెసింగ్ లేకుండా తాజాగా విక్రయిస్తే వారు జీఎస్టీ పరిధిలోకి రారు. ఎకనామిక్ టైమ్స్ ప్రకారం, ఇటీవల కర్ణాటక జీఎస్టీ విభాగం యూపీఐ ద్వారా చెల్లింపులను అంగీకరించే అటువంటి వ్యాపారవేత్తలపై నిశితంగా నిఘా ఉంచినట్లు తెలిపింది. పరిమితిని మించి టర్నోవర్ ఉన్నవారికి జీఎస్టీ రిజిస్ట్రేషన్ కోసం నోటీసు పంపుతున్నట్లు తెలిపింది.

## అనిల్ అంబానీ 'ఫ్రాడ్'




రిలయన్స్ కమ్యూనికేషన్స్ ప్రమోటర్ అనిల్ అంబానీపై మోసగాడు (ఫ్రాడ్)గా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ముద్ర వేసింది. ఈ విషయంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సీబీఐ)కి ఫిర్యాదు చేయడానికి ఎస్బీఐ సన్నద్ధం అవుతోందని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి పంకజ్ చౌదరి తెలిపారు. జూన్ 13న అనిల్ అంబానీని ఫ్రాడ్‌గా గుర్తించిందని మంత్రి లోకసభకు తెలిపారు. ఇదే విషయాన్ని జూన్ 24న ఆర్‌బిఐకి నివేదించిందన్నారు. దీనిపై సీబీఐ వద్ద కేసు దాఖలు చేసే ప్రక్రియలో ఉందన్నారు. ఎస్బీఐ ఫ్రాడ్‌గా గుర్తించిన విషయాన్ని జులై 1న ఆర్‌కామ్ బీఎస్ఈకి సమాచారం ఇచ్చింది. ఆర్‌కామ్, దాని అనుబంధ సంస్థలు వివిధ బ్యాంకుల నుంచి రూ.31వేల కోట్లకు పైగా అప్పులు తీసుకున్నాయి. ఈ నిధులను ఆ సంస్థ అక్రమంగా వివిధ గ్రూప్ సంస్థలకు మళ్లించినట్టు గుర్తించామని ఎస్బీఐ వెల్లడించింది. ఆర్‌కామ్‌కు అత్యధికంగా ఎస్బీఐ రూ.3,000 కోట్ల పైగా రుణాలు ఇచ్చింది. ఇందులో 2016 ఆగస్టు నాటికి రూ. 2,227.64 కోట్ల ఫండ్ బేస్డ్ ప్రిన్సిపల్ బకాయిలు, రూ. 786.52 కోట్ల నాన్ ఫండ్ బేస్డ్ బ్యాంక్ గ్యారంటీ అప్పులున్నాయి. ఇంతక్రితం 2020లోనూ ఓ సారి ఈ సంస్థను ఎస్‌బిఐ ఫ్రాడ్‌గా గుర్తించింది. సుప్రీం తీర్పు ఉత్తర్వులతో 2023 మార్చిలో దీన్ని వెనక్కి తీసుకుంది. తాజాగా మళ్లీ ఈ ఖాతాను ఫ్రాడ్‌గా గుర్తించింది.

## రైలు ప్రయాణికులకు బిగ్ రిలీఫ్.. ఆధార్ లేకున్నా తత్కాల్ టికెట్లు!



ఇటీవల భారత రైల్వే తత్కాల్ టికెట్ల విషయంలో కొత్త నిబంధనలు ప్రవేశపెట్టిన విషయం తెలిసిందే. తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే వారు ఐఆర్‌సీటీసీ అకౌంట్‌కు ఆధార్ కార్డు లింక్ చేయడం తప్పనిసరి చేసింది. ఆధార్ లింకు చేసుకోకుంటే తత్కాల్ టికెట్లను బుక్ చేసుకునేందుకు వీలుండదు. జూలై 1వ తేదీ నుంచి ఐఆర్‌సీటీసీ వెబ్‌సైట్‌లో తత్కాల్ టికెట్లు బుక్ చేసుకోవాలన్నా ఆధార్ అథంటికేషన్ తప్పనిసరి అని ప్రకటించింది రైల్వే. జూలై 15 నుంచి రిజర్వేషన్ కౌంటర్లలోనూ ఆధార్ ఆధారిత ఓటీపీ విధానాన్ని అమలు చేస్తామని ప్రకటించింది. అయితే ప్రస్తుతం ఆధార్ వివరాలు లేకున్నా రిజర్వేషన్ కౌంటర్లలో తత్కాల్ టికెట్లను జారీ చేస్తున్నారు. మూడు రోజులుగా రిజర్వేషన్ సిబ్బంది ఆధార్ లేకుండానే టికెట్లు జారీ చేస్తున్నారు. ఆధార్ అథంటికేషన్ ప్రక్రియలో ఏర్పడిన టెక్నికల్ సమస్యల కారణంగా కొత్త విధానాన్ని తాత్కాలికంగా వాయిదా వేసినట్లు సెంటర్ ఫర్ రైల్వే ఇన్ఫర్మేషన్ సిస్టమ్ (సీఆర్ఐఎస్) అధికారులు వెల్లడించారు. సాంకేతిక సమస్యలు తలెత్తుతున్న కారణంగా రిజర్వేషన్ కౌంటర్లలో తత్కాల్ టికెట్ల కోసం మరిన్ని సమస్యలు తలెత్తే అవకాశం ఉందని భావించిన రైల్వే అధికారులు.. ప్రస్తుతానికి ఆధార్ లింక్ విధానాన్ని వాయిదా వేసినట్లు రైల్వే అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ఒక నిమిషంలో నాలుగు టికెట్లు ఇస్తున్నామని, కొత్త విధానంలో ఆధార్ అథంటికేషన్ ఓటీపీని నమోదు చేయాల్సి వస్తే ప్రతీ టికెట్టు జారీకి కనీసం 52 సెకన్ల చొప్పున సమయం పడుతుందని అంటున్నారు. టికెట్ జారీలో జాప్యాన్ని నివారించడం సాధ్యం కాకపోవడంతో తాత్కాలికంగా వాయిదా వేసిందని చెబుతున్నారు.

## ఐదు రాష్ట్రాల్లోనే 50 శాతం జీఎస్టీ చెల్లింపుదారులు





వస్తు సేవల పన్ను (జీఎస్టీ) చెల్లింపుదారుల్లో దాదాపు 50 శాతం మంది వరకు ఐదు రాష్ట్రాల్లోనే ఉన్నారని ఎస్‌బిఐ రీసెర్చ్ ఓ రిపోర్ట్‌లో పేర్కొంది. జీఎస్టీ అమలులోకి వచ్చి ఎనిమిది సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఎస్బీఐ రీసెర్చ్ ఓ రిపోర్ట్‌ను విడుదల చేసింది. ఉత్తర్ ప్రదేశ్, మహారాష్ట్ర, గుజరాత్, తమిళనాడు, కర్నాటక రాష్ట్రాల నుంచే సుమారు 50 శాతం పన్ను చెల్లింపుదారులు ఉన్నారని తెలిపింది. యూపీ 13.2 శాతం పన్ను చెల్లింపుదారులతో టాప్‌లో ఉంది. ఆ తర్వాత స్థానంలో మహారాష్ట్ర (12.1 శాతం), గుజరాత్ (8.4 శాతం), తమిళనాడు (7.7 శాతం), కర్నాటక (6.9 శాతం) ఉన్నాయి. బీహార్ పన్ను చెల్లింపుదారుల వాటా 4.3 శాతంగా ఉండగా.. జీఎస్‌టి వసూళ్లలో మాత్రం 2.8 శాతం వాటానే కలిగి ఉంది. తమిళనాడు, కేరళ, ఆంధ్రప్రదేశ్, కర్నాటక వంటి రాష్ట్రాలు జీఎస్టీ వసూళ్లలో ముందున్నప్పటికీ.. జీఎస్టీ చెల్లింపుదారుల సంఖ్య తక్కువగా ఉంది. ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్, జమ్మూ అండ్ కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ వంటి రాష్ట్రాలు మొత్తం పన్ను చెల్లింపుదారుల సంఖ్యలో 1.4 శాతం లేదా అంతకంటే తక్కువ వాటాను కలిగి ఉన్నాయి.

## శ్రావణ మాసం వేళ మహిళలకు బిగ్ షాక్..

గతంలో ఒకటి రెండు సార్లు తగ్గిన బంగారం ధర నూతన రికార్డు సృష్టించింది. ఇటీవలి కాలంలో పసిడి కదలికలు కాస్త అటు ఇటుగా పెరుగుతూ తగ్గుతూ వచ్చాయి. కానీ, జులై 23నాటికి పెరిగిన పుత్తడి ధరలు చరిత్రలోనే సరికొత్త మైలురాయిని తాకాయి. తాజాగా భారీగా పెరిగిన బంగారం ధరలు సామాన్యుల్లో ఆందోళన కలిగిస్తోంది. బాబోయ్ బంగారం భగ్గుమంటోంది గోల్డ్ ప్రియులకు షాకిస్తూ ఏకంగా లక్ష రూపాయలు దాటేసింది. వచ్చేది శ్రావణమాసం పెళ్లిళ్ల సీజన్ కావడం, వరుస పండుగల నేపథ్యంలో ప్రజలు ఎక్కువగా బంగారం కొనేందుకు ప్లాన్ చేస్తుంటారు. కానీ, ఊహించని విధంగా పసిడి పరుగులు తీస్తోంది. గతంలో ఒకటి రెండు సార్లు తగ్గిన బంగారం ధర నూతన రికార్డు సృష్టించింది. ఇటీవలి కాలంలో పసిడి కదలికలు కాస్త అటు ఇటుగా పెరుగుతూ తగ్గుతూ వచ్చాయి. కానీ, జులై 23నాటికి పెరిగిన పుత్తడి ధరలు చరిత్రలోనే సరికొత్త మైలురాయిని తాకాయి. తాజాగా భారీగా పెరిగిన బంగారం ధరలు సామాన్యుల్లో ఆందోళన కలిగిస్తోంది. ప్రస్తుతం హైదరాబాద్ సహా దేశంలోని ప్రధాన నగరాలు, పట్టణాల్లో ఇవాళ్టి బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయో చూద్దాం. భారతదేశం ఈరోజు 24 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.10,130లకు చేరుకుంది. అదే 22 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.9,286లు. కాగా, 18 క్యారెట్ల బంగారం ధర ఒక గ్రాము రూ.7,598లకు చేరింది. ఢిల్లీలో 24 క్యారెట్ల పసిడి ధర 10గ్రాములు రూ.1,01,450, 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.93,010 లుగా ఉంది. ముంబైలో 24 క్యారెట్ల పసిడి ధర 10గ్రాములు రూ.1,01,300, 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 ఉంది. చెన్నైలో 24 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.1,01,300 ఉండగా.. 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 గా ఉంది. బెంగళూరులో 24 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.1,01,300, 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 గా ఉంది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ల బంగారం పదిగ్రాముల ధర 10గ్రాములు రూ.1,01,300 ఉంటే.. 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 లుగా ఉంది. విజయవాడ, విశాఖపట్నంలో 24 క్యారెట్ల గోల్డ్ ధర 10గ్రాములు రూ.1,01,300, 22 క్యారెట్ల ధర 10గ్రాములు రూ.92,860 లుగా ఉంది.

## అమెరికా-జపాన్ ట్రేడ్ డీల్ ఫిక్స్.. లాభాల్లో మార్కెట్లు..




జపాన్‌తో ట్రేడ్ డీల్ ఖరారైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడంతో ఆసియా-పసిఫిక్ మార్కెట్లు లాభాల బాటలో సాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు కూడా దేశీయ సూచీలపై పాజిటివ్ ప్రభావం చూపిస్తున్నాయి. జపాన్‌తో ట్రేడ్ డీల్ ఖరారైందని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పేర్కొనడంతో ఆసియా-పసిఫిక్ మార్కెట్లు లాభాల బాటలో సాగుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలో సానుకూల సంకేతాలు కూడా దేశీయ సూచీలపై పాజిటివ్ ప్రభావం చూపిస్తున్నాయి. మంగళవారం ఒడిదుడుకులు ఎదుర్కొన్నా సూచీలు బుధవారం స్థిరంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో ప్రస్తుతం సెన్సెక్స్, నిఫ్టీ లాభాల్లో కదలాడుతున్నాయి. మంగళవారం ముగింపు (82, 186)తో పోల్చుకుంటే బుధవారం ఉదయం దాదాపు మూడు వందల పాయింట్ల లాభంతో మొదలైన సెన్సెక్స్ ఆ తర్వాత కాస్త కిందకు దిగి వచ్చింది. ప్రస్తుతం ఉదయం 10:30 గంటల సమయంలో సెన్సెక్స్ 156 పాయింట్ల లాభంతో 82, 343 వద్ద కొనసాగుతోంది. మరో వైపు నిఫ్టీ కూడా సెన్సెక్స్ బాటలోనే సాగుతోంది. ప్రస్తుతానికి 44 పాయింట్ల లాభంతో 25, 105 వద్ద కొనసాగుతోంది. ఇటీవల ప్రకటించిన లాభాల కారణంగా ఎటర్నల్ షేర్లు మంగళవారం ఆల్ టైమ్ హైకి చేరుకున్నాయి. సెన్సెక్స్‌లో డిక్సన్ టెక్నాలజీస్, ఐఆర్ఎఫ్‌సీ, టాటా మోటార్స్, ఎల్‌టీ ఫైనాన్స్, అదానీ గ్రీన్ ఎనర్జీ షేర్లు లాభాల్లో ఉన్నాయి. లోధా డెవలపర్స్, ఒబెరాయ్ రియాల్టీ, కోల్గేట్, ప్రెస్టీజ్ ఎస్టేట్, ఎమ్ అండ్ ఎమ్ ఫైనాన్సియల్ షేర్లు నష్టాల బాటలో కొనసాగుతున్నాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ ఇండెక్స్ 176 పాయింట్ల నష్టంతో ఉంది. బ్యాంక్ నిఫ్టీ 30 పాయింట్ల స్వల్ప లాభంతో కొనసాగుతోంది. డాలర్‌తో పోల్చుకుంటే రూపాయి మారకం విలువ 86.39గా ఉంది.

వార్తాతరంగాలు



# నేటి విద్యాసంస్థల బందు విజయవంతం

**పెండింగ్లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలి**

**హాస్టల్ విద్యార్థులకు మేస్ చార్జీలు కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలి**

**టీచింగ్ నాన్ టీచింగ్ పోస్టులు భర్తీ చేయాలి**

**ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం పవన్ చౌహన్ ఎస్ఎఫ్ఐ జిల్లా ఉప అధ్యక్షుడు శ్రీకాంత్**




షాద్నగర్ నియోజకవర్గం లో వామపక్ష విద్యార్థి సంఘాలు ఏఐఎస్ఎఫ్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యాసంస్థల బంధు విజయవంతం రాష్ట్రంలోని ప్రభుత్వ స్కూల్స్, జూనియర్ కాలేజీలలో నెలకొన్న సమస్యలతో పాటు కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు చేసే ఫీజుల దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 23న పిలుపునిచ్చిన విద్యాసంస్థల బందు విజయవంతం అయిందని అన్నారు సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు ఎం.పవన్ చౌహాన్,ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు వడ్ల శ్రీకాంత్, మాట్లాడుతూ కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు విద్యార్థులను నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపించారు.బకాయి ఉన్న 8 వేలకోట్ల విద్యార్థుల స్కాలర్ షిప్పు, ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ నిత్యవసర సరుకుల ధరలు పెరిగాయి కావున హాస్టల్ విద్యార్థులకు మేస్చార్జులు మరియు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని అన్ని ప్రభుత్వ విద్యాసంస్థలో మౌలిక సదుపాయాలను కల్పించి, ఆర్టీసీ లో విద్యార్థులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఎస్ఎఫ్ఐ పట్టణ అధ్యక్షులు సుమేర్ కార్యదర్శి,శివశంకర్ ఏఐఎస్ఎఫ్ సాయి నరేష్ రాజు మరియు ఎస్ఎఫ్ఐ నాయకులు కార్తీక్ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ ఉప తపాలా కార్యాలయంలో ఐ.టి 2.0 నూతన సాంకేతిక ఆవిష్కరణ

**షాద్నగర్ 23(స్పైన్యూస్):**షాద్ నగర్ ఉప తపాలా కార్యాలయంలో ఐ.టి 2.0 నూతన సాంకేతిక ఆవిష్కరణ కార్యక్రమం చేయడం జరిగింది. చల్లా రవి కుమార్ ఇన్స్పెక్టర్ పోస్ట్స్ షాద్ నగర్ వారు ఇట్టి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. తపాలాశాఖ ఆధునిక సాంకేతిక సేవలవైపు అడుగులు వేసిందని, ఇతర ప్రైవేటు కొరియర్, బ్యాంకింగ్ కంటే మెరుగ్గా సేవలు అందించేందుకు ఈరోజు తపాలా శాఖ ఐటి 2.0 సాంకేతికతను ఆవిష్కరించడం జరిగింది . దీనికి సంబంధిం చిన ఏర్పాట్లు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తపాలా శాఖ బ్రాంచి, సబ్, ప్రధాన తపాల కార్యాలయాల్లో ఐ.టి 2.0 నూతన సాంకేతిక పరిజ్ఞానం ఆవిష్కరించడం జరిగింది. అలాగే తపాలా సిబ్బంది అందరికీ ఐ.టి 2.0 శిక్షణ తరగతులు కూడా ఇచ్చారు. నేటి నుంచి ఐ.టి 2.0 కొత్త సాంకేతికతతో ఉత్తరాలతో పాటు, వివిధ పార్సిల్లు, వీపీపీ, సీవోడీ తదితర బట్వాడా సేవలు మరింత వేగవంతం కానున్నాయి. తపాలా శాఖ బ్యాంకింగ్, బీమా డిజిటల్ బలోపేతమే లక్ష్యంగా తపాలాశాఖ అడుగులు వేసిందని. ఈరోజు ఐ.టి 2.0 నూతన సాంకేతికతతో తపాలా సేవలు ప్రారంభం అయ్యాయని శ్రీ చల్లా రవి కుమార్ ఇన్స్పెక్టర్ పోస్ట్స్ షాద్నగర్ వారు ఒక ప్రకటనలో తెలిపినారు. తపాలాశాఖ ద్వారా వివిధ పొదుపు పథకాలు అమలు చేస్తున్నారు. తపాలా జీవిత బీమా, గ్రామీణ తపాలా జీవిత బీమా, ఐపిపిబి సేవలు,సుకన్య సమృద్ధి యోజన పేరిట ఆడపిల్లలకు పొదుపు పథకాలతో పాటు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 2 లక్ష లమందికి ఆసరా పింఛన్లు, మరో 2.50 లక్షలమంది ఉపాధి కూలీలకు బయోమెట్రిక్ వేలిముద్రల ద్వారా పారదర్శక చెల్లింపులు చేస్తున్నారు. నూతన సాంకేతికతను అందిపుచ్చు కొని సేవలు మెరుగుపర్చేలా ఉంటాయని చల్లా రవి కుమార్ ఇన్స్పెక్టర్ పోస్ట్స్ షాద్నగర్ వారు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో శ్రీ %ణ.ూా%. ఈశ్వర్ పోస్ట్మాస్టర్ షాద్నగర్, శ్రీమతి మౌనిక చౌహాన్ పోస్టల్ అసిస్టెంట్ షాద్నగర్, జమీల్, హరి కృష్ణ, సాయి కుమార్, అభిషేక్ పోస్టుమాన్, విక్రమ్ రెడ్డి ఎమ్. టీ. స్, మొగులోజి, శ్రీధర్ హారతి డాక్ సేవకులు మరియు శివ శ్రీకాంత్ ఏజెంట్స్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ 3వ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలి




**తాడూర్ జులై 23 (స్పైన్యూస్)** పేద ప్రజలకు నిరంతరం అండగా ఉంటూ ప్రజా ఉద్యమాలకు వారిదిగా గెలిచి ఎన్నో హక్కులను సాధించు సమస్యలను పరిష్కరించిన సిపిఐ జిల్లా మూడవ మహాసభలను ఆగస్టు 1 మరియు 2 తేదీలలో కల్వకుర్తి పట్టణంలో నిర్వహిస్తున్నట్లు వాటిని విజయవంతం చేయాలని రాష్ట్ర సమితి సభ్యులు వార్ల వెంకటయ్య కోరారు బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశానికి వెంకటస్వామి అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ఆగస్టు ఒకటిన భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఈ సభకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు జాతీయ కార్యవర్గ సభ్యులు చాలా వెంకటరెడ్డి హాజరవుతారని వివరించారు అన్ని శాఖల అధ్యక్ష కార్యదర్శులతోపాటు ప్రజాసంఘాలు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొమ్ము భరత్ మారేడు శివశంకర్ శ్రీనివాసులు రామకృష్ణ సత్యం ఆంజనేయులు నారాయణ రమేష్ తదితరులు పాల్గొన్నారు

## భక్తి శ్రద్ధలతో సప్తాహ భజనలు



**మల్దకల్ జూలై 23(స్కై న్యూస్):** జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలోని శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో అఖండ జ్యోతి సప్తహ భజన కార్యక్రమం ఐదవ రోజు గురువారం కొనసాగుతున్నది. వర్షాలు సకాలంలో కురిసి పాడిపంటలు బాగా పండాలని ప్రతి సంవత్సరం ఆషాడంలో చివరన ప్రారంభమై శ్రావణమాసంలో ఈ సప్తహ భజన కార్యక్రమం జరుగుతుంది.శ్రీ గిరీశాచల యోగీశ్వర భజన కళాకారుల సమితి అధ్యక్షుడు ప్రసాద్ చారి,ప్రముఖ హార్మోనిస్టు పచ్చర్ల రాఘవేంద్ర చారి ఆధ్వర్యంలో జరుగుతున్నాయి.మల్దకల్ భజన మండలి,భక్తాదులు,భక్తి పాటలతో భజన జరుగుతుంది.ఈ కార్యక్రమంలో ఆలయ వంశీయులు పట్వారి ప్రహ్లాద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి, అరవింద రావు,చంద్రశేఖర రావు,అర్చకులు,వాల్మీకి పూజారులు ,ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కీర్తిశేషులు మల్దకల్ తిమ్మన్న కుమారుడు గిరీష్ కోడలు నిత్య వారి భార్య లక్ష్మి హరిహర దావణగెర జిల్లా కర్ణాటక ఆధ్వర్యంలో 5వ రోజు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పట్వారి అరవిందరావు,మంగలి మల్దకల్, మంగలి సవరన్న, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్మికుల సమస్యలు అసెంబ్లీలో చర్చిస్తా...

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**

**షాద్ నగర్ ఆర్టీసీ డిపోకు 53 కొత్త బస్సులు ఇప్పించా**

**షాద్ నగర్ నియోజక వర్గంలో 1కోటి 62 లక్షల 9,200 వేల పైచిలుకు మంది ప్రయాణికులు తిరిగారు**

**షాద్ నగర్ డిపోకు 7 కోట్ల 43లక్షల ఆదాయం**

**సహకారం అందిస్తా.. సంబరాలు చేయిస్తా..**

**ఆర్టీసీ కార్మికులతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంబరాలు..**

**బస్సు లేని గ్రామాలకు బస్సులు నడపాలని అధికారులకు సూచన..**

**ఆరడుగుల పొడవున్న ఓ హౌలే గాడు ఆర్టీసీని బాగు చేయాలంటూ చెప్పడం విచిత్రం**





**షాద్నగర్ 23(స్పైన్యూస్):**ఆర్టీసీ ఉద్యోగులకు, కార్మికులకు ఓ సోదరుడిలా అండగా ఉంటా.. వారిచేత ఎన్నెన్నో సంబరాలు చేయిస్తా.. కానీ మా నియోజకవర్గంలో అన్ని గ్రామాలకు బస్సులు నడపండి.. అదే మీరు నాకు ఇచ్చే కానుక.. అంటూ షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రభుత్వ ఆర్టీసీ శాఖ సంబరాలు అధికారులకు సూచించారు. షాద్ నగర్ పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్లో జరిగిన ఆర్టీసీ సంబరాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ దీనస్థితిలో ఉన్న ఆర్టీసీ డిపోలను సంబరాలు చేసే స్థాయికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువచ్చిందని ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ల ఆధ్వర్యంలో ఇది సాధ్యపడిందని అన్నారు. తెలంగాణ పోరాటంలో డ్రైవర్లు, కండక్టర్ల పాత్ర మర్చిపోలేనిదని, కానీ గత ప్రభుత్వం వాళ్ల సంక్షేమాన్ని మరిచిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వారికి అండగా నిలిచిందని స్పష్టం చేశారు. నిత్యం ప్రయాణికుల మధ్యన ఉంటూ వారితో కలిసి ప్రయాణించే డ్రైవర్లు, కండక్టర్లు సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలు ఎప్పటికీ గుర్తు ఉంటాయని పేర్కొన్నారు. గతంలో వారి సమస్యలు వింటే బాధగా ఉండేదని, ఆత్మహత్యలు తప్ప వేరే మార్గం లేని స్థాయికి గత ప్రభుత్వం వారిని దిగజార్చిందని అన్నారు. కాంగ్రెస్ హయాంలో అలాంటి పరిస్థితి ఉండదని కార్మికుల సమస్యలు, టి ఎ లు డీఎల వంటివి అసెంబ్లీలో చర్చించి సాధించేందుకు కృషి చేస్తానని మాట ఇచ్చారు. ఆర్టీసీ కార్మికుల కళ్ళల్లో సంతోషం.. ఇళ్లల్లో భోగభాగ్యాలే తన లక్ష్యమని అన్నారు. మాయమాటలు చెప్పే పార్టీల ఎత్తుగడలకు లొంగవద్దని గత ప్రభుత్వం ఆర్టీసీకి ఏం చేసింది, ప్రస్తుత ప్రభుత్వం ఏం చేస్తుంది అన్నది ఒక్కసారి ఆలోచించాలని సూచించారు. ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు ఏమున్నా తనతో చెప్పాలని కోరారు. అయితే ఆర్టీసీ కి నిరంతరం తను అండగా ఉంటానని, అందుకు ప్రతిఫలంగా ఆర్టీసీ అధికారులు తాను కోరిన ఐదు నుంచి పది గ్రామాలకు బస్సు సదుపాయం కల్పించాలని కోరారు. మంత్రి పున్నం ప్రభాకర్ ఆర్టీసీని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నారని, భవిష్యత్తులో ఆర్టీసీ సంస్థ ఎవరు ఊహించని స్థాయికి వెళుతుందని అన్నారు. ఆర్టీసీ మన కూడా కోసం డిపోలో 53 బస్సులు కొత్తవి తీసుకువచ్చానని, నియోజకవర్గంలోని 300 గ్రామాలకు ఆర్టీసీ బస్సులు నడవాలని కోరారు. రాష్ట్రంలోని 97 డిపోలలో 341 బస్టాండ్ల ద్వారా 6700 కోట్ల ఆదాయాన్ని ఆర్టీసీ యేటా పొందుతుందని వివరించారు. షాద్ నగర్ ఆర్టీసీ డిపోకు 53 కొత్త బస్సులు ఇప్పించానని ఎమ్మెల్యే వివరించారు. షాద్ నగర్ నియోజక వర్గంలో 1కోటి 62 లక్షల 9,200 వేల పైచిలుకు మంది ప్రయాణికులు తిరిగారనీ, షాద్ నగర్ డిపోకు 7 కోట్ల 43లక్షల ఆదాయం లభించిందని పేర్కొన్నారు.

**అప్పుడు దిగజార్చి ఇప్పుడు మాటలా....?**

తెలంగాణ వస్తే తమ జాతకం మారుతుందని నమ్మి ఆర్టీసీ కార్మికులు రోడ్డు మీదకు వచ్చి ఉద్యమంలో పాలుపంచుకుంటే తెలంగాణ వచ్చిన తర్వాత గత ప్రభుత్వం ఆర్టీసీని పూర్తిగా దిగజార్చిందని, కార్మికులను కంటతడి పెట్టిందని ఆరోపించారు. ఆర్టీసీ కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుంటే ఆరడుగుల పొడవున్న ఓ హౌలే గాడు ఆర్టీసీని బాగు చేయాలంటూ చెప్పడం విచిత్రంగా ఉందన్నారు. ప్రభుత్వం అన్ని రంగాలపైన ప్రత్యేక దృష్టి పెట్టిందని, ముఖ్యంగా మహిళా సాధికారికతకు ప్రాధాన్యతను ఇస్తూ ముందుకు సాగుతుందని అన్నారు. ఇందులో భాగంగానే ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం రూపుదాల్చిదని గుర్తు చేశారు. పథకాలు అన్నింటిలో మహిళలపై ప్రాధాన్య ఇవ్వడానికి కారణం వారి పొదుపు గుణమని అన్నారు. మగవారి చేతిలో డబ్బులు ఉంటే విలాసాలకు ఖర్చు చేస్తారని, అదే ఆడవాళ్ళు అయితే ఇంటికే వాటిని వినియోగిస్తారని పేర్కొన్నారు. భవిష్యత్తులో అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని ఎన్నో కార్యక్రమాలను ప్రభుత్వం రూపొందిస్తుందని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో దిగజారిపోయిన జీవితాలకు కొత్త వెలుగు వెలుగులు పంచడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా సంబరాలలో ఉచిత బస్సు సౌకర్యంపై నిర్వహించిన అనేక పోటీలలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. అదేవిధంగా పలువురు మహిళలకు ఆర్టీసీ తరపున శాలువాలతో సన్మానించి జ్ఞాపికాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఉష, మహిళా సంఘం అధ్యక్షురాలు అరుంధతి, అర్జున్, మాజీ జెడ్పిటిసి వెంకటరామిరెడ్డి, పట్టణ అధ్యక్షులు కే చెన్నయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, పట్టణ నాయకులు చెంది తిరుపతిరెడ్డి, ముబారక్ అలీ ఖాన్, పురుషోత్తం రెడ్డి, అందే మోహన్, అనిల్ కుమార్, తదులు పాల్గొన్నారు..

# మీ స్వలాభం కోసం ఇంతకు దిగజారుతారా..?

**ప్రెస్ అకాడమీ తీరుపై మండిపడ్డ జర్నలిస్టులు**

**టీయూడబ్ల్యూజే పై ఆగ్రహం వ్యక్తం చేసిన వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్**

**ప్రెస్ అకాడమీ నిర్వహించే శిక్షణ తరగతులకు యూనియన్ మీ పేరు ఎందుకు..?**

**తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు**

**తెలంగాణ మీడియా అకాడమీ కార్యాలయంలో జర్నలిస్టుల ఆందోళన**



**షాద్నగర్ 23(స్పైన్యూస్):**తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో విలేకరులకు పునఃశ్చరణ తరగతులను నిర్వహించాల్సి ఉండగా ఓ యూనియన్ స్వలాభం కోసం వారి సహకారంతో మిగతా జర్నలిస్టు సంఘాలను తప్పుదోవ పట్టిస్తు ఇంతకు దిగజారుతారా అని తెలంగాణ ప్రెస్ అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి చర్యలను వ్యతిరేకిస్తూ రంగారెడ్డి జిల్లా విలేకరులు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారు. బుధవారం ప్రెస్ అకాడమీ కార్యాలయంలో వర్కింగ్ జర్నలిస్టు ఫెడరేషన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున జర్నలిస్టులు అక్కడికి చేరుకొని నిరసన వ్యక్తం చేశారు. ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో విలేకరుల పునఃశ్చరణ తరగతులను టియుడబ్ల్యూజే యూనియన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు బ్యానర్ ఏర్పాటు చేయడం పట్ల మిగతా సంఘం నాయకులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రెస్ అకాడమీ చైర్మన్ డౌన్ డౌన్, ఏకపక్ష నిర్ణయాలు నశించాలి అంటూ జర్నలిస్టులు తమ నినాదాలతో ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సంఘటనపై తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులు మాట్లాడుతూ.. ప్రెస్ అకాడమీ చైర్మన్ నిర్ణయాన్ని ఫెడరేషన్ తీవ్రంగా ఖండిస్తుందని అన్నారు. తెలంగాణ ప్రెస్ అకాడమీ ఆధ్వర్యంలో జరుగుతున్న విలేకరుల పునఃశ్చరణ తరగతులను పియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో వారి సహకారంతో జరుగుతున్నట్లు ఫ్లెక్సీ ఏర్పాటు చేయడం తగదన్నారు. ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేస్తున్న ఇలాంటి కార్యక్రమాలను ఒక యూనియన్ కు ఆపాదిస్తూ ప్రచారం చేసుకోవడం తగదన్నారు. అదేవిధంగా కొంతమంది జర్నలిస్టులను మాత్రమే పిలుచుకొని వారికి అనుకూలంగా ఉన్నవారితో శిక్షణ తరగతులు ఏర్పాటు చేయడం ఏమిటని ఫెడరేషన్ నాయకులు సైదులు ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లాలో 1100 మందికి అక్రిడేషన్ కార్డులు ఉండగా కొంతమందిని పిలుచుకొని తరగతిలో ఏర్పాటు చేసుకోవడం అర్థం ఏమిటని ప్రశ్నించారు. ఏకపక్షంగా వ్యవహరిస్తూ ఇలాంటి నిర్ణయాలతో మిగతా జర్నలిస్టుల మనోభావాలను ప్రెస్ అకాడమీ దెబ్బతీయడం సమంజసం కాదని ఆందోళన వ్యక్తం చేశారు. రెండు రోజులపాటు జరిగే శిక్షణ తరగతులకు సుమారు 70 మందిని ఎంచుకోవడంలో ఆంతర్యం ఏమిటని మిగతావారు అక్రిడేషన్ జర్నలిస్టులు లేరా వారు శిక్షణ తరగతులకు పనికిరారా అని సైదులు ఘాటుగా ప్రశ్నించారు. ఈ సందర్భంగా జరిగిన ఆందోళనలో పెస అకాడమీ చైర్మన్ కు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. చైర్మన్ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ ఆందోళన కొనసాగింది. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి సైదులతో పాటు రంగారెడ్డి జిల్లా సూర్య దినపత్రిక జిల్లా బ్యూరో గణేష్ జిల్లా కమిటీ నాయకులు దేవేందర్ నరసింహారెడ్డి, షాద్ నగర్ నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు రాఘవేందర్ గౌడ్ నరేష్, రాజేంద్రనగర్ మహేశ్వరం ఆమనగల్ ఎల్బీనగర్ నియోజకవర్గం పరిధిలోని జర్నలిస్టులు ఈ ఆందోళనలో అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# చట్టబద్ధంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలి

**అక్రమాలను సరిదిద్దకపోతే కార్యాలయం ముట్టడి**

**నాగర్ కర్నూల్ జులై 23 (స్కై న్యూస్)** జిల్లాలో వికలాంగులకు పరికరాలను అందించేందుకు లబ్ధిదారుల ఎంపికలు అక్రమాలు చోటు చేసుకున్నాయని వెంటనే వారిపై చర్యలు తీసుకోకపోతే జిల్లా కార్యాలయాన్ని ముట్టడిస్తామని ఎన్ పి ఆర్ డి జిల్లా నాయకుడు కోట్ల గౌతమ్ హెచ్చరించారు బుధవారం ఆయన జిల్లా కేంద్రంలో మాట్లాడుతూ గతంలో లబ్ధిదారుల ఎంపికలు నిబంధనలు పక్కన పెట్టి రాజకీయ నాయకుల ప్రయోజనాల కోసం అధికారులు లబ్ధిదారులను ఎంపిక చేశారని వెంటనే వారిని తొలగించి అర్హులకు న్యాయం చేయాలని కోరారు. జిల్లాలో 290 మందికి పైగా వికలాంగులు సహాయ పరికరాల కోసం అంతర్జాలంలో దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని వారిలో 2009 మందికి పరికరాలు మంజూరయ్యాయని అధికారులు బహిరంగంగా విచారణ జరిపించి లబ్ధిదారులను విడిపిక చేయవలసి ఉండగా ఇవేవీ చేయడం లేదని ఆరోపించారు. పత్రికా ప్రకటనలు



లబ్ధిదారుల జాబితా బహిరంగంగా ప్రదర్శించవలసింది పోయి అత్యంత రహస్యంగా లబ్ధిదారులు ఎంపిక చేయడం దేనికి సంకేతం అని మండిపడ్డారు

## తిరుమలాపూర్ పోచమ్మ దేవాలయం నిర్మాణం కొరకు 50000 ఆర్థిక సహాయం చేసిన మందాడి సరోజ్ రెడ్డి



**దేవరకద్ర కౌకుంట్ల జులై 23 (స్కై న్యూస్):** కౌకుంట్ల మండలం తిర్మలాపూర్ గ్రామంలో పోచమ్మ దేవాలయం నిర్మాణం కొరకు హై కోర్ట్ అడ్వకేట్ మందాడి సరోజ్ రెడ్డి బుధవారం గ్రామ పెద్దల సమక్షంలో 50,000 రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# ఉమ్మడి జిల్లాలో అత్యధిక జిల్లా పరిషత్,మండల పరిషత్ లను గెలుస్తాం

**మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్,ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**పాలమూరులో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం**

**పాల్గొన్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటుతుంది**

**ప్రతి గ్రామంలో కాంగ్రెస్ ఎన్నికల హామీలను ఎండగట్టండి**

**కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నేరవేర్చనందుకు వారు ఓట్లు అడగాలంటే బయపడ్తున్నారు**

**షాద్నగర్ 23(స్కైన్యూస్):**రాబోయే స్థానిక ఎన్నికలలో ఉమ్మడి పాలమూరు జిల్లాలో బీఆర్ఎస్ పార్టీ నుండి అధిక ఎంపీటీసీలు జడ్పిటిసిలు గెలిచి జిల్లా పరిషత్ చైర్మన్ లను,ఎంపీపీలను అధిక సంఖ్యలో చేజిక్కించుకోవాలని స్థానిక నాయకులను, కార్యకర్తలను ఉద్దేశించి మంత్రి శ్రీనివాస్ గౌడ్ ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు. మహబూబ్ నగర్ బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీమంత్రి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల కొరకు నాయకులతో కార్యకర్తలతో, విస్తృత స్థాయి సమావేశంలో ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి కార్యకర్తలను నాయకులను ఉద్దేశిస్తు పాలమూరు జిల్లాలో బీఆర్ఎస్ పార్టీకి పూర్వ వైభవం రావాలంటే స్థానిక ఎన్నికల్లో నాయకులు సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ఎంపిటిసిలుగా జడ్పీటీసీలుగా గెలచి జిల్లా పరిషత్ చైర్మనులుగా, ఎంపీపీలుగా అధిక సంఖ్యలో బీఆర్ఎస్ కార్యకర్తలు నాయకులు పదవులను అధిరోహించాలని విస్తృత స్థాయి సమావేశంలో నాయకులతో కార్యకర్తలతో మాట్లాడారు.అంతే కాకుండా ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను పూర్తిచేయడంలో పూర్తిగా విఫలమైందని గ్రామాలలో స్థానిక నాయకులు ఓట్లు





అడగాలంటే భయపడుతున్నారని ఎలక్షన్ లో ఇచ్చిన హామీలలో తులం బంగారం, స్కూటీలు,కౌలు రైతులకు రైతుబరోస, మహిళలకు 2500, 4000 పింఛన్లు మొదలైన హామీలను నెరవేర్చడంలో విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం, గ్రామాలలో ప్రజలను ఏ రకంగా ఓట్లు అడగాలో తెలియని స్థితిలో కాంగ్రెస్ నాయకులు ఉన్నారని వారి వైఫల్యాలను గ్రామాలలో ఎండగట్టాలని, కాంగ్రెస్ ప్రభుత్వము ఏర్పాటు అయి 18 నెలలు పూర్తయిన కూడా జిల్లాలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మంజూరైనా పనులనే చేస్తున్నారు తప్పా ఇంకా కొత్త పనులు చేయడం లేదని వంద రోజుల్లో అమలు చేస్తామన్న హామీలన్నీ 18 నెలలు పూర్తయిన కూడా అమలు చేయడం లేదని ప్రభుత్వ వైఫల్యాలపై ప్రజలకు స్థానిక ఎన్నికల్లో వివరించాలని కార్యకర్తలకు,నాయకులకు విస్తృత స్థాయి సమావేశంలో మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ తో కలిసి ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో పాలమూరు నియోజవర్గ మాజీ జడ్పిటిసిలు,ఎంపీపిలు మున్సిపల్ చైర్మన్లు, ఎంపిటిసిలు,సర్పంచులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు..

# ప్రభుత్వం రైతులకు ఎరువులు, యూరియా కొరత లేకుండా సరఫరా చేయాలి

**అఖిలభారత ఐక్య రైతు సంఘం**



**నారాయణపేట జూలై 23( స్కై న్యూస్)** (ఏఐయుకేఎస్) రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎరువులు, యూరియా డిమాండ్ కు తగినంత సరఫరా చేయాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) నారాయణపేట జిల్లా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఏవో జయసుధ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్ ) జిల్లా అధ్యక్షులు భగవంతు, జిల్లా ప్రధాన కార్యదర్శి బి యాదగిరి మాట్లాడుతూ రైతులకు అవసరమైనటువంటి ఎరువులు, యూరియా కొరత నివారించి సరిపడినంత సరఫరా చేయాలని. తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి ఇతర మంత్రులు యూరియా డిఏపి ఎలాంటి కొరతలేదని అవసరమున్నంత రైతులకు సరఫరా చేస్తామని తన ఇస్తున్న వాస్తవానికి క్షేత్రస్థాయిలో దీనికి భిన్నంగా ఉంది సహకార సంఘాల కేంద్రాల వద్ద రైతులు పాసుబుక్కులు చేపట్టుకొని లైన్లలో నిలబడి ఒక్కో రైతుకు ఒకటి రెండు బస్తాలు మాత్రమే యూరియా దొరుకుతున్న పరిస్థితి నేడు ఉందన్నారు. కోటా ప్రకారంగా తెలంగాణలో ఉన్న బిజెపి పార్టీ కేంద్ర మంత్రులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి చేసి రాష్ట్ర రైతాంగానికి యూరియా డిఏపి కొరతను నివారించాలన్నారు. దళారులు, వ్యాపారస్తులు కృత్రిమ కొరతను సృష్టించి అధిక ధరలకు అమ్ముకోవడం కోసం ప్రతి సంవత్సరం చేస్తున్న విధంగానే ప్రస్తుతం ప్రయత్నిస్తున్నారన్నారు. దళారి వ్యవస్థను అరికట్టి రైతులకు వ్యవసాయ ఉపకరణాలు, ఎరువులు యూరియా ప్రభుత్వమే నేరుగా రైతులకు సరఫరా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) నారాయణపేట మక్తల్ డివిజన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, చెన్నారెడ్డి, నారాయణపేట డివిజన్ కార్యదర్శి కొండ నరసింహులు, సహాయ కార్యదర్శి బాలకృష్ణ, టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షులు బి నరసింహ గోవిందు, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

# శబాష్ రాజేంద్ర.... ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**రైల్వే వంతెన కోసం 200 కోట్లు తెచ్చా..**

**బహుమానంగా చటాన్ పల్లి రామ్ నగర్ వార్డులు గెలిపించాలి... ఎమ్మెల్యే శంకర్**

**లైన్స్ క్లబ్ ఆఫ్ షాద్ నగర్ సేవా సంకల్ప్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు**

**అన్న జన్మదినం, తమ్ముళ్ల ఔదార్యం..**

**రాజేందర్ రెడ్డి జన్మదినం సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు**

షాద్ నగర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకుడు మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మాజీ కౌన్సిలర్ చెగూరి రాజేందర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బుచ్చిగూడ రోడ్డు లోని రెడ్డి భవన్లో రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ చేశారు. హాస్పిటల్ ఆవరణలో రోగుల బంధువుల కోసం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మాట్లాడుతూ... రాజేందర్ రెడ్డి ఔదార్యం మంచితనం తనకు తెలుసునని, యువత మంచితనంలో, సేవాగుణంలో రాజేందర్ రెడ్డిని ఆదర్శంగా తీసుకుని వెన్నంటే ఉండాలని సూచించారు. రాజేందర్ రెడ్డి రాజకీయంలో మరింత చురుకుగా ఉండి చటాన్ పల్లి, రాంనగర్ కాలనీలోని




వార్డులలో రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో అభ్యర్థుల ఎంపిక తానే నిర్ణయించుకొని, గెలుపు బాధ్యత తీసుకొని గెలిపించి



బహుమానంగా ఇవ్వాలన్నారు... ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు. కొంకళ్ల చెన్నయ్య,. గ్రంథాలయ కమిటీ అధ్యక్షుడు కొప్పుల మదన్ మోహన్ రెడ్డి, చెంది తిరుపతి రెడ్డి,కొప్పునూరి ప్రవణ్,, రవికుమార్,గడ్డమీద రమేష్,అమ్మపల్లి శేఖర్ గౌడ్, ఖాలేద్ ఖాన్, చల్లా సందీప్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి,వాసు, ఇంద్రసేనారెడ్డి విజయ్ రెడ్డి, నరసింహారెడ్డి, అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి , హనుమంతు, కుమార్, యాదగిరి గౌడ్, ఖాసీం ఖాన్ మరియు చటాన్ పల్లి రాంనగర్ కాలనీ యువత భారీగా పాల్గొన్నారు.

## పాత నిర్మాణాలకు
# కొత్త లబ్ధికి యత్నం

**పంచాయతీ కార్యదర్శుల సస్పెన్షన్.**

**నాగర్ కర్నూల్ జులై 23( స్కై న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారెంటీలలో భాగంగా ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పథకాన్ని ప్రారంభిస్తూ రూపొందించిన విధివిధానాలతో ఒకవైపు లబ్ధిదారులు లబోదిబో అంటున్న సందర్భంలో ఎక్కడ అనర్హులకు లబ్ధి చేయకుండా రాజకీయ నేతలు హెచ్చరిస్తున్న గ్రామాలలో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తుంది. ప్రభుత్వం ఇటీవల మోడల్ హౌస్ నిర్మాణాలను మండలాలలో రూపొందించి అదే తరహాలో నూతన లబ్ధిదారులు కూడా ఇళ్లను నిర్మించుకోవాలని నిధులను మంజూరు చేసేందుకు నాలుగు విడతలుగా ప్రణాళికల రూపొందించారు కానీ క్షేత్రస్థాయిలో గ్రామ కార్యదర్శులు చేతివాటన్ని ప్రదర్శించారో రాజకీయ నేతల కనుసైగాలలో పనిచేశారో తెలియదు కానీ నలుగురు పంచాయతీ కార్యదర్శులను మాత్రం జిల్లా కలెక్టర్ సస్పెన్షన్ చేస్తూ ఉత్తర్వులను జారీ చేయడం జిల్లాలో చర్చనీ అంశంగా మారింది. జిల్లాలోని బిజినేపల్లి మండలంలోని గంగారాం అల్లిపూర్ గ్రామాల మరియు బలమూర్ మండలం పోలిశెట్టి పల్లి గ్రామ ఉరుకొండ పేట మండలం గుడిగాని పల్లి గ్రామాల పంచాయితీ కార్యదర్శులను కలెక్టర్ బదావత్ సంతోష్ సస్పెండ్ చేశారు. పోలిశెట్టిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి బాలరాజు గంగారం పంచాయతీ కార్యదర్శి నరేందర్ అల్లీపూర్ పంచాయతీ కార్యదర్శి రజిని గుడుగానిపల్లి పంచాయతీ కార్యదర్శి రామచంద్రారెడ్డి లు అక్రమాలకు పాల్పడినట్లు పాత ఇంటి నిర్మాణాలకు సంబంధించిన ఫోటోలను కూడా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేసిన వారి ఫోటోలను ఎందుకు పరచడంతో విచారణ జరిపించి వారిని సస్పెండ్ చేసినట్లు తెలిపారు

## మంత్రి డాక్టర్ ఒకటి శ్రీహరి, ఎమ్మెల్యే జి,మధుసూదన్ రెడ్డి సి సి కుంట లో సుడిగాలి పర్యటన

**-ఉంద్యాల తాండకు బిటి రోడ్డు నిర్మాణానికి 2కోట్ల 70 లక్షల నిధులు**

**-సి సి కుంట ఉన్నత పాఠశాలలో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహావిష్కరణ చేశారు.**

**చిన్న చింతకుంట జూలై 23 (స్కై న్యూస్)** చిన్న చింతకుంట మండల పరిధిలోని ఉంద్యాల మెయిన్ రోడ్డు నుండి 2 కోట్ల 70 లక్షల రూపాయల నిధులతో ఉంద్యాల తాండవరకు నిర్మిస్తున్న బిటి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. చిన్నచింతకుంట మండలంలోని జిల్లా పరిషత్ పాఠశాల లో మాజీ రాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహ ఆవిష్కరణ చేశారు. అనంతరం పాలమూరు ఎన్ఆర్ఐ ఫోరం ఆధ్వర్యంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు చెక్ బోర్డులను పంపిణీ చేసిన రాష్ట్ర పశు సంవర్ధక యోజన క్రీడల శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి. ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ వృత్తి రీత్యా వ్యక్తిత్వ సంస్కారాతిత్య మహోన్నతుడైన మహనీయుడు సర్వేపల్లి రాధాకృష్ణ విగ్రహం ఏర్పాటు చేసి అధ్యాపక బృందానికి మంత్రివర్యులు ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. అనంతరం వారు మాట్లాడారు.



## శ్రీ కురుమూర్తి దేవస్థానం ఆవరణంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు గుంటూరు చేసిన మంత్రి ఎమ్మెల్యే

**చిన్న చింతకుంట 23 (స్కై న్యూస్):** శ్రీ కురుమూర్తి దేవస్థానం గాలిగోపురం ముందు 75 లక్షల నిధులతో పి ఈ బి షెడ్డు, దాసంగాల షెడ్డు డ్రైనేజ్ నిర్మాణాలకు నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో పాల్గొని, అనంతరం 34 లక్షల నిధులతో కురుమూర్తి దేవస్థానం వద్ద శాశ్వత మంచినీటి పరిష్కారం కోసం నిర్మించిన 200 కె ఎల్ వాటర్ సంపును ప్రారంభించిన రాష్ట్ర పశుసంవర్ధక %డ% యువజన, క్రీడల శాఖ మంత్రివర్యులు డాక్టర్ వాకిటి శ్రీహరి, దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో శ్రీ కురుమూర్తి దేవస్థానం చైర్మన్ జి గోవర్ధన్ రెడ్డి, కార్య నిర్వాణాధికారి మా దినేశ్వర్ రెడ్డి,మాజీ దేవస్థానం చైర్మన్ సురేందర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు తోపాటు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# జూరాల ప్రాజెక్ట్ ను సందర్శించిన జోగులాంబ జోన్ - డి.ఐ. జి ఎల్. ఎస్. చౌహాన్

**జోగులాంబ గద్వాల, జులై 23 (స్కై న్యూస్):**వర్షాల దృష్ట్యా ఎలాంటి విపత్తు ఎదురైనా ప్రజలు ప్రమాదలకు గురి కాకుండా పోలీస్ శాఖ అన్ని చర్యలు తీసుకుంటుందని జోగులాంబ జోన్ డి. ఐ. జి శ్రీ ఎల్. ఎస్. చౌహాన్ ఐపీఎస్ గ అన్నారు. బుధవారం డి. ఐ. జి గారు జోగులాంబ గద్వాల్ ఎస్పీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్, వనపర్తి ఎస్పీ శ్రీ రావుల గిరిదర్ ఐపీఎస్ తో కలిసి జూరాల ప్రాజెక్టు ను సందర్శించి కృష్ణ నదికి కర్ణాటక రాష్ట్రం నుండి వస్తున్న వరద ప్రవాహం ను పరిశీలించారు. ఈ సందర్బంగా డి. ఐ. జి మాట్లాడుతూ కృష్ణ నదికి వచ్చే వరదల వల్లగాని, వర్షాల వల్లగాని ప్రజలకు ఎలాంటి విపత్తు ఎదురైనా తక్షణమే పోలీస్ శాఖ స్పందించి తగు చర్యలు చేపట్టెందుకు సిద్ధంగా ఉందని, కర్ణాటక రాష్ట్రం నుండి వరద ప్రవాహం తీవ్రంగా ఉన్నప్పుడు వనపర్తి జిల్లాలో



6 గ్రామాలు, జోగులాంబ గద్వాల్ జిల్లాలో 6 గ్రామాలు ఎక్కువగా ప్రభావం అయ్యే ప్రమాదం ఉందని ఆయా గ్రామాలలో అధికారులు చేపట్టాల్సిన చర్యలపై జిల్లా పోలీస్ అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగిందని అన్నారు. వరదలు,వర్షాలు ఎక్కువగా ఉన్నప్పుడు పోలీస్ శాఖ వారు ఇతర శాఖల అధికారులతో సమన్వయము చేసుకుంటూ ప్రజలు ఎలాంటి ప్రమాదాలకు గురికాకుండా ఉండేలా చేపట్టాల్సిన చర్యలపై జిల్లా పోలీస్ అధికారులకు పలు సూచనలు చేసినట్లు డి. ఐ. జి తెలిపారు.జూరాల ప్రాజెక్టు సందర్శన అనంతరం డి. ఐ. జి జిల్లా పోలీస్ కార్యాలయన్ని సందర్శించారు.ఈ కార్యక్రమంలో గద్వాల్ డి. ఎస్పీ వై. మొగిలయ్య, వనపర్తి డి. ఎస్పీ జె. వెంకటేశ్వర్లు , గద్వాల్, అలంపూర్ సి ఐ లు టంగుటూరి శ్రీను, రవి బాబు, వనపర్తి సి ఐ రామ్ బాబు, దరూర్, ఆత్మకూర్ ఎస్సై లు పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాలు ఎరువులు అందుబాటులో ఉండాలి

**జోగులాంబ గద్వాల, జూలై 23 (స్కై న్యూస్):**రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉండేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి.యం. సంతోష్ అధికారులను ఆదేశించారు.బుధవారం మల్దకల్ మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రైతుల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమైన లక్ష్యమని అన్నారు. రైతులకు అవసరమైన విత్తనాలు,యూరియా,ఎరువులు ఇబ్బంది కలగకుండా అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. గోదాంలోని స్టాక్ పరిశీలించి నిల్వల నిర్వహణ పకడ్బందీగా ఉండేలా చర్యలు తీసుకోవాలని, నాణ్యతలో ఎక్కడా లోటుపాట్లు లేకుండా చూడాలని ఆదేశించారు. కలెక్టర్ ఈ-పాస్ యంత్రములో నమోదు ప్రక్రియను పరిశీలించి వివరాలు సమగ్రంగా ఉండాలని సూచించారు. ప్రతి రైతు దగ్గర నుండి ఆధార్ కార్డు వివరాలను సేకరించి మాత్రమే ఎరువుల విక్రయాలు జరపాలని ఆదేశించారు. ప్రైవేటు డీలర్ల వద్ద రైతులు అధిక ధరలకు కొనుగోలు చేసే పరిస్థితి రాకుండా చూడాలన్నారు. వ్యవసాయ శాఖ అధికారులు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఎరువుల కొరత తలచకుండ చర్యలు చేపట్టాలని ఆదేశించారు.అనంతరం జిల్లా కలెక్టర్ మల్దకల్ కేంద్రంలోని పలు విత్తనాలు, ఎరువుల దుకాణాల్లో స్టాక్, బిల్లులు,లైసెన్సులు,నిబంధనల ప్రకారం నమోదులు తదితర అంశాలను పరిశీలించారు. నకిలీ విత్తనాల కారణంగా రైతులు నష్టపోకుండా చూడాల్సిన బాధ్యత అధికారులే కాక డీలర్లపై కూడా ఉందని తెలిపారు. ఎరువుల స్టాక్ వివరాలు బోర్డుపై స్పష్టంగా ప్రతిరోజూ ప్రదర్శించాలనీ అన్నారు. స్టాక్



బోర్డులోని సమాచారం నిజమైన నిల్వలకు సరిపోకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్ని స్టాక్ వివరాలు కచ్చితంగా రిజిస్ట్రార్ లో నమోదు చేయాలని, ఎరువుల ధరలు నియమాలకు లోబడే ఉండాలని అన్నారు. అన్ని విక్రయాలు ఈ పాస్ యంత్రం ద్వారా మాత్రమే జరగాలని, లైసెన్స్ లేకుండా అమ్మకాలు చేయరాదని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సక్రియ నాయక్, జిల్లా కో ఆపరేటివ్ అధికారి శ్రీనివాసులు, తహసీల్దార్ ఝాన్సీ, పి.ఎ.సి.ఎస్ అధ్యక్షులు తిమ్మ రెడ్డి,వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సంగీతలక్ష్మి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# దోచేస్తున్న ప్రైవేట్ ఫైనాన్స్ లు

**నిజామాబాద్, జూలై 23:**మాన్యులనే అస్త్రంగా చేసుకొని కొందరు, కొన్ని ప్రైవేటు ఫైనాన్సు సంస్థలు రెచ్చిపోతున్నారు. గ్రామాల్లోకి వచ్చి రుణా లు ఇస్తామంటూ తిరుగుతున్నారు. పెంకు టిల్లు, రేకుల షెడ్డు ఉన్నా రుణాలు ఇస్తామం టూ నమ్మ బలుకుతున్నారు. రుణాలు తీసుకున్న తర్వాత పిడిస్తున్నారు. సక్రమంగా నెలసరి కిస్తీలు చెల్లించని వారి పై బెదిరింపు లకు పాల్పడుతున్నారు. పెంకుటిల్లు మీద సుమారు 3 నుంచి 4 లక్షల వరకు, రేకుల ఇంటికి 3 లక్షలు, స్లాబ్ ఉన్న ఇంటికి 8 లక్షల వరకు రుణాలు ఇస్తామంటూ గృహా లపై రుణాలు ఇచ్చే వారు తిరుగుతున్నారు. రుణాలు తీసుకునేంత వరకూ సులభమైన పద్దతి అంటూ అక్కడే లాగిన్ పూర్తి చేసి ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నారు. అయితే నెలనెలా తిరిగి చెల్లించే కిస్తీ డబ్బుల సమయంలో చెల్లించాల్సిన దాని కంటే అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారు. రుణం పొందే వరకు మాయ మాటలతో మభ్యపెడుతున్నారు. ఒకసారి రుణం మంజూరు అయిందంటే తిరిగి నెల నెలా చెల్లించాల్సిన డబ్బులకు రెండింతలు వసూలు చేస్తున్నారు. అయితే ఒక నెల కిస్తీ చెల్లించకపోయినా ససేమీరా అంటూ మొండిగా ఇళ్లలోకి చొరబడినంత పని చేస్తున్నారు. రుణం ఇచ్చే సమయంలో తక్కువ వడ్డీనే అంటూ చెప్పి రుణం పొందిన తరువాత ఎక్కువ మొత్తంలో వడ్డీ వసూలు చేస్తూ సామాన్య, మద్యతరగతి వారి రక్తాన్ని పిండేసిన విధంగా వ్యవహరి స్తున్నారు. దీంతో సామాన్యులు మధ్య తరగతి ప్రజలు ప్రాణాలు కోల్పోతు న్నారు. పరువు పోతుందని ఫైనాన్స్ వేధింపుల వల్ల ప్రాణా లు కోల్పోతున్న సంఘటనలు కామారెడ్డి జిల్లాలో ఇప్పటివరకు నలుగురు ఆత్మహత్య చేసుకున్నారు. అయినా ఫైనాన్స్ వల్ల ఆగడాలు ఆగలేకపోతున్నాయి. అరికట్టాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్ర




వహిస్తున్నారు. దీంతో ఫైనాన్సా వారు రెచ్చిపోతున్నారు. నెల నెల మామూలు ఇచ్చి ఆగడాలు సాగిస్తున్నారని ఆరోపణలు వస్తున్నాయి. కామారెడ్డి జిల్లా కేంద్రం లో అనేకమైన ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు నెలకొల్పారు. పేదొళ్ల డబ్బుల అవసరాన్ని ఆసరగా చేసుకొని వారి జీవితాలతో చలగాటం ఆడుతున్నారని పలువురు బాదితులు పేర్కొంటున్నారు. కామారెడ్డి చుట్టు పక్కల గ్రామీణ ప్రాంతాలను లక్ష్యంగా చేసుకొని ఫైనాన్సు సంస్థలు రెచ్చిపోతున్నాయి. దీంతో ఎక్కడ అప్పు పుట్టే పరిస్థితి లేకపోవడంతో సామాన్య, మద్యతరగతి కుటుంబాలు ప్రైవేటు సంస్థలను ఆశ్రయిస్తున్నారు. ఇదే అదునుగా భావించి సదరు బాదితుల నుంచి పెద్ద మొత్తంలో వడ్డీని వసూలు చేసేలా పంజా విసురుతున్నారు. ఒక్క నెల చెల్లించకపోయినా బెదిరింపులకు గురి చేస్తున్నారు. అలాగే ఇంటి తాళాలు వేసి జప్తు చేస్తామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. అయితే రుణం ఇచ్చే సమయంలో ఇవేమి చెప్పకుండా సంతకాలు పెట్టించుకుంటు న్నారు. ఆ తరువాత మా వద్ద అన్నీ లీగల్ గా ఉన్నాయని మీరు ఎక్కడికి వెళ్లినా మమ్ములను ఎవరూ ఏమి చేయలేరంటూ మాట్లాడుతున్నారని వాపోతున్నారు. అలాగే కొందరి ఇంటి మీద తీసుకున్న రుణాలకు సంబందించి ఒకటి, రెండు నెలలు కిస్తీ డబ్బులు చెల్లించకపోతే ఆ ఇంటిపై రంగు పూసి తమ ఆధీనంలో ఉందని రాస్తున్నారని పేర్కొంటున్నారు. ఇదిలా ఉంటే అవసర మైతే ఇంటి నుంచి గెంటేసి ఇల్లును జప్తు చేసుకునే హక్కు మాకు ఉందంటూ బెదరిం పులకు దిగడంతో లబ్దిదారులు ఆందోళనకు గురవుతున్నారు. ఎంతో మానసిక ఆవేదనకు గురవుతున్నారు. అయితే ప్రైవేటు ఫైనాన్సు వ్యాపారులు ముక్కు పిండి మరీ వడ్డీ రూపంలో రెండింతలు వసూలు చేస్తున్నారని పలువురు బాదితులు తమ గోడును వెలిబుచ్చుతున్నారు. ఇటువంటి ప్రైవేటు ఫైనాన్సు లపై ప్రభుత్వం ప్రత్యేక నజర్ పెట్టాలని లేకుంటే పరిస్థితి ఆందోళనంగా మారే అవకాశం ఉంటుందని వాపోతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడం.. రైతులు పంటలు సాగు చేసే కాలం, అలాగే కూలీ నాలి చేసుకునే సమయంలోనూ ఫైనాన్స్ వారు వదలడం లేదు. పంట డబ్బులు వచ్చిన తరువాత మొత్తం చెల్లించి క్లియర్ చేస్తామని చెప్పినా వినడం లేదంటూ వాపోతున్నారు. ఇదే కాకుండా ఫోన్లు చేస్తూ బెదిరింపులకు గురి చేయడంతో రుణం పొందిన వారు ఉలికిపడాల్సిన పరిస్థితి నెలకొంది. ఇవన్నీ చెప్పకుండా సామాన్య ప్రజలతో ముందుగానే అన్ని ఒప్పందాల పత్రాలపై సంతకాలు చేయించుకొని ఇటువంటి భయాందోళనలకు పాల్పడుతు న్నారని వాపోతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఈ ప్రైవేటు ఫైనాన్సు లను కట్టడి చేయాలని లేకుంటే మద్యతరగతి, సామాన్య ప్రజలు గోస పడక తప్పదని పేర్కొంటు న్నారు.

## నాలుగు నెలలుగా జీతాల్లేని టీచర్స్....

**నల్గొండ, జూలై 23:**వారంతా చిరుద్యోగులే. నెలంతా పనిచేస్తే వారికొచ్చే జీతం రూ. 15 వేల నుంచి రూ. 19,500 వరకే. ఈ కాస్తంతా జీతం కూ డా అందక ఔట్ సోర్సింగ్ సిబ్బంది ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితి రాష్ట్రం లోని మోడల్ స్కూళ్లలో నెలకొంది. గత నాలుగు నెలలుగా వారికి జీతాలు అందడంలేదు. మరో పది రోజులు గడిస్తే జూలై నెల కూడా పూర్తవుంతోంది. కానీ ఇంతవరకు వారికి జీతాలు అందని పరిస్థితి. నెలంతా ప నిచేస్తే ఇవ్వాల్సిన వేతనాలను సమయానికి అందించకపోవడంతో మోడల్ స్కూళ్లలో పనిచేసే ఔట్ సోర్సింగ్ సిబ్బంది తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ప్రతి నెలా జీతాలు ఆలస్యమవుతుండటం తో కుటుంబాలు గడవలేని పరిస్థితి అని ఉ ద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఈవిధంగా నెలల తరబడిగా వేతనా లు విడుదల చేయకపోవడం సరైంది కాదని నిలదీస్తున్నారు. ఒకవైపు చాలీచాలని వేతనాలు, దీనికితోడూ ఆలస్యంగా ఇస్తే ఎలా అని ప్రశ్నిస్తున్నారు. అసలే నూతన విద్యాసంవత్సరం ప్రారంభమైంది. పిల్లలకు పుస్త కాలు, యూనిఫామ్ కొనాలన్న తమ వద్ద డబ్బులు ఉండడంలేదని పలువురు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో 194 మోడల్ స్కూళ్లు ఉన్నా యి. ఒక్కో స్కూల్లో కంప్యూటర్ ఆపరేటర్, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్, అటెండర్, నైట్ వాచ్‌మెన్ పనిచేస్తున్నారు. వీరందరికీ గత మార్చి, ఏప్రిల్, మే, జూన్ నెల వేతనాలు అందాల్సి ఉంది. ఇవి ఇంతవరకు పెండింగ్‌లోనే ఉన్నాయి. జూలై నెల గడుస్తోంది. ఇం కో వారం, పది రోజులైతే ఐదు నెలల వేతనాలు ఉద్యోగులకు చెల్లించాల్సి ఉంటుంది. ఒకట్రెండు నెలలు వేతనాలు ఆలస్యమైతే సర్దుకోవచ్చు కానీ నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో ఉద్యోగులు తీవ్రమైన మనోవేదనకు గురవుతున్నారు. జీతాలు ఎప్పుడొస్తాయో తెలియకపోవడం తో ఉద్యోగులు ఇంటి అద్దె, నెలవారి ఖర్చు లు, ఈఎంఐలు, ఇతర చెల్లింపుల విషయం లో ఇబ్బందులు పడుతున్నారు. పెనాల్టీలతో చెల్లింపులు చేస్తున్నట్లు వాపోతున్నారు. కుటుంబాలు కూడా గడచే పరిస్థితిలేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్నేహి తులు, తెలిసిన వాళ్ల దగ్గర అప్పు చేసి కు టుంబాలను పోషించుకుంటున్నారు. ఇదేదో ఒక నెల, రెండు నెలలు కాదు. ప్రతిసారి ఆలస్యంగానే అందుతున్నాయని ఉద్యోగులు చెబుతున్నారు. నేడు, రేపు అంటూ ఎప్పుడు వేతనాలు వస్తాయోనని ఎదురుచూడాల్సిన పరిస్థి నెలకొందంటున్నారు. ఇంటి నుంచి స్కూళ్లకు వెళ్లేందుకు కనీసం బైక్ పెట్రోల్‌కు డబ్బులు కూడా ఉండడం లేదని ఓ ఉద్యోగి వాపోయాడు. జీతాలు అందక చిరుద్యోగులు విలవిల్లాడుతున్నారు. వచ్చేదే అరకొర జీతం. దీనికి నెలల తరబడి ఎదురుచూడాల్సి వస్తోంది.

## నానో యూరియాపై రైతులకు అవగాహన కల్పించాలి...

**జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**జయశంకర్ భూపాలపల్లి:**పంటలకు నానో యూరియా వినియోగంపై రైతులకు అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. బుధవారం నానో యూరియా వినియోగం, ఎరువులు సక్రమ సరఫరాపై వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వ్యవసాయ, సహకార సంఘాల సీఈఓలు, ఇన్పుట్




డీలర్లు తో ఐడిఓసి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...ంతుల భద్రత, శాస్త్రీయ పద్ధతుల్లో సాగుకు ప్రోత్సాహం కల్పించే క్రమంలో నానో యూరియా వినియోగం పై విస్తృత అవగాహన కల్పించాలని వ్యవసాయ, ఉద్యానశాఖల అధికారులతో పాటు సహకార సంఘాల సీఈఓలను ఆదేశించారు. నానో యూరియా వాడకం వల్ల మొక్కల పెరుగుదల బాగా ఉంటుందని, కావాల్సిన పోషకాలు అందడంతో పాటు శక్తి పర్యావరణహితమైనదని తెలిపారు. రైతులు దానివల్ల వ్యయాన్ని తగ్గించుకొని అధిక దిగుబడి సాధించగలరని వివరించారు. ప్రతి మండలంలో వ్యవసాయ అధికారులు, ఉద్యాన, సహకార సంఘాల సీఈవోలు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఫీల్డ్ డెమో, గ్రామ సభల ద్వారా నానో యూరియా ప్రయోజనాలు రైతులకు తెలియజేయాలని సూచించారు. పురాతన విధానాలను మరిచి శాస్త్రీయ పద్ధతులను అవలంబించడమే రైతులకు మేలు చేస్తుందని, అందుకే ప్రతి రైతుకు ఈ సమాచారం చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. డీలర్లు ప్రతి రోజు ఎరువులు నిల్వలు స్టాకు బోర్డులో వ్రాయాలని తెలిపారు. యూరియా వ్యవసాయానికి కాకుండా ఇతర పనులకు మళ్లీస్తే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. రైతులను. ఇబ్బందులకు గురి చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎరువులకు ఎలాంటి కొరత లేదని సమృద్ధిగా నిల్వలు ఉన్నాయని రైతులు అపోహపడొద్దని తెలిపారు. యూరియాను వ్యవసాయ పనులకు కాకుండా ఇతర పనులకు వినియోగించినా, కృత్రిమ కొరత సృష్టించినా, నిల్వలలో తేడా వచ్చినా ప్రభుత్వ మార్గదర్శకాల మేరకు కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎరువులపై రైతులకు ఎలాంటి ఇబ్బంది కలిగినా రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు కార్యాలయంలో ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 8977741771 లేదా జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూము నంబర్ 7893098307 నంబరు కు కాల్ చేసి రైతులు సమాచారం ఇవ్వాలని సూచించారు. రెవెన్యూ, పోలీసు, వ్యవసాయ శాఖల అధికారులతో జిల్లా, మండల స్థాయిలో ఏర్పాటు చేసిన టాస్క్ ఫోర్స్ టీములు నిరంతరం ఎరువులు, విత్తన దుకాణాలు తనిఖీ చేయాలని ఆదేశించారు. జిల్లాలో 371 ప్రయివేటు డీలర్ దుకాణాలు, 10 సహకార సంఘాల ఎరువుల దుకాణాలు ఉన్నాయని సహకార, వ్యవసాయ అధికారులు తనిఖీలు చేస్తూ ప్రతి రోజు స్టాకు నిల్వలు ఈ పాస్ లో నమోదు చేయాలని సూచించారు. జిల్లాలో ఇప్పటి వరకు 3120 ఎకరాల్లో వరి, 90 వేలకుపైగా ఎకరాల్లో పత్తి సాగు జరిగిందని, ఆయా పంటలకు ఆగస్టు మాసం వరకు ఎరువులు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఎరుల దుకాణం యజమానులు దుకాణం ముందు తప్పనిసరిగా ఎరువుల నిల్వలపై బోర్డులను ఏర్పాటు చేయాలని ,అందరికీ తెలిసే విధంగా ఎరువుల వివరాలు ప్రదర్శించాలని, ఏరోజుకారోజు ఎరువుల స్టాక్ వివరాలను అబోర్డుపై నమోదు చేయాలని సూచించారు. ఎవరైనా ఎరువుల విషయంలో అక్రమాలకు పాటుపడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, ఏఎస్పీ నవీన్ కుమార్, వ్యవసాయ అధికారి బాబు, సహకార అధికారి వాలియా నాయక్, మహదేవ పూర్ వ్యవసాయ శాఖ ఏడి శ్రీవ్యాల్, కోరమండల్ జిఎం సర్జన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## కృష్ణకాంత్ పార్క్ లో జీహెచ్ఎంసీ కార్మికులు ,ఉద్యోగులు ,పొదుపు సంఘాల సభ్యులకు ప్రత్యేక వైద్య శిబిరం

ప్రారంభించిన జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్

వైద్య శిబిరం లో ఆరోగ్య పరీక్షలు చేసుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్..

వైద్య పరీక్షల కోసం భారీగా హాజరైన జీహెచ్ఎంసీ కార్మికులు..

జీహెచ్ ఎంసీ కార్మికులకు హెల్త్ కిట్స్ పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్



**హైదరాబాద్:**జుబ్లీ హిల్స్ లోని కృష్ణకాంత్ పార్క్ లో జీహెచ్ఎంసీ కార్మికులు ,ఉద్యోగులు ,పొదుపు సంఘాల సభ్యులకు ప్రత్యేక వైద్య శిబిరాన్ని జిల్లా ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారంబించారు. అక్కడ అయన ఆరోగ్య పరీక్షలు చేసుకున్నారు. వైద్య పరీక్షల కోసం జీహెచ్ఎంసీ కార్మికులు భారీగా హాజరైయారు. జీహెచ్ ఎంసీ కార్మికులకు హెల్త్ కిట్స్ మంత్రి పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మేయర్ గద్వాల విజయ లక్ష్మీ, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ కర్ణన్, కలెక్టర్ దాసరి హరిచందన, కార్పొరేటర్లు , అజారుద్దీన్, నవీన్ యాదవ్ తదితర ముఖ్య నేతలు అధికారులు పాల్గోన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జీహెచ్ ఎంసీ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని అన్ని ప్రాంతాల్లో హెల్త్ క్యాంప్ లో ఏర్పాటు చేయడం జరుగుతుంది. ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు దవాఖాన కు పోకుండా ఏ పరీక్షలైన ఇక్కడే తీసేలా అవసరమైన చికిత్స ఆసుపత్రికి పంపించేలా ఇక్కడ క్యాంప్ లు ఏర్పాటు చేయడం జరిగింది. హైదరాబాద్ రాష్ట్ర రాజధాని ఇక్కడ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలని ఆరోగ్యంగా ఉండడానికి జిల్లా రెవెన్యూ , మున్సిపల్ ,మెడికల్ సిబ్బంది కలిసి మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందరూ ఇక్కడ వైద్య పరీక్షలు చేసుకోండి ఉచిత మందులు ఇస్తారు. 169 బస్తీ దవాఖాన లు,91 ప్రైమరీ హెల్త్ సెంటర్లు ,11 స్పెషాలిటీ ఆసుపత్రులు ఇక్కడ ఉన్నాయి..30 ఏరియాల్లో ఈ హెల్త్ క్యాంపులు నిర్వహించడం జరుగుతుంది. అందరూ ఆరోగ్యంగా ఉంటేనే మనం ఏ పని అయినా చేసుకుంటాం. ఆరోగ్యంగా ఉండడానికి అవసరమైన వైద్య పరీక్షలు ప్రభుత్వమే చేస్తుందని అన్నారు. నిన్నటి వరకు బోనాల పండుగ అయింది..సీజనల్ మారుతుంది... వాతావరణ మార్పు వల్ల జబ్బులు వచ్చే అవకాశం ఉంది. మీ ఆరోగ్యాలు కాపాడడానికి మీ ఏరియకు వైద్య బృందాలు వస్తున్నాయి. పేదలకు అండగా ఉండాలని ప్రభుత్వం 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. పేద ప్రజలు కూడా సన్న బియ్యం తినాలని పంపిణీ చేస్తున్నాం. 10 సంవత్సరాల తర్వాత రేషన్ కార్డులు ఇస్తున్నాం. 53 వేల రేషన్ కార్డులు హైదరాబాద్ లో పంపిణీ కి సిద్ధంగా ఉన్నాయి. 2 లక్షల 31 వేల కొత్త యూనిట్లు వస్తున్నాయి. మీ ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా పాలన ప్రభుత్వం రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇళ్లు అన్ని కార్యక్రమాలు చేస్తున్నాం. ఆర్టీసీ లో మహిళలు 200 కోట్ల ఉచిత టికెట్లు మైలురాయి దాటుతుంది.. మహిళలకు శుభాకాంక్షలని అన్నారు. గురుకులాల్లో నాణ్యమైన ఆహారం అందించడానికి మెస్ చార్జీలు పెంచాం. ఈ ప్రభుత్వం మీది ఆశీర్వదించండి..ప్రజా పాలన ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుంది. చదువుకున్న వారికి 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. హైదరాబాద్ లో ఉన్న ప్రతి వ్యక్తి హెల్త్ క్యాంప్ వినియోగించుకోవాలని అన్నారు.

## ఉపరాష్ట్రపతి రేసులో నితీశ్ కుమార్ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్!?


**న్యూ ఢిల్లీ జూలై 23:** దేశ రాజకీయాల్లో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆయన రాజీనామాతో దేశంలో అత్యున్నత స్థానం ఖాళీ అయ్యింది. ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్‌ఖడ్ తన పదవికి అనూహ్యంగా రాజీనామా చేశారు. మరో రెండేండ్ల పదవీ కాలం ఉన్నప్పటికీ ఆయన కుర్చీని ఖాళీచేశారు. ఆరోగ్య కారణాలను పేర్కొంటూ రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. దీంతో ఆయన రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. ఈ నేపథ్యంలో తదుపరి ఉపరాష్ట్రపతి ఎవరనే అంశంపై విస్తృతంగా చర్చ జరుగుతున్నది. అధికార పార్టీ పలువురి పేర్లను పరిశీలిస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ నేపథ్యంలో ఉపరాష్ట్రపతి రేసులో పలువురి పేర్లు వినిపిస్తున్నాయి. అందులో బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్ కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. నిశీత్ కుమార్ కొన్నేళ్లపాటూ బీహార్ ముఖ్యమంత్రిగా కొనసాగుతున్నారు. అయితే, త్వరలో అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. దీంతో ఇక



ఆయన్ని సీఎం కుర్చీ నుంచి తప్పించి కొత్త తరానికి అవకాశం ఇవ్వాలని పలువురు అభిప్రాయపడుతున్నారు. అదే సమయంలో నిశీత్ కూడా ఉపరాష్ట్రపతి పదవి ఆశిస్తున్నట్లు గత కొంతకాలంగా ప్రచారం జరుగుతోంది. దీంతో ఆయన పేరు తెరపైకి వచ్చింది. ఇక కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ గత కొంతకాలంగా కేంద్రంలోని బీజేపీకి అనుకూలంగా వ్యవహరిస్తూ వస్తున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చర్యలను సమర్థిస్తూ నిత్యం వార్తల్లో నిలుస్తున్నారు. దీంతో సొంత పార్టీ నేతలే ఆయనపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేస్తున్నారు. అయినా అవేవీ పట్టించుకోకుండా విమర్శలకు దీటుగా బదులిస్తున్నారు. త్వరలో ఆయన హస్తం పార్టీకి గుడ్‌బై చెప్పి కమలం పార్టీతో జతకట్టే అవకాశాలు ఉన్నాయంటూ ప్రచారం జరుగుతోంది. ఈ ప్రచారం వేళ ఉపరాష్ట్రపతి పదవికి ఆయన పేరు తెరపైకి వచ్చింది. వీరితోపాటు జనతాదళ్ (యునైటెడ్) ఎంపీ, రాజ్యసభ డిప్యూటీ చైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ కూడా ఉపరాష్ట్రపతి రేసులో ఉన్నారు. ఇద్దరు లెఫ్టినెంట్ గవర్నర్లు కూడా రేసులో ఉన్నట్లు తెలుస్తోంది. జమ్ము కశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా లేదంటే ఢిల్లీ ఎల్జీ సక్సేనాలో ఎవరికో ఒకరికి అవకాశం ఇవ్వనున్నట్లు ప్రభుత్వ వర్గాల్లో తీవ్రంగా చర్చనడుతస్తోంది. అయితే, దీనిపై క్లారిటీ రావాలంటే కొన్ని రోజులు ఆగాల్సిందే.

## మంత్రి శ్రీధర్ బాబు చొరవతో బోర్ వేయించిన సింగరేణి సంస్థ

**కమాన్ పూర్:**రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సూచన మేరకు సింగరేణి సంస్థ ఆర్ జి వన్ జిఎం లలిత్ కుమార్ ఆధ్వర్యంలో రామగిరి మండలం ముస్త్యాల గ్రామంలో బోర్ ను బుధవారం వేయించారు. ముస్త్యాల గ్రామంలోని మాలవాడకు బోర్ పంపు కావాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య నాగరాజు విన్నవించారు. దీంతో వెంటనే సింగరేణి సంస్థ



ఆర్జీ వన్ జీఎం లలిత్ కుమార్ కు మంత్రి శ్రీధర్ బాబు ముత్యాల గ్రామంలో బోర్ వెయ్యాలని సూచించడంతో వెంటనే ఆ గ్రామానికి బోరు వేయడం జరిగింది. బోర్ మంజూరు చేయించిన మంత్రి శ్రీధర్ బాబుకు, సింగరేణి సంస్థ ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ కు, సివిల్ డిపార్ట్మెంట్ అధికారులు వరప్రసాద్ వసంత కుమార్ రవి లకు గ్రామస్తుల తరఫున లావణ్య,నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు. వేయించిన కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు సుందిళ్ల కృష్ణ, జక్కుల యాదగిరి అంజయ్య రక్షిత్ మొగిలి తదితరులు పాల్గొన్నారు.

## 24 న శ్రీ మాందేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్టాపన

**యాదగిరిగుట్ట జూలై 23:**జీవుడు ముఖ్యంగా మానవుడు తన దైనందిన జీవితంలో చేసే కర్మ ఫలాలను బట్టి శ్రీ శనీశ్వరుడు అనుగ్రహిస్తాడు...పుణ్యాలు చేస్తూ.. సేవమార్గంలో పయనిస్తూ ..దానాలు చేస్తూ.. సత్యమార్గంలో అహింసాయుతంగా ముందుకు సాగిపోయే వారికి ఆ శనీశ్వరుడు అనుగ్రహిస్తాడని ...సకల శుభాలు కలిగిస్తాడని అంటారు. అందుకే శనీశ్వరుని పూజలు చేయడం చూస్తున్నాము. ఆ శని దేవుని కుమారుడైన శ్రీ మాందేశ్వర స్వామి ని పూజిస్తే సకల దోషాలు పోతాయని, కోరిన కోర్కెలు నెరవేరుతాయని, జీవితం సకల సౌభాగ్యాలతో తులతూగుతుందని పెద్దలు చెబుతున్నారు. పుణ్యక్షేత్ర పట్టణమైన యాదగిరిగుట్టకు అతి సమీపంలో, మల్లాపురం మార్గంలో, సైదాపురం గ్రామ పరిధిలోని శ్రీ బోదా నందగిరి స్వామి ఆశ్రమం ఒక గొప్ప ఆధ్యాత్మిక సేవా కేంద్రంగా రూపు దాల్చింది. ఒకవైపు గో సేవ.. మరోవైపు వృద్ధాశ్రమం.. అలాగే శ్రీశ్రీ శ్రీ కాలభైరవ శక్తి పీఠం ఆలయం ఇందులోనే ఉన్నాయి. తాజాగా శనీశ్వరుని కుమారుడైన శ్రీ మాందేశ్వర స్వామి విగ్రహా స్థాపనకు ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ బోధానందగిరి స్వామి ఈ బృహత్తర కార్యక్రమానికి ఉపక్రమించారు. గత శుక్రవారం శ్రీ మందేశ్వర స్వామి విగ్రహా భూమి పూజ నిర్వహించారు . ఈనెల 24వ తేదీ గురువారం



అమావాస్య రోజున ఉదయం 9 గంటలనుంచి 9.40 గంటల మధ్య శ్రీ మాందేశ్వర స్వామి విగ్రహా ప్రతిష్టాపన గుళిక కాలంలో జరుపుతున్నారు. సాంప్రదాయబద్ధంగా.. శాస్త్రోక్తంగా ...మంగళ వాయిద్యాలు మ్రోగుతుండగా...సంబంధిత మంత్రాలాపన మధ్య జరిగే అత్యంత శు భదాయకమైన ఈ లింగరూప విగ్రహా ప్రతిష్టాపన కార్యక్రమానికి ఆశ్రమ అభిమానులు ,భక్తులు హాజరుకావాలని ఆశ్రమ నిర్వాహకులు విజ్ఞప్తి చేశారు.

వార్తాతరంగాలు
గురువారం 24 జులై 2025

## ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే .పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధి




**శేరిలింగంపల్లి.జూలై 24 :(స్కై న్యూస్)** తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా మియాపూర్ డివిజన్ పరిధిలోని మియాపూర్ లో బోనాల ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమంలో కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు చేసిన %లూాజ% చైర్మన్ . మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సంస్కృతి ,సంప్రదాయాలకు ప్రతీక అయిన బోనాల పర్వదినం సందర్భంగా ప్రజలందరికి బోనాల పర్వదిన శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను అని, అమ్మ వారి దీవెనలతో ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని అమ్మవారిని వేడుకుంటున్నాను అని, . శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని వాడవాడలో బోనాల జాతర వేడుకలను ఎంతో అంగరంగ వైభవంగా జరుపుకోవలనే ఉద్దేశ్యం తో నియోజకవర్గం లోని ప్రతి గుడికి బోనాల నిధులు మంజూరయేలా కృషి చేశానని ,బోనాలు అంగరంగ వైభవంగా జరుపుకునేల బోనాలు నిర్వహించుకొనేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరుచేయడం పట్ల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియచేస్తున్నాని, బోనాల సందర్భంగా ప్రతి గుడి వద్ద అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు చేశామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండ అన్ని రకాల వసతులు కలిపిస్తూ ప్రశాంత వాతావరణం కలిపించామని, బోనాలు ఎంతో అంగరంగ వైభవంగా జరిగేల అన్ని ఏర్పాట్లను చేశామని, బోనాల పండుగ మంచి ప్రశాంత వాతావరణంలో జరిగేవిదంగా అన్ని రకాల చర్యలు తీసుకున్నామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, మహిళలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మత రాజకీయం దేశ ప్రగతి విఘాతం

## రాజ్యాంగం జోలికొస్తే మోడీ సర్కార్ కి పుట్టగతులు ఉండవు.

## ఎం.బాల నరసింహా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు.

## కదిలిన ఎర్రదండు, ప్రజా ప్రదర్శన,ఎరుపెక్కిన ఆత్మకూర్.

## ఆత్మకూర్ లో సిపిఐ జిల్లా మూడో మహాసభలు ప్రారంభం.

**దేవరకద్ర ఆత్మకూర్ జులై 23 (స్కై న్యూస్):** మత విద్వేష రాజకీయాలు దేశ ప్రగతికి విఘాతామని, భారత రాజ్యాంగంలో లౌకిక,ప్రజాస్వామ్య, సోషలిస్టు అంశాలు తొలగింపు చేస్తామంటూ రాజ్యాంగ పీఠికకు ఉరితాళ్ళు పేను తే మోడీ సర్కార్ కు పుట్టగతులు ఉండవని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.బాల నరసింహ తీవ్రంగా మండిపడ్డారు. ఆత్మకూరు మండల కేంద్రంలో బుధవారం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ వనపర్తి జిల్లా మూడవ మహాసభలు ఘనంగా ప్రారంభమైనవి. ముందుగా ఆత్మకూర్ పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుంచి భారీ ప్రజా ప్రదర్శన ప్రారంభమై పాత కరెంట్ ఆఫీస్ గాంధీ చౌరస్తా బస్టాండ్ మీదుగా ఎం.జి గార్డెన్ వరకు సాగిన ఎర్ర దండు కవాతు, ఎర్రజెండాలతో ఎరుపెక్కి ఆత్మకూరు పట్టణం అరుణమయం అయ్యింది. ప్రజా ప్రదర్శనలో ప్రజానాట్యమండలి కళాకారుల గొల్ల సుద్దులు డప్పుల దరువులు నృత్యాలతో మార్మోగింది.అనంతరం సిపిఐ వనపర్తి జిల్లా మూడో మహాసభలు మహాసభల బహిరంగ సభ సిపిఐ జిల్లా కార్యదర్శి కె.విజయ రాములు అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలకు ముఖ్య అతిథులు హాజరైన ఎం.బాల నరసింహ మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం నయా ఉదార వాద దివాలా కోరు విధానాలను అనుసరిస్తూ దేశ సంపదను ఆర్థిక నేరగాలకు దోచి పెడుతూ లూటీ చేస్తున్నారని ధ్వజమెత్తారు. భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ పీఠికకు బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ఫాసిస్టు చర్యల వలన ప్రమాదం దాపురించిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాజ్యాంగ సవరణల పేరుతో భిన్నత్వంలో ఏకత్వం గల గొప్ప సాంప్రదాయక దేశంలో ప్రజల మధ్య మత విద్వేషాలు ఆజ్యం పోస్తు సంఘ్ పరివార్ శక్తుల ఎజెండాను పాలనరంగంలో చొప్పిస్తున్నారని అన్నారు. ఉగ్రవాద పాకిస్తాన్ ముష్కరుల పై ట్రంపు ఆదేశాలతో యుద్ధం ఆపిన మోడీ దేశంలో ఆపరేషన్ కగారు పేరుతో మావోయిస్టులను అంతం చేసే కుట్రలు బాధాకరమని అన్నారు. కమ్యూనిస్టులు ఎప్పుడు జనం పక్షాన నిలబడతారని కమ్యూనిస్టులను లేకుండా చేస్తామని పగటి కలలు కంటున్నారని సూర్య,చంద్రులు ఉన్నంతవరకు దోపిడి కొనసాగినంత కాలం ఎర్ర జెండాకు మరణం లేదని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వా తక్షణమే ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ జిల్లా కార్యదర్శి కె. విజయ రాములు మాట్లాడుతూ:-తాటిత పీడిత జనం పక్షాన పోరాడుతున్న సిపిఐ పార్టీకి 100 సంవత్సరాలు నిండాయని అన్నారు. పేదల సమస్యలపై రాజీలేని పోరాటాలు నడిపేందుకే గ్రామస్థాయి నుండి జాతీయ స్థాయి వరకు మహాసభలను ఏర్పాటు చేసుకొని పార్టీని బలమైన నిర్మాణం చేసుకుంటూనే ప్రజా సమస్యలపై ప్రజాసంఘాల ఉధృత పోరాటాలు నిర్వహించేందుకు మహాసభలలో చర్చలు జరుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కే. విజయరాములు, సిపిఐ జిల్లా నాయకులు





కళావతమ్మ,శ్రీహరి,శ్రీరామ్,మోష,అబ్రహం, నరసింహ శెట్టి, లక్ష్మీనారాయణ శెట్టి, గోపాలకృష్ణ,జే. చంద్రయ్య,భాస్కర్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కుతూబ్,మంకలి శాంతయ్య,మాషప్ప, కురుమన్న, ప్రజా కవి జనజ్వాల, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ మాజీ సభ్యులు గంధం నాగరాజు, శ్యాంసుందర్, రవీందర్, మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి గీతమ్మ,నర్సింహులు, నాగరాజు,ఏఐటీయూసీ రాష్ట్ర నాయకులు పి.సురేష్, లక్ష్మీనారాయణ, సౌలు, ఇజ్రాయిల్,రవి, నిసార్, గాయని శ్యామల తదితరులు పాల్గొన్నారు.

## తేనెటీగల పెంపకంపై శిక్షణ తరగతులు ప్రారంభం



**సింగరేణి జూలై 23 (స్కై న్యూస్ ):** యాజమాన్యం కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో జీకేఓసి మరియు వీకేఓసి ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల మహిళలకు కార్పొరేట్ సామాజిక బాధ్యత క్రింద తేనె టీగల పెంపకం పై మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, అగర్తల, వెస్ట్ త్రిపుర ద్వారా ఉచిత శిక్షణ తో పాటుగా సంబంధిత పరికరాలను ఇచ్చి స్వయం ఉపాధి కల్పించడంలో భాగంగా తేనెటీగల పెంపకం పై ఆసక్తి కలిగి దరఖాస్తు చేసుకున్న జీకేఓసి మరియు వీకేఓసి ప్రాజెక్ట్ ప్రభావిత ప్రాంతాల (అనగా (%శ్రీ%కొత్తగూడెం (6,7,8,9 వార్డ్ లకు చెందిన నిర్వాసితులకు), (పెనగడప, రామవరం, రుద్రంపూర్, ధన్యాడ్, గరీబ్ పేట్,పెనుబల్లి(మంచుపల్లి మండలం), రాంపూర్, తిప్పనపల్లి, అంబేద్కర్ నగర్, సీతంపేట్, 3 ఇంక్లైన్, 4 ఇంక్లైన్, వనమా నగర్ %ఆ% ప్రశాంతి నగర్) 100 మంది మహిళలకు మనబ్ కళ్యాణ్ వెల్ఫేర్ సొసైటీ, అగర్తల, వెస్ట్ త్రిపుర వారిచే 2025 జూలై 23 (బుధవారం) న ఈ ఉచిత శిక్షణ తరగతులనురుద్రంపూర్ ప్రగతివనం నందు ప్రారంభించడం జరిగిందని కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు తెలియజేశారు. ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం వారు కల్పిస్తున్న ఈ ఉచిత తేనెటీగల పెంపకం శిక్షణ శిబిరానికి ఆసక్తితో హాజరైన ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకొని స్వయం ఉపాధిని పొందుకోవాలని ఈ శిక్షణ తరగతులు ఈ వంద (100) మందిని బ్యాచులుగా చేసి మూడు రోజుల పాటు శిక్షణ ఇస్తారని బ్యాచ్ కి 25 మంది చొప్పున సభ్యులు ఉంటారని, శిక్షణ అనంతరం తేనెటీగల పెంపకం కు సంబంధిత పరికరాలను కూడా ఉచితంగా ఇవ్వడం జరుగుతుందని తెలియజేశారు.

# రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మహాలక్ష్మి పథకం దోహద పడుతోంది

## జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి.

**నారాయణపేట జిల్లా 23 (స్కై న్యూస్)** రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు మహాలక్ష్మి పథకం ఎంతో దోహద పడుతోందని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మి ( మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం) పథకంలో భాగంగా ఈ ఏడాదిన్నర కాలంలో రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల మంది మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించడం ద్వారా 6680 కోట్ల టికెట్ చార్జీలను ఆదా చేసుకోవడం జరిగిందన్నారు. బుధవారం నారాయణపేట జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ బస్టాండ్ లో నిర్వహించిన మహాలక్ష్మి పథకం సంబరాల కార్యక్రమానికి కలెక్టర్, ఎమ్మెల్యే ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో అమలు జరుగుతున్న మహాలక్ష్మి పథకాన్ని ఇతర రాష్ట్రాలు కూడా అమలు చేస్తున్నాయని చెప్పారు. మన నారాయణపేట ఆర్టీసీ డిపో నుంచి ఇప్పటి వరకు 1.43 కోట్ల మంది మహిళా ప్రయాణికులు ఉచితంగా ప్రయాణించడం ద్వారా 70.87 కోట్లు ఆదా చేసుకున్నారని ఆమె తెలిపారు. డిపో మాడ్రనైజేషన్, కొత్త బస్సుల కొనుగోలు కోసం అధికారులు దృష్టి పెట్టాలని ఆమె సూచించారు. మహిళా సాధికారత కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ చిట్టెం పర్నికా రెడ్డి మాట్లాడుతూ.. ఇది పండగ రోజు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళల కోసం ప్రారంభించిన తొలి పథకం మహాలక్ష్మి పథకం అని




తెలిపారు. దానితో పాటు ఆరోగ్య శ్రీ కూడా అమలు చేసిందన్నారు. మహిళలు ఉచితంగా బస్సుల్లో ప్రయాణించిన చార్జీలను ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని ఆమె స్పష్టం చేశారు. మన డిపో నుంచి బస్సుల్లో ఉచితంగా ప్రయాణించిన 1.43 కోట్ల మహిళల బస్సు ఛార్జీలను నారాయణపేట డిపోకు 70.87 కోట్ల రూపాయలను ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. రూ. 70 కోట్ల ఆదాయం మన ఆర్టీసీ డిపో కు వచ్చిందని చెప్పారు. ఇదే కాకుండా జిల్లాలోని నర్వ, ఉట్కూర్, దామరగిద్ద మండలాలకు చెందిన మహిళా సంఘాలకు ప్రభుత్వం బస్సులను సబ్సిడీ పై కొనుగోలు చేసి ఇచ్చి వాటిని ఆర్టీసీ కి ఇవ్వడం ద్వారా ఆయా మహిళా సంఘాల సభ్యులకు నెలకు 69 వేల ఆదాయం వస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళల కోసం ఎంతో చేస్తున్న



ప్రభుత్వానికి మహిళలు అండగా నిలవాలని ఆమె కోరారు. మహిళలు మాత్రం ఇంట్లో చెప్పకుండా బస్సులు ఎక్కి ప్రయాణించవద్దని ఎమ్మెల్యే సూచించారు. అనంతరం ఆర్టీసీ అధికారులు బస్సుల్లో ఎక్కువసార్లు ప్రయాణించిన కొంతమంది మహిళలను శాలువాతో సత్కరించి జ్ఞాపికను అందజేశారు. అలాగే మహాలక్ష్మి పథకం పై ఇటీవలే పాఠశాల విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, చిత్రలేఖనం పోటీలలో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. చివరగా జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శివారెడ్డి, ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్య, ఆర్టీసీ అధికారులు, సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు ఉద్యమం కు సిద్ధం కండి

### బిపి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు జనార్దన్ రెడ్డి



**నారాయణపేట జూలై 23 ( స్కై న్యూస్ ):** సమస్యల పరిష్కారానికి ఉపాధ్యాయులు ఉద్యమానికి సిద్ధం కావాలని పి ఆర్ టి యు జిల్లా అధ్యక్షుడు వై.జనార్దన్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆశాంఘం సభ్యత్వ నమోదు లో భాగంగా బుధవారం మరికల్ మండల కేంద్రం లోని ఉన్నత బాలుర, బాలికల, గురుకుల, కేజీబీవీ, పెద్ద చింతకుంట, కన్మనూర్ పాఠశాల లో సందర్శించి సభ్యత్వం చేయించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ. ఉపాధ్య య జేసీసీ కి ఇచ్చిన మాట ప్రకారం ప్రతి నెల పెండింగ్ బిల్లు ల కోసం ఇవ్వవలసిన 700 కోట్లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. దీనికి నిరసన గా త్వరలో ఉద్యమ కార్యా రణ ప్రకటన వస్తుంది కావున అందరూ ఉద్యమం కు సిద్ధం కావాలి అని పిలుపు నిచ్చా రు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో లో పెట్టినట్టు సి పి ఎస్ రద్దు చేయాలనీ, తక్షణమే 2003 డీఎస్సీ వారికి పాత పెన్షన్ వర్తింప చేయాలని అన్నారు. ఉపాధ్యాయ సంక్షేమము కోసం పనిచేసే ఏకైక సంఘం పి ఆర్ టి యు సంఘం అని అన్నారు. ఉపాధ్యాయ లోకం స్వచ్ఛందంగా సంఘం లో చేరి సంఘం ద్వారా సమస్య ల పరిష్కారం కోసం పని చేద్దాం అని కోరారు నారాయ ణ పేట జిల్లా లో విద్యార్థుల కు సరిపడ ఉపాధ్యాయు లు లేకపోవడం వల్ల అకాడమిక్ ఇన్స్పెక్టర్ ల ను నియమిం చాలని కోరడం జరిగింద న్నారు. ఈ కార్యక్రమం లో మండల శాఖ అధ్యక్షులు నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి ముస్తఫా, రాష్ట్ర సహా అధ్యక్షులు నాగార్జున, బాలు నారాయణ, శ్రీనివాస్, అంజూమ్ ఆరా, జిల్లా ఉపాధ్యక్షులు రవి కుమార్, మండలం అధ్యక్షులు రామ్ రెడ్డి, సీనియర్ కార్యకర్తలు రవీందర్ రెడ్డి, భారతి, నర్సిమయ్య, సువర్ణ, వెంకటేష్, వెంకట్ రెడ్డి, శేఖరయ్య ఆయా పాఠశాల ల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై ప్రత్యేక దృష్టి సారించాలి

### అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు




**నాగర్ కర్నూల్ జూలై 23( స్కైన్యూస్)** జిల్లాలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం అధికంగా ఉన్నందున వైద్యాధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాటిని నివారించాలని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో అధికారులు అలసత్వాన్ని ప్రదర్శిస్తే చర్యలు తప్పవని జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం హెచ్చరించారు బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ నిర్మాణంలో పురోగతి సాధించాలని వ్యాధుల నియంత్రణకు ప్రత్యేక చర్యలతో పాటు 100% వనమహోత్సవ లక్ష్యాలను పూర్తి చేయాలని ఆదేశించారు. క్రమం తప్పకుండా ప్రభుత్వ పథకాల నిర్దేశిత లక్ష్యాల సాధన కోసం సమీక్షలు నిర్వహిస్తూ దిశా నిర్దేశం చేస్తున్నప్పటికీ ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని ఎంపీడీవోలపై ఆగ్రహం వ్యక్తం చేశారు ఇంట్లో నిర్మాణాలకు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించిన అధికారులను సస్పెండ్ చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి ప్రతి నిర్మాణం పని వివరాలను పక్కగా స్వీకరించాలని లేదంటే ఎంపీడీవోలపై సైతం చర్యలు తప్పవని హెచ్చరించారు. అన్ని గ్రామ పంచాయతీలలో లబ్దిదారుల వివరాలను రెండు రోజులలోగా ప్రధానమంత్రి ఆవాజ్ యోజన గ్రామీణ్ పోర్టల్ లో నమోదు చేయాలని సూచించారు ఇండ్ల నిర్మాణానికి సుముఖంగా లేని లబ్ధిదారుల నుండి లిఖితపూర్వకంగా లేఖలు తీసుకోవాలని వారి స్థానంలో అర్హులను ఎంపిక చేయాలని సూచించారు వన మహోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు సురవ తీసుకోవాలని సూచించారు. నిర్దేశిత లక్ష్యాన్ని చేరుకునేందుకు స్థానిక ప్రజాప్రతినిధులను విద్యార్థులను అన్ని వర్గాల సంఘాలను భాగస్వామ్యం చేయాలని కోరారు విష జ్వరాలు డెంగ్యూ మలేరియా లాంటి రోగాలు ప్రబలకుండా దోమల నియంత్రణ చర్యలు విస్తృతం చేయాలని పారిశుద్ధ్యం పై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించడంతోపాటు ఆరోగ్య కేంద్రాలలో అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలని అన్నారు ఈ సమావేశంలో జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో గోపాల్ నాయక్ జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారులు డాక్టర్ స్వరాజ్యలక్ష్మి హౌసింగ్ పీడీ సంగప్ప డీపీఓ శ్రీనివాసులు మిషన్ భగీరథ విజయశ్రీ సుధాకర్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## టెండాల్ సూపర్వైజర్ పోస్టు కొరకు ప్రాక్టికల్ టెస్ట్



**సింగరేణి జూలై 23 (స్కై న్యూస్ ):** కొత్తగూడెం ఏరియాలోని ఏరియా వర్క్ షాప్ లో టెండాల్ సూపర్వైజర్ పోస్టు కొరకు కొత్తగూడెం ఏరియా యాజమాన్యం వారు ప్రాక్టికల్ టెస్ట్ ను నిర్వహించారు.ఈ టెండాల్ సూపర్వైజర్ పోస్టు 01 వేకెన్సీ ఉండగా అర్హత కలిగిన అభ్యర్థులు 02 (ఇద్దరు) దరఖాస్తు చేసుకొనగా వారి దరఖాస్తులను పరిశీలించిన తదుపరి కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఆదేశానుసారం టెండాల్ సూపర్వైజర్ పోస్టుల కొరకు దరఖాస్తు చేసుకున్న వారికి ఏరియా వర్క్ షాప్ నందు టెండాల్ సూపర్వైజర్ టెస్టును కమిటీ సభ్యులచే నిర్వహించడం జరిగింది.ఏరియా వర్క్ షాప్ డిజిఎం (ఈ %ఆ%ఎం) టి. శ్రీకాంత్ టెండాల్ సూపర్వైజర్ ప్రాక్టికల్ టెస్ట్ నిర్వహణకు కావాల్సిన పరికరాలను, వసతులను ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ ఎస్ఓటు జిఎం జి.వి.కోటిరెడ్డి, కమిటీ సభ్యులు ఏరియా ఇంజనీర్ కే.సూర్యనారాయణ రాజు, డిజిఎం (పర్సనల్) జి.వి.మోహన్ రావు, డిజిఎం (ఐఈడి) ఎస్.యోహాన్ తో పాటు ఏరియా వర్క్ షాప్ డిజిఎం (ఈ %ఆ%ఎం) టి. శ్రీకాంత్ పర్సనల్ డిపార్ట్మెంట్ సిబ్బంది డి కిషోర్ కుమార్ టెండాల్ సూపర్వైజర్ పోస్ట్ కొరకు దరఖాస్తు చేసుకున్న ఉద్యోగులు పాల్గొన్నారు.

## అమరచింత మండలంలోని పాం రెడ్డి పల్లి గ్రామంలో సిపిఎం జెండా ఆవిష్కరణ

**దేవరకద్ర, అమరచింత జులై 23 (స్కై న్యూస్):** ఈ సందర్భంగా పార్టీ మండల నాయకులు శంకర్ గ్రామ కార్యదర్శి మోహన్ మాట్లాడుతూ కేరళ మాజీ ముఖ్యమంత్రి కామ్రేడ్ అచ్యుతానందన్ 101 సంవత్సరంలో అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. కేరళలో కామ్రేడ్ వి ఎస్ మొట్టమొదట కొబ్బరి పీచు కంపెనీలో పనిచేసుకుంటూ ఉద్యమ నాయకుడుగా ఎదిగి 1964 భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు ఏర్పాటులో కీలకపాత్ర పోషించి కేరళలో పార్టీ ప్రజా ఉద్యమాలు నిర్మిస్తూ ముఖ్యమంత్రి స్థాయి వారికి ఎదిగిన గొప్ప నాయకుడు అని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రాజు, రాకేష్, నవీన్, మాసప్ప తదితరులు పాల్గొన్నారు.



VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137